ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం
వార్త
సోమవారం 08, ఆగష్టు 2022 16 పేజీలు





# నవభారత నిర్మాణం కాంగ్రెస్‌దే

9 నుండి 15 వరకు అన్ని జిల్లాల్లో పాదయాత్రలు

ఖమ్మంలో పాలేరు నుండి సత్తుపల్లి వరకు యాత్ర

రూట్‌మ్యాప్‌ను విడుదల చేసిన సీఎల్పీ నేత భట్టి

16లో...

## ఓటరు నమోదుపై ..

# ప్రత్యేక దృష్టి



**ప్రభాతవార్త, ఖమ్మం :** ఓటరు జాబితా నమోదు ప్రక్రియలో ఎన్నికల సంఘం పలు సంస్కరణలకు శ్రీకారం చుట్టింది. ఓటరు జాబితాలో బోగస్ ఓటర్లు లేకుండా చెక్ పెట్టేందుకు పకడ్బందీగా చర్యలు చేపట్టింది. ఇకపై ఏడాది లో నాలుగుసార్లు ఓటరు నమోదుకు అవకాశం కల్పించింది. బోగస్ ఓటర్లు, డబుల్ ఓటర్లు లేకుండా ఇప్పటికే పలు చర్యలు చేపట్టిన ఎన్నికల సంఘం ఇకపై ఏడాదిలో నాలుగు సార్లు ఓటరు నమోదుకు అవకాశం కల్పించింది.

ఏడాదికి నాలుగుసార్లు అవకాశం

అందుబాటులో కొత్త ఎలక్ట్రోరల్ ఫారాలు

ఎన్నికల సంస్కరణలు అమల్లోకి

ఓటర్‌కు ఆధార్ అనుసంధానం స్వచ్ఛందం

2 లో..

# సంస్థాగత నిర్మాణ బలోపేతమే

# భవిష్యత్ కార్యచరణ కావాలి

గ్రామస్థాయి నుండి పార్టీని బలోపేతం చేయాలి

సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు బాగం హేమంతరావు

జిల్లా కార్యదర్శిగా రెండో సారి పోటు ప్రసాద్ ఎన్నిక





**వైరా, ఆగస్ట్ 07, ప్రభాతవార్త:** సంస్థాగత నిర్మాణ బలోపేతమే భవిష్యత్తు కార్యచరణ కావాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు బాగం హేమంతరావు పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. గ్రామస్థాయి నుండి పార్టీని బలోపేతం చేస్తూ రాజకీయ శక్తులను ఎదుర్కొనేందుకు సిద్ధం చేయాలని ఆయన కోరారు. భారత కమ్యూనిస్టు పార్టీ ఖమ్మం జిల్లా 22వ మహాసభలు రెండో రోజున వైరాలోని టివి.చౌదరి నగర్‌లో ఆదివారం కూడా కొనసాగాయి. రెండో

2లో...

## నిలువుదోపిడీకి గురవుతున్న..

# చిరువ్యాపారులు

దినసరి మార్కెట్‌లో 'మాదా' కొత్త దందా...

అక్రమ వసూళ్లకు పాల్పడుతున్న దినసరి మార్కెట్ కాంట్రాక్టర్

వర్క్ ఆర్డర్ లేకుండానే వసూళ్లకు పాల్పడుతున్న వైనం

లబోదిబోమంటున్న చిరు వ్యాపారులు

త్రీటౌన్‌లో వ్యాపారస్తుల ఫిర్యాదు - కేసు నమోదు.?

మా దృష్టికి ఇంకా రాలేదు: మున్సిపల్ కమిషనర్ నవీన్‌కుమార్

**భద్రాద్రి కొత్తగూడెం, ఆగస్టు 7 – ప్రభాతవార్త:** జిల్లా కేంద్రంలో ఉన్న రైతుబజార్ కాంట్రాక్టర్లకు కాసులు వర్షం కురిపిస్తుంది. ప్రతీ ఏడాది ఈ మార్కెట్‌కు వేలంపాట నిర్వహించి కాంట్రాక్టర్లకు దీనిని అప్పగిస్తారు. అయితే ఈ వేలంపాటలో దక్కించుకున్న కాంట్రాక్టర్లు మాత్రం తాము పెట్టిన సొమ్ముకు మూడింతలుగా వసూలు చేసుకొని





2 లో..

# ప్రశాంతంగా ముగిసిన ఎస్సై ప్రిలిమినరీ పరీక్ష

- 8152 మందికి గాను 7383 మంది హాజరు

- పరీక్షా కేంద్రాలను సందర్శించిన జిల్లా ఎస్పీ

వివరాలు లోపలి పేజీల్లో



# నిలువుదోపిడీకి గురవుతున్న చిరువ్యాపారులు

లాభపడుతున్నట్లు తెలుస్తోంది.

కరోనా సమయంలో రెండేళ్లపాటు దినసరి మార్కెట్‌కు వేలంపాట నిర్వహించలేదు... తాజాగా ఈ ఏడాది గత నెలలో దినసరి మార్కెట్, వారాంతపు సంతలకు వేలంపాట నిర్వహించారు. బహిరంగ వేలంలో పాట ద్వారా దినసరి మార్కెట్‌ను కొత్తగూడానికి చెందిన ప్రముఖ వ్యక్తి పాట ద్వారా దక్కించుకొని తనకు ఎలాంటి అనుమతులు రాకుండానే అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నారు. దీంతో చిరువ్యాపారులు, కూరగాయలు విక్రయించుకునే వారు లబోదిబో మంటున్నారు. అసలు తాము ఎప్పుడూ ఇంతలా చిట్టీలు చెల్లించడం లేదని, ఒక్కో రసీదులో రూ. వంద వరకు వసూలు చేస్తుండటంతో రోజంతా కూర్చొని పడిగాపులు కాస్తు కూరగాయలు అమ్ముకుంటే వచ్చే డబ్బుల్లో రోజూ వంద రూపాయల చొప్పున ఇవ్వలేమని చెప్తున్నా కానీ ... ఇప్పుడు నేను పాడుకున్నా... నాకు ఎలాగైనా ఇవ్వాల్సిందే అంటూ ముక్కుపిండి మరీ వసూలు చేసుకుంటున్నట్లు వ్యాపారస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బహిరంగ వేలంలో సదరు వ్యక్తి రూ.51 లక్షల 20 వేలకు పాట పాడుకోగా అధిక మొత్తాదులో పాటపాడుకోగా దానిని ఏ విధంగానైనా చేజిక్కించుకోవాలని... అంత డబ్బులు వసూలు చేసుకోవడం ఎలా అనుకొని రేట్లు పెంచి మరీ అధికారులకు తెలియకుండా... తెలిసి మరీ ఈ రకంగా అక్రమ దందాకు పాల్పడుతున్నారు. కనిష్టంగా రూ.20 ఉండగా దానికి బదులు రూ.100, రూ.75 వరకు వ్యాపారస్తుల నుంచి వసూలు చేసుకుంటున్నట్లు వ్యాపారస్తులు చెప్తున్నారు. లబోదిబో మంటున్నా కానీ మీరు వ్యాపారం చేయాలంటే ఖచ్చితంగా అడిగినంత ఇవ్వాల్సిందే అంటూ దబాయిస్తున్నట్లు తెలుస్తోంది.

**- దినసరి మార్కెట్‌లో 'మాదా' కొత్త దందా...**

కొత్తగూడెం మున్సిపాలిటీ పరిధిలోని రైతు బజార్ (దినసరి మార్కెట్)లో నయా దందా షురూ అయింది. దినసరి మార్కెట్‌ను బహిరంగ వేలంలో పాడుకున్న కాంట్రాక్టర్ వేలంపాట తాలుకా వర్క్ ఆర్డర్ రాకుండానే వసూళ్లు మొదలుపెట్టారు. కానీ సదరు కాంట్రాక్టర్ రోజూ ఇలానే వసూలు చేస్తున్నట్లు తెలుస్తోంది. పురపాలక సంఘముల చట్టం 2019లోని సెక్షన్ 1(55), 147 (1), 152 సెక్షన్ అనుసరించి పురపాలక ఆదాయ వ్యయ నిబంధనలకు అనుసరించి ఈ నెల 21వ తేదీన బహిరంగ వేలంపాటను మున్సిపల్ కమిషనర్ నవీన్‌కుమార్ అధ్యక్షతన నిర్వహించారు. కాగా ఈ వేలంపాట పొందిన కాంట్రాక్టర్ దారుడు ఆగష్టు మొదటి ఆదివారం నుంచి వసూలు చేసేందుకు గాను అధికారం ఉంది. కానీ ఇందుకు సంబంధించి ఎలాంటి వర్క్ ఆర్డర్‌ను అధికారులు ఇవ్వకుండానే ఆదివారం దినసరి మార్కెట్‌లో తన పేరుతో బిల్ బుక్స్ తయారు చేసి వసూళ్లకు పాల్పడిన సంఘటన చోటుచేసుకుంది. 2022- 23 సంవత్సరానికి గాను ఆగష్టు 1వ తేదీ నుంచి 2023 మార్చి 31వ తేదీ వరకు 8 నెలలు వేలంపాటలో పాడుకున్న కాంట్రాక్టు దారుడికి దినసరి మార్కెట్‌లో ఫీజులు వసూలు చేసుకునేందుకు గాను హక్కులు కల్పిస్తారు. కానీ సదరు పాటదారుడు మాత్రం ముందుగానే వసూళ్లకు పాల్పడినట్లు పలువురు ఆరోపిస్తున్నారు. ఇదంతా తెలిసినా అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తున్నారు.

**- వర్క్ ఆర్డర్ లేకుండానే వసూళ్లకు పాల్పడుతున్న వైనం**

దినసరి మార్కెట్ పాడుకున్న కాంట్రాక్టర్ తనకు వర్క్ ఆర్డర్ రాకుండానే ముందుగా రైతుబజార్‌లో డబ్బులు వసూలు చేయడం ఏంటని పలువురు ఆరోపిస్తున్నారు. అయితే సదరు వ్యక్తి టీఆర్ఎస్ పార్టీలో మంచి నాయకుడిగా ఉండటం, అతనికి ఎమ్మెల్యే సపోర్టు కూడా ఉండటంతో తాను ఏం చేసినా చెల్లుతుందనే ఉద్దేశంతోనే తనకు వర్క్ ఆర్డర్ రాకుండానే ముందుగా తానే వసూళ్లకు పూనుకున్నట్లు తెలుస్తోంది. దోచుకున్న వారికి దోచుకున్నంత అన్న చందంగా సదరు కాంట్రాక్టర్ అధికారులకు చెప్ప కుండానే, అధికారులు అనుమతులు ఇవ్వకుండానే ఈ రకంగా వసూళ్లకు పాల్పడటంపై పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. అయితే వారాంతపు సంతలో కూడా పాటదారుడు ఈ విధంగానే అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నట్లు అధికారులకు చెప్పే తామే దగ్గరుండి పాటదారుడు ఎలా వసూలు చేసుకోవాలనే విషయాలపై అవగాహన కల్పిస్తున్నామని అధికారులు వివరణ ఇవ్వడం పలు అనుమానాలకు తావిస్తోంది. అదే కోవలో దినసరి మార్కెట్‌ను దక్కించుకున్న కాంట్రాక్టర్ కూడా వర్క్‌ఆర్డర్ లేకుండానే అక్రమ వసూళ్లకు పాల్పడటంతో అధికారులే వెన్నుండి ప్రోత్సహిస్తున్నారా.? అనే ఆరోపణలు పలువురు వ్యక్తం చేస్తున్నారు.

**- లబోదిబోమంటున్న చిరు వ్యాపారులు**

'అయ్యా... మేమంతా రోజువారీగా కూరగాయలు తెచ్చుకొని వాటిని అమ్ముకొని జీవనం సాగిస్తున్నాం... దినసరి మార్కెట్‌లో ఎప్పుడు రేటు ఎలా ఉంటుందో కూడా తెలియదు.. పొద్దున్నుంచి సాయంత్రం వరకు కూర్చొని కూరగాయలు అమ్మినా ఒక్కోసారి పెట్టిన పెట్టుబడి కూడా రాని రోజులు ఉన్నాయి. నష్టం వచ్చినా లాభం వచ్చినా వ్యాపారం మాత్రం ఆపకుండా చేస్తునే ఉన్నాం. ఎన్నో ఏళ్లుగా ఇక్కడ వ్యాపారం చేసుకుంటున్నాం... ఎప్పుడు ఇంతలా మమ్మల్ని డబ్బులు అడిగిన వారు లేరు. రోజంతా కూరగాయలు అమ్మితే మాకు సుమారు రూ.300 నుంచి రూ.500 వరకు లాభం వస్తుంది. కొన్ని సార్లు అయితే రూ.100 కూడా లాభం రాదు. మా పెట్టుబడి పోను వచ్చిన లాభంలో ఇంటి ఖర్చులకు వాడుకుంటాం. తరువాత రోజు అదే పెట్టుబడితో మళ్లీ కూరగాయలు కొని వాటిని అమ్ముకుంటాం... ఇలా మా కుటుంబ పోషణ చేసుకుంటున్నాం. కొత్తగా పాట దక్కించుకున్న కాంట్రాక్టర్ మాత్రం సడన్‌గా వచ్చి మమ్మల్ని దబాయించి మరీ డబ్బులు వసూలు చేస్తున్నారూ. ప్రతీ రోజు వ్యాపారం చేసుకునే మా దగ్గర ఇంతలా వసూలు చేస్తే మేమెట్లా బ్రతకాలి... అంటూ చిరువ్యాపారులు తమ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇదేమిటని అడిగితే మమ్మల్ని బెదిరిస్తున్నారు... కాంట్రాక్టర్ ఆగడాలు అరికట్టాలని వ్యాపారస్తులంతా మూకుమ్మడిగా కొత్తగూడెం త్రీటౌన్ పోలీస్‌స్టేషన్‌కు చేరుకున్నారు. సదరు కాంట్రాక్టర్ మాదా శ్రీరాములతో పాటు టీఆర్ఎస్ నాయకులు కే.కృష్ణ, కేకే, వాసుతో పాటు ఇంకా కొంత మందితో వచ్చి దౌర్జన్యంగా వసూళ్లకు పాల్పడుతున్నారని ఆరోపించారు. పోలీస్ స్టేషన్‌లో తమకు న్యాయం చేయాలంటూ ఫిర్యాదు చేశారు.

**దినసరి మార్కెట్‌లో ధరల వివరాలు...**

రోజువారి మార్కెట్‌లో ధరలను నిర్ణయిస్తూ అధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు 2022-23 ఆర్థిక సంవత్సరానికి గాను ఆగస్టు 1వ తేదీ నుంచి వచ్చే ఏడాది మార్చి 31వ తేదీ వరకు ఎనిమిది నెలలకు సంబంధించి దినసరి మార్కెట్ వేలంపాటలో పాల్గొన్న పాటదారులు అధికారులు నిర్ణయించిన ధరల ప్రకారమే వ్యాపారుల నుంచి వసూలు చేయాల్సి ఉంటుంది. ప్రత్యేక అధికారి, జిల్లా కలెక్టర్, కౌన్సిల్ తీర్మానాన్ని అనుసరించి నిర్ణయించిన రుసుమును చిరువ్యాపారుల నుంచి వసూలు చేసేందుకు అనుమతినిమంజూరు చేశారు.

**ధరల వివరాలు ఈ కింది విధంగా ఉన్నాయి.**

- మున్సిపల్‌కూరగాయల మార్కెట్, 36 వార్డుల్లో తోపుడు బండ్లక, చిరు వ్యాపారుల దుకాణాలు ఒక్కింటికి రూ.25
- మున్సిపల్ కూరగాయల మార్కెట్‌లో ఒక బుట్ట/గంపకు రూ.5
- మెయిన్ మార్కెట్‌లో మున్సిపాలిటీలోని పెద్ద బజార్, చిన్నబజార్, మున్సిపల్ మార్కెట్ ఏరియా, 7హిల్స్ ఏరియా, రామవరం బజార్, ఎంజీరోడ్ మొదలైన 36 వార్డుల్లో మున్సిపల్ పరిధిలో చిరువ్యాపారం చేసే వారికి ఒక శాల్తీకి రోజుకు రూ.20
- కాటా దగ్గర, 36 వార్డుల పరిధిలో ఒక శాల్తీకి అనగా గంప/బస్తాకు రూ.25
- హోల్‌సేల్ మార్కెట్‌లో టమాట ట్యాక్స్ శాల్తీ ఒక్కింటికి రూ.2
- దిగుమతి లారీ ఒక్కింటికి రూ.150
- దిగుమతి వ్యాను ఒక్కింటికి రూ.100

**మా దృష్టికి ఇంకా రాలేదు: మున్సిపల్ కమిషనర్ నవీన్‌కుమార్**



దినసరి మార్కెట్‌లో అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నారనే విషయం ఇంకా మా దృష్టికి రాలేదు. సదరు కాంట్రాక్టర్‌కు వర్క్ ఆర్డర్ ఇచ్చాం. కానీ తమకు జ్వరం వచ్చిందని.. తరువాత తీసుకుంటామని తిరిగి మాకే ఇచ్చేశారు. ఇంకా వారు వర్క్ ఆర్డర్ తీసుకోలేదు. అధిక మొత్తంలో వసూళ్లకు పాల్పడినట్లు మా దృష్టికి వస్తే పూర్తి విచారణ చేసి చర్యలు తీసుకుంటాం.

# ఓటరు నమోదుపై ప్రత్యేక దృష్టి

ఓటర్ల జాబితాను మరింత పకడ్బందీగా రూపొందించేందుకు వీలుగా ఆగస్టు ఒకటో తేదీ నుంచి ఆధార్ కార్డుతో అనుసంధానం చేసే ప్రక్రియ ప్రారంభించింది. కాగా ఈ ప్రక్రియ పూర్తిగా స్వచ్ఛంధమేనని ఎన్నికల సంఘం ప్రకటించింది. 18 సంవత్సరాలు నిండిన వయోజనులందరినీ ఓటరు జాబితాలో చేర్చేలే ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టనున్నారు. ఎన్నికల సంఘం తీసుకు వచ్చిన సంస్కరణలపై అవగాహన కల్పించేందుకు బూత్‌స్థాయి అధికారుల (బిఎల్‌వో)లకు ప్రత్యేక శిక్షణ ఇచ్చారు. కొత్త ఓటర్ల నమోదుకు కొత్త ఎలక్ట్రోరల్ ఫారాలతో పాటు గరుడ యాప్‌ను వినియోగించుకోవాలని ఎన్నికల సంఘం సూచించింది.

ఇప్పటి వరకు ఓటర్ల నమోదుకు జనవరి ఒకటో తేదీని ప్రామాణికంగా తీసుకునే వారు ఆ తేదీ నాటికి వయస్సు 18 సంవత్సరాలు నిండిన యువతీ యువకులకు ఓటర్లుగా నమోదు చేసుకునేందుకు అవకాశం కల్పించేవారు. అయితే ఈ విధానానికి ఇప్పుడు స్వస్తి పలికారు. ఈ యేడాది జనవరి, ఏప్రిల్, జులై, అక్టోబర్ ఒకటో తేదీలను ఓటర్ల నమోదు వయస్సు నిర్ధారణకు ప్రామాణికంగా తీసుకోనున్నారు. ఓటర్ల జాబితాలో లాజికల్, డెమోగ్రాఫికల్ పొరపాట్లను పూర్తిస్థాయిలో సవరించేలా చర్యలు చేపట్టనున్నారు. ఆగస్టు 4 నుంచి అక్టోబర్ 24 వ తేదీ వరకు ప్రీ రివిజన్ ప్రక్రియ కొనసాగనుంది. అనంతరం నవంబర్ 9న ముసాయిదా ఓటరు జాబితాను అధికారులు విడుదల చేయనున్నారు. ఈ జాబితాపై డిసెంబర్ 8వ తేదీ వరకు ప్రజల నుంచి అభ్యంతరాల స్వీకరిస్తారు. వచ్చిన అభ్యంతరాలపై క్షేత్రస్థాయిలో విచారణ చేసిన తర్వాత 2023, జనవరి 5 వ తేదీన తుది ఓటర్ల జాబితా ప్రకటించనున్నారు.

**ఏడాదిలో నాలుగుసార్లు...:** ఓటర్ల నమోదుకు ఏడాదిలో నాలుగు సార్లు అవకాశం ఇచ్చిన విషయమై ప్రజల్లో, ముఖ్యంగా యువతకు అవగాహన కల్పించేలా నియోజకవర్గాల వారీగా స్వీప్( సిస్టమెటిక్ ఓటర్స్ ఎడ్యుకేషన్, ఎలక్ట్రోరల్ పార్టిసిపేషన్) కార్యక్రమాలు నిర్వహించాలని ఎన్నికల సంఘం సంబంధిత అధికారులకు సూచించింది. ఓటర్ల నమోదు, మార్పులు, చేర్పులు, తొలగింపు తదితర అవసరాలకు ఉపయోగించాల్సిన కొత్త నమూనాలను అందుబాటులోకి తీసుకొచ్చారు. ఇది వరకు ఉన్న ఫారం 8ఏను రద్దు చేశారు. ఫారం 6 కొత్త ఓటర్ల నమోదు కోసం వినియోగించాల్సి ఉండగా , ఫారం 7 ద్వారా ఓటరు జాబితాలో మృతి చెందిన ఓటర్లను తొలగించడానికి, గ్రామాల్లో నివాసముండకుండా ఇతర ప్రాంతాలకు వలస వెళ్లిన వారిని తొలగించేందుకు ఉపయోగించనున్నారు. అదే విధంగా తక్కువ వయస్సు ఉన్న ఓటర్లను కూడా ఇదే ఫారం ద్వారా తొలగించనున్నారు. ఇప్పటికే జాబితాలో ఓటర్లుగా నమోదైన వారిని వారి ఆధార్ నెంబర్‌తో అనుసంధానం చేసేందుకు కొత్తగా ఫారం 6 బి ద్వారా ధరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. ఫారం8 లో పేరు, ఇంటి చిరునామా, జెండర్, పుట్టిన తేదీ, మొబైల్ నెంబర్ వంటి మార్పులు చేసుకునే అవకాశం కల్పించారు. కేంద్ర ఎన్నికల సంఘం సవరించిన కొత్త ఫారాలు ప్రతి బూత్‌స్థాయి అధికారి వద్ద అందుబాటులో ఉండనున్నాయి.

**ఇంటింటి సర్వే..:** ఇంటింటి సర్వే నిర్వహించి ఓటర్ల నుంచి ఆధార్ వివరాలు సేకరించనున్నారు. ఆధార్ వివరాలు అందించడం తప్పనిసరి కాదని చెబుతున్నారు. ఈజీఎస్ జాబ్ కార్డు, బ్యాంకు పోస్టాఫీసు పాస్‌బుక్, హెల్త్ ఇన్సూరెన్స్, డ్రైవింగ్ లైసెన్స్, పాన్ కార్డు, ఇండియన్ పాస్‌పోర్టు, పెన్షన్ డాక్యుమెంట్ (పిపివో), కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఉద్యోగుల గుర్తింపు కార్డులు, ఎంపి, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు అధికారికంగా జారీ చేసిన కార్డులు, యూనిక్ ఐడీ రిజిస్ట్రేషన్ నంబర్లలో ఏదో ఒకటి తప్పనిసరిగా ఓటరు కార్డుకు జత చేయాలని ఎన్నికల సంఘం సూచించింది. ఈ మేరకు అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి వివరాలు నమోదు చేయనున్నారు.

# సంస్థాగత నిర్మాణ బలోపేతమే భవిష్యత్ కార్యాచరణ కావాలి

(మొదటి పేజీ తరువాయి..)

రోజు మహాసభలను ప్రారంభిస్తూ హేమంతరావు ఒక సంక్షిప్త రాజకీయ పరిస్థితి నెలకొందని, రాజకీయ నేతలు అభద్రతా భావానికి గురవుతున్నారని అన్నారు. దేశ ప్రజలతో పాటు అన్ని వర్గాల ప్రజలను తమ గుప్పెట్లో పెట్టుకునేందుకు మోదీ నేతృత్వంలోని బిజెపి ప్రయత్నిస్తుందన్నారు. విపక్ష నేతలను ఈడి, ఇతర ప్రభుత్వ రంగ సంస్థల ద్వారా ఇబ్బందులకు గురిచేయడంతో పాటు రాజకీయ ఒత్తిడిని పెంచుతూ బలపడేందుకు ప్రయత్నిస్తుందన్నారు. ఆజాది కా అమృతోత్సవ్ పేరుతో కార్యక్రమాలను నిర్వహించే అర్హత అసలు బిజెపికి లేదని హేమంతరావు తెలిపారు. బిజెపి అనుబంధ సంస్థలు త్రివర్ణ పతాకాన్ని గౌరవించకపోగా తీవ్రంగా వ్యతిరేకించాయని, అటువంటి సంస్థలే స్వాతంత్ర్య రాకకు కారకుడైన గాంధీని హత్య చేశాయని ఆయన తెలిపారు. మోదీ పాలనలో మతోన్మాద శక్తులు పెరిగిపోతుంటే అదే స్థాయిలో పేదరికం కూడా పెరుగుతుందన్నారు. ప్రపంచవ్యాప్తంగా పేదరికం ఉన్న దేశాల్లో భారత్ పైపైకి ఎగబాకుతుందని ఆయన ఆరోపించారు. దేశ సంపద కొంతమంది వ్యక్తుల చేతుల్లో పోగు పడుతుందని, ఆర్థిక అంతరాలు పెరిగి దేశంలో ఆర్థిక అరాచకం ప్రబలే అవకాశం ఉందని ఆయన తెలిపారు. మతోన్మాద శక్తులను ఎదుర్కోవాలంటే కమ్యూనిస్టుల బలోపేతమే లక్ష్యంగా కావాలన్నారు. రాష్ట్రంలో ఒక రాజకీయ క్రీడను బిజెపి, టిఆర్ఎస్‌లు తెర లేపాయన్నారు. ఇప్పుడు బిజెపి పైన విమర్శల అస్త్రాలు సంధిస్తూ అవాక్కులు చెవాక్కులు పేలుతున్న కెసిఆర్ తెలంగాణలో బిజెపి ఈ స్థితికి రావడానికి కారకులు ఆయనే అన్నారు. బిజెపిఇ ఒక పద్ధతి ప్రకారం కాంగ్రెస్ బలహీనపడే వరకు టిఆర్ఎస్‌కు వంత పాడిందని, కాంగ్రెస్ బలహీనబడిన తర్వాత ఇప్పుడు టిఆర్ఎస్‌తో ప్రత్యక్ష పోరాటానికి దిగి అధికారం కోసం అరులు చాస్తుందని ఆయన తెలిపారు. కాంగ్రెస్ బలహీనతతో బిజెపి, టార్ఎస్‌ల మధ్య ప్రత్యన్న యుద్ధం ప్రారంభమైందన్నారు. ఆర్థిక అధికార బలంతో నేతలను కొనుగోలు చేయడం ద్వారా ఉప ఎన్నికలు ఇతరత్రా అనైతిక రాజకీయాలకు బిజెపి తెర లేపిందని హేమంతరావు తెలిపారు. ఎలాగైనా రాష్ట్రాన్ని కైవసం చేసుకోవాలని బిజెపి ఎత్తుగడగా ఉందని ఆయన అన్నారు. రాజకీయాల్లో నైతికత కోల్పోయి పదవే పరమావధిగా భావిస్తున్న కొంతమంది పార్టీలు మారుతూ రాజకీయాలను వ్యాపార వస్తువుగా తయారు చేశారని, ఈ క్రమంలోనే పార్టీ ఫిరాయింపులు జరుగుతున్నాయని అన్నారు. కాంగ్రెస్ పార్టీ బలహీనపడినా అంతర్గత కుమ్ములాటలు మాత్రం సమసిపోలేదన్నారు. కాంగ్రెస్ నేతలను ఎవరో తొక్కే పని లేదని, వారిలో వారే తొక్కుకునే ప్రయత్నం చేస్తున్నారని, కాంగ్రెస్ రాజకీయాలను హేమంతరావు ఎండగట్టారు. బిజెపి మతోన్మాదాన్ని అరికట్టే నిలువరించే సైద్ధాంతిక బలం కమ్యూనిస్టులకు మాత్రమే ఉందన్నారు. అందుకే మోదీ కమ్యూనిస్టులను ప్రథమ శత్రువుగా భావిస్తున్నారని తెలిపారు. రాష్ట్రంలో రాజకీయ పొత్తులు గెలుపు, ఓటములను ప్రక్కన పెట్టి ప్రతి కార్యకర్త అధ్యయనం, పోరాటాల వైపు ముందుకు సాగాలన్నారు. అధ్యయనంతో కూడిన పోరాటం సత్ఫలితాలనిస్తుందని ఆయన తెలిపారు. కమ్యూనిస్టు పార్టీ 22వ మహాసభల కార్యాచరణ భవిష్యత్తు ఖమ్మం జిల్లా రాజకీయాలకు ఒక దిశా నిర్దేశం చేయాలన్నారు. బలమైన కమ్యూనిస్టు ఉద్యమం కలిగిన ఈ జిల్లా ద్వారా చట్టసభల్లోకి వెళ్లేందుకు ప్రయత్నం జరగాలన్నారు. టిఆర్ఎస్, కాంగ్రెస్ ఎరితో పొత్తు అనే చర్చ ప్రస్తుతానికి అసందర్భమని, పార్టీ బలోపేతమే లక్ష్యం కావాలన్నారు. ఈ మహాసభలో సిపిఐ సీనియర్ నాయకులు పువ్వాడ నాగేశ్వరరావు, రాష్ట్ర సహాయ కార్యదర్శి కూనంనేని సాంబశివరావు, జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్, సహాయ కార్యదర్శి దండి సురేష్, సీనియర్ నాయకులు మహ్మద్ మౌలానా, యర్రా బాబు, దొండపాటి రమేష్, అడపా రామకోటయ్య, యామాల గోపాలరావు, షేక్ జానిమియా, ఏపూరి లతాదేవి, సిద్దినేని కరుణకుమార్, యంగల ఆనందరావు, జాగర్లమూడి రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

**పార్టీ జిల్లా కార్యదర్శిగా పోటు :** ఎన్నికల సీపీఐ జిల్లా కార్యదర్శిగా పోటు ప్రసాద్ రెండో సారి తిరిగి ఎన్నికయ్యారు. ఈ మేరకు పార్టీ జిల్లా కార్యర్గాన్ని ఎన్నుకున్నారు.

# పురుగుల మందు సేవించి వివాహితులు ఆత్మహత్యయత్నం

**-వివాహేతర సంబంధమే కారణం...- చికిత్స పొందుతూ ఇద్దరూ మృతి**

*జూలూరుపాడు, ప్రభాతవార్త:*
వివాహేతర సంబంధం రెండు నిండు ప్రాణాలను బలికొంది. క్షణికావేశంలో ఇరువురు వివాహితులు తీసుకున్న నిర్ణయంతో రెండు కుటుంబాల్లో తీవ్ర విషాదాన్ని మిగిల్చింది. వివాహాలు జరిగిన ఇద్దరి మధ్య పరిచయం ఏర్పడి వివాహేతర సంబంధం బలపడింది. విషయం తెలిసిన ఇరు కుటుంబ సభ్యులు మంద లించారు. అయినా వారి కలయిక ఆగలేదు. ఇరు కుటుంబాల్లో ఒత్తిడి పెరగడంతో తమ వివా హతేర సంబంధానికి కుటుంబ సభ్యులు అంగీకరించడం లేదని అడ్డుగా నిలుస్తున్నారని మనస్థాపానికి గురైన వివాహిత, వివాహితుడు పురుగుల మందు సేవించి ఆత్మహత్యా యత్నం చేసుకున్న సంఘటన మండలంలోని వినోభా నగర్‌లో ఆదివారం జరిగింది. పోలీసుల కథనం ప్రకారం వివరాలిలా ఉన్నాయి... మండలంలోని వినోభాగనగర్ గ్రామానికి చెందిన తంబారపు ప్రసన్న జ్యోతి (25)కి ఐదేళ్ల క్రితం అదే గ్రామానికి చెందిన కరుణాకర్‌తో వివాహం జరిగింది. మూడేళ్లపాటు వీరి వైవాహిక జీవితం సాఫీగానే సాగింది. వీరికి ఒక కుమారుడు ఉన్నాడు. ఈ క్రమంలో రెండేళ్ల క్రితం భార్యా భర్తల మధ్య మనస్పర్ధలు రావడంతో ప్రసన్న జ్యోతి రెండేల్లుగా పుట్టింటి వద్ద ఉంటోంది. ప్రస్తుతం పోలీస్ ఉద్యోగానికి ధరఖాస్తు చేసుకొని కొత్తగూడెం వెళ్లి వస్తూ కోచింగ్ తీసుకుంటుంది. ఇదే గ్రామానికి చెందిన సిరికొండ ప్రశాంత్ ట్రాలీ డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. ఇతనికి వివాహం జరిగింది. ఇద్దరు కుమారులు ఉన్నారు. ఇంటి వద్దే ఉంటూ కోచింగ్‌కు వెళ్తున్న ప్రసన్న జ్యోతి, ప్రశాంత్‌ల మధ్య పరిచయం ఏర్పడింది. అదికాస్త వివాహేతర సంబంధంగా మారడంతో వీరి విషయం తెలిసి ఇరు కుటుంబాల్లో వివాదాలు చోటు చేసుకుంటున్నాయి. వీరి వివాహేతర సం బంధానికి ఇరు కుటుంబాలు అడ్డుగా ఉన్నాయని మనస్థాపం చెందిన ప్రసన్నజ్యోతి హాల్ టిక్కెట్ తీసుకొని వస్తానని చెప్పి ఈ నెల 4వ తేదీన జూలూరుపాడు వచ్చింది. సాయంత్రం వరకు రాకపోవడంతో బంధువులు, స్నేహితుల ఇళ్లల్లో వెతికినా ఆమె ఆచూకీ తెలియలేదు. ప్రశాంత్‌తో కలిసి ఇద్దరూ వినోభానగర్ సమీపంలోని పంటపొలాల వద్ద పురుగుల మందు సేవించి




ఖమ్మం కాల్వొడ్డులోని లారీ ఓనర్స్ అసోసియే షన్ కార్యాలయానికి వెళ్లి ఓ గదిలో పడిపోయారు. 5వ తేదీన ఉదయం వాంతులు చేసుకొని అపస్మారక స్థితిలో పడి ఉన్న వారిని కార్యాలయం సిబ్బంది గమనించి ఖమ్మంలోని ప్రభుత్వ ఆస్పత్రికి తరలించి ఇరు కుటుంబాలకు సమాచారం అందించారు. కుటుంబ సభ్యులు వెళ్లి పరిశీలించగా ఆస్పత్రిలో స్పృహ కోల్పోయి చికిత్స పొందుతున్నారు. చికిత్స పొందుతూ 6వ తేదీన రాత్రి ప్రశాంత్, 7వ తేదీన ప్రసన్న జ్యోతిలు మృతి చెందారు. మృతురాలి తల్లి లలిత ఫిర్యాదు మేరకు ఎస్సై పోటు గణేష్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# రూ. 78 లక్షలతో నిర్మించిన ఎన్టీఆర్ కిసాన్ కాంప్లెక్స్ ప్రారంభం

**రూ. 5 కోట్ల టర్నోవర్, అవార్డులతో ముందుకు సాగుతున్న పీఏసీఎస్**

*సత్తుపల్లి, ఆగస్టు 7, ప్రభాతవార్త:*
సత్తుపల్లి పట్టణంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం వారిచే రూ. 78 లక్షలతో నిర్మించిన ఎన్టీఆర్ కిసాన్ కాంప్లెక్ మొదటి అంతస్థును సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య ఆదివారం ప్రారంభిం చారు.అనంతరం డీసీసీబీ డైరెక్టర్, సొసైటీ అధ్యక్షులు చల్లగుండ్ల కృష్ణయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే సండ్ర మాట్లాడుతూ ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం 800 మంది సభ్యులతో రూ. 5 కోట్ల టర్నోవర్‌తో పీఏసీఎస్ రైతు సభ్యులకు సౌకర్యం అందిస్తూ పలు సార్లు సొసైటీ అవార్డులు అందుకొని పేరు తెచ్చుకుందదని ఈ సందర్భంగా ఎమ్మెల్యే సండ్ర గుర్తు చేశారు. పీఏసీఎస్ సహకార సంఘం రైతుల



సభ్యుల సౌకర్యార్థం రైతుల ఆదాయ వనరుల పెంపుకోసం రూ. 78 లక్షల అంచనాతో 5 నెలల కాలంలో ఎన్టీఆర్ కిసాన్ కాంప్లెక్స్ నిర్మాణ పనులు ప్రారంభించి పూర్తి చేయడం జరిగిందని ఆయన అన్నారు. సహకార సంఘం ఉన్నత స్థాయిలో నిలవడమే కాకుండా రైతులకు ఎంతో ఉపయోగార్థం పనిచేస్తున్న ఈ సొసైటీ రెండు సార్లు అవార్డులు దక్కించుకోవడం జరిగిందని ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య అన్నారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ ముఖ్య కార్యనిర్వహణ అధికారి అట్లూరి వీరబాబు, . ఆర్డీవో సీహెచ్. సూర్యనారాయణ, సీఐ టి. కరుణాకర్, డీసీసీబీ చైర్మన్ కూరాకుల నాగభూషణం, మున్సిపాలిటీ చైర్మన్ కూసంపూడి మహేష్, జిల్లా గ్రంథాలయ చైర్మన్ కొత్తూరు ఉమా మహేశ్వరరావు, ఆత్మ చైర్మన్ శీలపు రెడ్డి హరికృష్ణారెడ్డి,ఎంపీపీ దొడ్డా హైమావతి శంకర్‌రావు, జెడ్పిటీసీ కె. రామారావు, డీసీసీబీ డైరెక్టర్ గొర్ల సంజీవరెడ్డి, బోబోలు లక్ష్మణరావు, టీఆర్ఎస్ సీనియర్ నాయకులు గాదె సత్యం, పీఏసీఎస్ ఉపాధ్యక్షులు గాదె చెన్నకేశ్వరరావు, మున్సిపాలిటీ కౌన్సిలర్స్ మట్టా ( ప్రసాద్, షేక్. చాంద్ పాషా, వీరపనేని రాధిక బాబి, టీఆర్ఎస్ పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు ఎస్‌కె. రఫి, మల్లూరి అంకం రాజు, ప్రైవేటు విద్యా సంస్థల ప్రముఖులు పసుపులేటి నాగేశ్వరరావు, నాయుడు వెంకటేశ్వరరావు, మండల టీఆర్ఎస్ యూత్ అధ్యక్షులు వల్లభనేని పవణ్, నియోజకవర్గంలోని సొసైటీ చైర్మన్‌లు, సభ్యులు పాల్గొన్నారు.



## అభివృద్ధి పనులు ప్రారంభించిన భట్టి విక్రమార్క

*మధిర, ఆగస్టు 7, ప్రభాతవార్త :*
మండల పరిధిలోని చిలుకూరులో హలో గూగుల్ అభివృద్ధి పనులను మధిర ఎమ్మెల్యే సీఎల్పీ నేత మల్లు భట్టి విక్రమార్క ఆదివారం ప్రారంభించారు. ప్రాథమిక పాఠశాలలో మన ఊరు - మన బడి కార్యక్రమంలో భాగంగా చేపట్టిన పనులకు ఆయన శంఖుస్దాపన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నిడమానూరు సంధ్య, వంశీ, ఎస్ఎంసీ చైర్మన్‌లు చట్టు రాంబాబు, కుక్కమల్ల సునీల్‌కుమార్, వివిధ శాఖల అధికారులు,గ్రామస్థులు పాల్గొన్నారు.

# పొంగులేటి ఇంట పెండ్లి పత్రికకు పూజలు

*తిరుమలాయపాలెం ప్రభాతవార్త*
మాజీ ఎంపీ టీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, మాధురి దంపతుల కుమార్తె సప్నిరెడ్డి, మాజీ ఎంపీ రామసహాయం సురేందర్‌రెడ్డిల మనవడు అయిన అర్జున్ రెడ్డితో ఈనెల 12వ తేదీన ఇండోనేషియా దేశంలో భారతదేశ హిందూ సంప్రదాయంగా వివాహ బంధంతో ఒక్కటవుతున్న జంట ఈనెల 17వ తేదీన ఖమ్మంలోని ఎస్ఆర్ గార్డెన్ వద్ద రిసెప్షన్ ఏర్పాటుచేసినట్లు మండల రైతు బంధు సమితి కన్వీనర్, కిమ్స్ హాస్పిటల్ డైరెక్టర్ శివరామకృష్ణ తెలిపారు. కుసుమ హరనాథ్ బాబా, కొక్కిరేణి రామాలయంలో ఆ పెండ్లి పత్రికకు పూజలు నిర్వహించి గ్రామాల్లో పొంగులేటి శ్రీనివాసరెడ్డి అభిమానులకు, సానుభూతిపరులకు అంద జేశారు. శివరామకృష్ణ మాట్లాడుతూ కుటుంబ సమేతంగా వచ్చి నూతన దంపతులను ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ రాష్ట్ర మహిళా నాయకురాలు మద్దినేని బేబి స్వర్ణకుమారి, కొప్పుల అశోక్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ బత్తుల రవి, కొక్కిరేణి సర్పంచ్ గంట నిర్మల కృష్ణ, ఉప సర్పంచ్ సిరిగద్దె



ఉపేందర్, గుగ్గిళ్ల అంబేద్కర్, కర్నాటి రాజేంద్ర ప్రసాద్, కొండబాల వెంకటేశ్వర్లు, గోళ్ల రేణుక, లింగయ్య, పోట్ల ప్రవీణ్, ఫయాజ్ తదితరులు పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు

## వ్యక్తి అదృశ్యం

*చుంచుపల్లి, ఆగస్టు 7 - ప్రభాతవార్త:*



మండలంలోని హౌసింగ్‌బోర్డు కాలనీకి చెందిన పూనెం స్వామి అనే 62 ఏళ్ల వృద్ధుడు ఇంటి నుంచి వెళ్లిపోయినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఈ మేరకు స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఇంటినుంచి వెళ్లిపోయాడని, కుటుంబ సభ్యులు, బంధుమిత్రుల ఇళ్లల్లో ఆచూకీ కోసం గాలించినా తెలియలేదని, ఆచూకీ తెలిసిన వారు 9440795413, 7901145506 నంబర్లకు సంప్రదించాలని కుటుంబ సభ్యులు కోరారు.

## సీఎల్పీ నేత మల్లు భట్టి పాదయాత్రను విజయవంతం చేయండి

*కామేపల్లి, ఆగస్టు 7 ప్రభాతవార్త:*
స్వాతంత్ర్యం వచ్చి 75సంవత్సరాలు అవుతున్న సందర్భంగా ఏఐసీసీ, టీపీసీసీ, సీఎల్‌పీ సంయుక్త పిలుపు మేరకు టీపీసీసీ సీనియర్ ఉపాధ్యక్షులు రాంరెడ్డి దామోదర్ రెడ్డి ఆదేశానుసారం జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గాప్రసాద్ ఆధ్వర్యంలో 75కిలో మీటర్ల పాదయాత్ర ఈనెల 9న పాలేరు నియోజకవర్గం కూసుమంచి మండల కేంద్రంలో శ్రీగణేష్‌శ్వరాలయ దేవస్దానం నుంచి ప్రారంభమై పెనుబల్లి వరకు సాగుతోందని కామేపల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షులు గింజల నర్సింహారెడ్డి ఆదివారం తెలిపారు.మండల కాంగ్రెస్ నాయకులు, గ్రామ శాఖ అధ్యక్షులు,పార్టీ ప్రజా ప్రతినిధులు,యువజన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు,అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.ఈ మేరకు ప్రచారం కూడా నిర్వహిస్తున్నట్లు తెలిపారు.



## గణేష్ ఉత్సవ కమిటీ చైర్మన్‌గా సోమిశెట్టి ఎన్నిక

*సత్తుపల్లి, ఆగస్టు 7, ప్రభాతవార్త:*



వాసవి క్లబ్ సత్తుపల్లి గ్రేటర్ మరియు ఆర్యవైశ్య సంఘం సంయుక్త ఆధ్వర్యంలో ఆగస్టు 31వ తేదీ నుంచి సెప్టెంబర్ 10వ తేదీ వరకు నిర్వహించనున్న గణేష్ ఉత్సవాల కమిటీ చైర్మన్‌గా సోమిశెట్టి శ్రీధర్‌ను ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్యవైశ్య కుటుంబ సభ్యులు మరియు నా మిత్రుల సహాయ సహకారాలతో వాసవి గణపతి ఉత్సవాల నిమిత్తం ఏర్పాట్లు సిదనదం చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు వనమా వాసు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కొత్తూరు ఉమా మహేశ్వరరావు, మల్లూరు అంకం రాజు, గుడిమెట్ల గాంధీ, పొలిశెట్టి శివకుమార్, గుండమా మహేశ్వరరావు, రతికంటి సత్యబాబు, నడిపల్లి లక్ష్మీనారాయణ, వాసవి క్లబ్ కార్యదర్శి పత్తి ప్రసాద్, పసుమర్తి నాగేశ్వరరావు, కొత్తూరు రాజా, పోకూరి కృష్ణ ప్రసాద్ మరియు ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

## కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ నూతన కమిటీ ఎన్నిక

*మధిర,ఆగస్టు 7, ప్రభాతవార్త :*
మధిర ఏరియా కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ నూతన కమిటీని ఆదివారం ఎన్నుకున్నారు. దెందుకూరులో సమావేశాలు నిర్వహిం చారు. గడిచిన మూడేళ్ళ కాలంలో జరిగిన పలు అంశాలపై సమాలోచన నిర్వహిం చారు. రానున్న మూడెళ్ళ కాలంలో నూతన కమిటీ ఆద్వర్యంలో ప్రస్తుతం కొనసాగు తున్న జీఎస్టీ ఇతర మార్కెట్ పరిస్థితి తదితర అంశాలపై ఆధారపడి వ్యాపార లావాదేవీలు సంక్షేమం సేవా కార్యక్రమాలు తదితర విషయాలను చర్చించారు. అనంతరం 2022-2025 కాలానికి సంబంధించిన నూతన కార్యవరనగ సభ్యులను ఎన్నుకోవడం జరిగింది. అద్యక్షులుగా బొమ్మరెడ్డి గోవర్ధన్‌రెడ్డి, గౌరవాధ్యక్షులుగా దొడ్డ మురళీకృష్ణ, ఉపాధ్యాక్షులుగా మక్కినేని కృష్ణ, మైలవరపు శ్రీనివాసరావులను కార్యదర్శిగా కల్లూరి శ్రీనివాసరావు, కోశాధికారిగా జి చైతన్యకుమార్, సహాయ కార్యదర్శిగా ఎర్ర శ్రీనివాసరావు, కటికల శివారెడ్డిలను ఎన్నుకున్నారు.






## ఆనందంగా స్నేహితుల దినోత్సవం

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*



స్నేహితుల దినోత్సవాన్ని పురస్కరించుకుని మండలంలోని పలువురు స్నేహితులు కలుసుకొని ఆదివారం ఆనందంగా గడిపారు. మండలంలోని లక్ష్మీనగరం గ్రామానికి చెందిన నలుగురు చిన్ననాటి స్నేహితులు పిలక నరేందర్‌రెడ్డి, అంజిరెడ్డి, శ్రీహరిరెడ్డి, గిరి అనే స్నేహితులు ప్రతి ఏడాది స్నేహితుల దినోత్సవం రోజున కలుసుకుంటూ 35 సంవత్సరాలుగా ఈ స్నేహితుల దినోత్సవం రోజున ఆనందంగా గడుపుతున్నారు. ఒక్కరికి ఒక్కరు ఫ్రెండిషిప్ బ్యాండ్‌లను కట్టుకుని తమ స్నేహం విడరాన్ని బంధమని చాటిచెప్పారు. అలాగే మండలంలో స్నేహితుల దినోత్సవాన్ని అనేక మంది సంతోషంగా నిర్వహించారు.

## ప్రశాంతంగా ముగిసిన ఎస్సై వ్రాత పరీక్షలు

*భద్రాచలం, ప్రభాతవార్త :*

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పోలీసు శాఖలో వివిధ కేటగిరిల్లో ఖాళీగా ఉన్న ఉద్యోగాలు భర్తీ కొరకై జారీ చేసిన ఉత్తర్వుల్లో భాగంగా ఆదివారం సబ్ ఇన్స్‌పెక్టర్ ఆఫ్ పోలీసు ఉద్యోగాలకు రాష్ట్ర వ్యాప్తంగా వ్రాత పరీక్షలు నిర్వహించారు. అందులో భాగంగా భద్రాచలం డివిజన్‌కు సంబంధించి భద్రాచలం పట్టణంలో ఏడు సెంటర్‌లలో వ్రాత పరీక్షలు నిర్వహించినట్లు భద్రాచలం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. భద్రాచలంలోని గవర్నమెంట్ డిగ్రీ కళాశాలలోని ఆర్ట్స్ బ్లాక్, సైన్స్ బ్లాక్, గవర్నమెంట్ జూనియర్ కాలేజీ, బి.ఈడీ కళాశాల, గురుకుల పాఠశాల, మదర్‌థెరిస్సా డిగ్రీ కళాశాల, త్రివేణీ జూనియర్ కళాశాల సెంటర్‌లలో వ్రాత పరీక్షలు నిర్వహించామని, ఈ వ్రాత పరీక్షల కొరకు 2044 మంది విద్యార్థులు ధరఖాస్తు 1575 మంది పరీక్షలు హాజరయ్యారని, 269 మంది గైర్హాజరు అయినట్లుగా తెలియజేశారు.

## పొంగులేటి కుమార్తె సందర్భంగా ఆహ్వాన పత్రికలు, గోడ గడియారాలు పంపిణీ

*బూర్గంపహాడ్, ప్రభాతవార్త ::*



ఖమ్మం మాజీ పార్లమెంట్ సభ్యులు తెరాస రాష్ట్ర నాయకులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి కుమార్తె పొంగులేటి స్వప్నిరెడ్డి, అర్జున్‌రెడ్డిల వివాహ ఆహ్వాన పత్రికలను, గోడ ఘడియారాలను బూర్గంపహాడ్‌లోని యాదవ బజార్‌లో ప్రతి ఇంటికి పొంగులేటి అభిమానులు ఆదివారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వి.వి.బి.చారి, పుట్టి వెంకటేశ్వర్లు, కొండిబోయిన వీర్రాజు, దగ్గుబెల్లి ప్రభాకర్, సాని సోమయ్య, గుద్దేటి ప్రవీణ్‌కుమార్, పొంగులేటి అభిమానులు పాల్గొన్నారు.

# గ్రీన్‌భద్రాద్రి సేవలు అమోఘం

**-ఎమ్మెల్యే పొదెం వీరయ్య**

*భద్రాచలం, ప్రభాతవార్త :*



భద్రాచలం దుర్గాస్వీట్స్ బ్రిరు సుధాకర్ సౌజన్యంతో చేపట్టిన మొక్కలు నాటే కార్యక్రమానికి భద్రాచలం ఎమ్మెల్యే పొదెం వీరయ్య ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా పొదెం వీరయ్య మాట్లాడుతూ .. గత 10 సంవత్సరాలుగా చేపట్టిన మొక్కలు నాటే కార్యక్రమం భద్రాచలాన్ని పచ్చని భద్రాచలంగా మార్చటమే ధ్యేయంగా పెట్టుకోవడం, నిబద్ధత ప్రతి సంవత్సరం వందల మొక్కలు వేయడమే కాక వాటి సంరక్షణ బాధ్యతను తీసుకోవడం అమోఘమని ప్రశంసించారు. ఈ సందర్భంగా గౌరవ అధ్యక్షులు బోగాల శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ .. గ్రీన్‌భద్రాద్రి చేస్తున్న సేవలు ప్రతి సంవత్సరం మొక్కలు వృక్షాలుగా మారి, గ్రీన్‌భద్రాద్రి సేవలకు నిదర్శనంగా కనిస్తున్నాయని తెలియజేశారు. ఈ సందర్భంగా గ్రీన్ భద్రాద్రి అధ్యక్షులు కామిశెట్టి కృష్ణార్జునరావు మాట్లాడుతూ .. గ్రీన్ భద్రాద్రికి బోగాల శ్రీనివాసరెడ్డి 340 ప్లాస్టిక్ ట్రీ గార్డ్స్ ఇచ్చారని, పట్టణ, పర్యావరణ ప్రేమికులు అధిక సంఖ్యలో విరాళాలు ఇస్తున్నారని, ఈ సంవత్సరం నాటిన ప్రతి మొక్కకు ఐరన్ ట్రీ గార్డ్స్ పెట్టే విధంగా చూస్తామని, మిద్దె తోటల పెంపకంపై ఔత్సాహికులు అవగాహన కల్పిస్తామని, భూగర్భజలాల అడుగంటి పోకుండా ఇంకుడు గుంటలపై అవగాహన మరియు కేంద్ర ప్రభుత్వం ద్వారా ఆర్థిక సహకారానికై సహకరిస్తామని తెలియజేశారు. ఈకార్యక్రమంలో గ్రీన్‌భద్రాద్రి ప్రధాన కార్యదర్శి నాగభూషణం, గౌరవాధ్యక్షులు శివశంకర్‌రావు, గోళ్ళ భూపతిరావు, బోగాల శ్రీనివాస్‌రెడ్డి, చావా లక్ష్మీనారాయణ, ఉప్పాడ రాంప్రసాద్, యశోద రాంబాబు, ఉపాధ్యక్షులు వీరయ్య, బెల్లంకొండ రాంబాబు, తిరుమలరావు, బందారు తిలక్, రేపాక రాంబాబు, విజయవాడ జ్యువలరీ ప్రభాకర్, కొంజర్ల శ్రీనివాస్, పూనం రవికుమార్, గంగా భారతి, రాణి, సీతామహాలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

# సున్నంబట్టికి మళ్ళీ మొదలైన కష్టాలు

**- గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు పొంగిన సున్నంబట్టి వాగు**

**-గ్రామంలోనికి రాకపోకల్లో అంతరాయం**

**-ఇబ్బందులు పడుతున్న గ్రామస్తులు**

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*



ఇటీవల గోదావరి వరదల్లో పూర్తిగా మునిగి తీవ్రమైన నష్టాన్ని చవిచూసిన సున్నంబట్టి గ్రామస్తులు ఆ నష్టం నుండి, కష్టాల నుండి ఇప్పుడిప్పుడే బయట పడుతున్న తరుణంలో గత రెండు రోజులుగా దుమ్ముగూడెం మండలంలో కురుస్తున్న వర్షాలకు సున్నంబట్టి గ్రామం వద్ద వాగు పొంగి ప్రవహిస్తుంది. దీంతో సున్నంబట్టి గ్రామం లోనికి వెళ్ళే ప్రధాన రహదారిపై నడుం లోతు వాగు నీరు చేరడంతో సున్నంబట్టి గ్రామప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గోదావరి వరదల కారణంగా సున్నంబట్టిలోని అనేక పూర్తిగుడిసెలు, ఇండ్లు నేలమట్టం అయ్యాయి. గోదావరి వరదలు తగ్గుముఖం పట్టడంతో గ్రామస్తులు పునరావాస కేంద్రం నుండి గ్రామం లోనికి వచ్చి తమ ఇండ్లను శుభ్రపరుచుకునే పనిలో నిమగ్నమై ఉండగా మరలా కురుస్తున్న వర్షాలకు గ్రామంలో చుట్టూ వాగు నీరు చేరడంతో ఇప్పుండులు పడుతున్నారు. గోదావరి వరదలు మిగిల్చిన బురద పోకముందే మరలా వర్షాలు కురుస్తుండడంతో ఆ ప్రాంత ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారు. ప్రభుత్వం తమ గ్రామస్తులకు ఎత్తైన సురక్షిత ప్రాంతంలో పునరావాసం కోసం ఇండ్లు నిర్మిస్తే తక్షణమే ఈ గ్రామం ఖాళీ వెళ్తామని అధికారులను వేడుకుంటున్నారు.

# 1000 మంది వరద బాధితులకు రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో వితరణ

*బూర్గంపహాడ్, ప్రభాతవార్త :*



బూర్గంపహాడ్ మండలం నాగినేనిప్రోలు గ్రామంలోని వరద బాధితులకు గుంటూరు పట్టణంలోని 4 రోటరీ క్లబ్‌ల వారు ఒక్కో కిట్టు బ్యాగులో రూ.1200ల విలువ గల దుప్పట్లు, లుంగీలు, చీరలు, టవల్స్ బ్యాగులలో పెట్టి 1000 మంది వరద బాధితులకు అందజేశారు. తెలంగాణ రాష్ట్ర గుంటూరు ప్రకాశం జిల్లాల రోటరి ఇంటర్నేషనల్ జిల్లా గవర్నర్ ఎలెక్ట్ డా.బూసిరెడ్డి శంకర్‌రెడ్డి చేతులమీదుగా పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా బూసిరెడ్డి శంకర్‌రెడ్డి మాట్లాడుతూ .. భద్రాచలం, బూర్గంపహాడ్ మండలాలలోని పలు గ్రామాలు ప్రజలు చాలా తీవ్రంగా నష్టపోయారని జిల్లా గవర్నర్ రాజశేఖర్‌రెడ్డికి రెండు రాష్ట్రాలల్లోని రోటరీ క్లబ్ ప్రతినిధులకు తాను చేసిన అభ్యర్థన మేరకు స్పందించి వివిధ క్లబ్‌ల సహకారం అందించేందుకు సమాయత్తం అయ్యారని, అందులో భాగంగానే ఆంధ్ర ప్రాంత రోటరీ ఇంటర్నేషనల్ చైర్మన్ పి.వి సత్యనారాయణ ఆధ్వర్యంలో రోటరీ క్లబ్ ఆఫ్ గుంటూరు, రోటరీ క్లబ్ ఆఫ్ గుంటూరు సెంటెన్నియల్, రోటరీ క్లబ్ ఆఫ్ గుంటూరు వికాస్, రోటరీ క్లబ్ ఆఫ్ అచీవర్స్ క్లబ్‌ల సహకారంతో ఈ కార్యక్రమం చేపట్టడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గుంటూరు పట్టణంలోని 4 రోటరీ క్లబ్‌ల అధ్యక్షులు, సభ్యులు షేక్ కాలేషావలి, కే.వి.భాస్కరరావు, గాలి సుబ్బారావు, నల్లూరి సాంబశివరావు, వంశీమోహన్, మదమంచి నర్సింహారావు, కొత్త అరుణ్‌కుమార్, యశ్వంత్ తదితర సభ్యులతో పాటుగా భద్రాచలం రివర్సైడ్ క్లబ్ అధ్యక్షులు హనుమంతరావు, గంజి సంపత్, భద్రాచలం క్లబ్ అధ్యక్షులు వసంతరావు తదితరులు పాల్గొన్నారు.

# వజ్రోత్సవ కార్యాచరణ ప్రణాళిక ఏర్పాటు

*చర్ల, ప్రభాతవార్త :*



చర్ల రైతు వేదిక నందు 75వ స్వాతంత్ర దినోత్సవం(వజ్రోత్సవ వేడుకలు) కార్యాచరణ ప్రణాళికపై సన్నాహక సమావేశం మండల తహసిల్దార్ భరణి బాబు అధ్యక్షతన ఆదివారం నిర్వహించారు. ఈ నెల 8వ తేదీ నుండి 22వ తేదీ వరకు రోజు కార్యక్రమ ప్రణాళిక చేయడం జరిగింది. గ్రామ కమిటీలు ఏర్పాటు, బాధ్యతలను కేటాయించడం జరిగినది. ఈ సమావేశంలో వైద్యాధికారి డా.శ్రీధర్, వ్యవసాయ అధికారి శివ రామ్ ప్రసాద్, చర్ల సర్పంచ్ కాపుల కృష్ణార్జున రావు, చర్ల గ్రామ పంచాయతీ కార్యదర్శి కృష్ణ, డి.పి.యం.ఓ సత్యనారాయణ, గ్రామ పంచాయితీ కార్యదర్శులు, వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.




# క్విట్ ఇండియా ఉద్యమ స్పూర్తితో భట్టి పాదయాత్ర

## - 9న మొదలవ్వనున్న పాదయాత్ర-75కిలో మీటర్ల మేరకు కొనసాగనున్న యాత్ర

***బోనకల్, ఆగస్టు 7, ప్రభాతవార్త :***

క్విట్ ఇండియా ఉద్యమం ప్రారంబభమై 75 సంవత్సరాలు అవుతున్న తరుణంలో ఈ నెల 9వతేదీ నుంచి మధిర శాసన సభ్యులు సీఎల్పీ నాయకులు మల్లు భట్టి విక్రమార్క అదే రోజు జిల్లాలో తలపెట్టిన 75కిలో మీటర్లు పాదయాత్రపై స్దానిక మండల పరిధిలోని కలకోట గ్రామంలో డీసీసీ కార్యదర్శి పైడిపల్లి కిషోర్‌కుమార్ నివాసం వద్ద మండల కాంగ్రెస్ అద్యక్షుడు గాలి దుర్గారావు అద్యక్షతన ఏర్పాటు ఏసిన సన్నాహక సమావేశంలో పాదయాత్ర పై చర్చించటం జరిగింది. ఈ పాదయాత్ర ఖమ్మం జిల్లాలోని కూసుమంచి మొదలై ఖమ్మం రూరల్, ఖమ్మం, వైరా, తల్లాడ,కల్లూరు మీదుగా పెనుబల్లి వరకు మొత్తం 75కిలో మీటర్లు మేరకు కొనసాగుతుందని స్పష్టం చేశారు. ఈ పాదయాత్రను ఉద్దేశించి మండల కాంగ్రెస్ అద్యక్షుడు గాలి దుర్గారావు మాట్లాడుతూ.. స్వరాజ్య సముపార్జన కోసం ప్రారంభమైన క్విట్ ఇండియా ఉద్యమ లక్ష్యం అనతికాలంలోనే నెరవేర్చినప్పటికి స్వేచ్చా భారత మిషన్‌లో మనంవిజయం సాధించామా....?అనే విషయాన్ని ఒక్కసారిఆలోచించుకోవాలని దుర్గారావు పేర్కొన్నారు. అందు కోసమే ప్రజాస్వామ్యం చచ్చిపోతున్న తరుణంలో తిరిగి



బ్రతికించుకునేందుకు క్విట్ ఇండియా ఉద్యమ స్పూర్తితో భట్టి విక్రమార్క పాదయాత్ర కొనసాగుతుందని ఆయన అన్నారు. భారత దేశం ఆధునిక చరిత్రలో ఆగస్టు నెలకు ప్రత్యేకమైన స్దానం ఉంది. శాంతిదూత అయిన మహాత్యాగాంధీ అహింస ద్వారానే స్వరాజ్య సముపార్జన సాధ్యమౌతుందని త్రికరణశుద్ధిగా నమ్మి ఆచరణలో చూపి స్వరాజ్య పోరాటానికి నైతిక బలంతో పాటు ప్రజాబలాన్ని కూడగట్టి 1915లో దక్షిణాఫ్రికా నుంచి భారత దేశానికి తిరిగి వచ్చినప్పటి నుంచి ఆయన ఇదే బాటలో ముందుకు సాగారన్నారు. సహాయ నిరాకరణ, శాసనోల్లంఘన మార్గాలను ప్రచారం చేయడం ద్వారా మహాత్ముడు దేశాన్ని ముందుకు నడిపారని ఆయన అన్నారు. మండలంలోని ప్రతి గ్రామం నుంచి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలందరూ అధిక సంఖ్యలో పాల్గొని విక్రమార్క అడుగులో అడుగు వేస్తూ చివరి వరకు పాల్గొని విజయవంతంచేయాలని పిలుపునిచ్చారు. అనంతరం డీసీసీ కార్యదర్శి పైడిపల్లి కిషోర్‌కుమార్ మాట్లాడుతూ.... శాంతియువత మార్గంలోని గొప్పదనాన్ని తెలియజేస్తూ గాంధీజీ చెప్పిన ప్రతి మాట, మంత్రమై యావత్ దేశాన్ని ఉత్తేజితం చేసిందని, ఆగస్టు 8, 1942న ముంబైలోని గోవాలియా ట్యాంక్ మైదానం నుంచి చేసిన క్విట్ ఇండియా ప్రసంగంలో దేశస్వేచ్చ కోసంమహాత్ముడు పలికినాడు ఆర్ డై అనే నినాదాన్నిచ్చి ముందుకు నడిచారని, ప్రస్తుతం భట్టి విక్రమార్క పాదయాత్రలో తెరాస ప్రభుత్వం నిరంకుశ పాలనకు చరమగీతం పాడేందుకు సమరశంఖం పూరించి ఈ నెల 9వ తేదీ నుంచి మొదలయ్యే పాదయాత్రలో ప్రజలు,కార్యకర్తలు ఆయన వెంట కలిసి నడిచి పాదయాత్రను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు కర్నాటి రామకోటేశ్వరరావు, మండల కాంగ్రెస్ కిసాన్ సెల్ మండల అద్యక్షుడు మారుపల్లి ప్రేమ్‌కుమార్, యువజన కాంగ్రెస్ మండల అద్యక్షుడు భూక్యా భద్రునాయక్, బ్రహ్మణపల్లి గ్రామ శాఖ అద్యక్షుడు గంగాభవాని, రాఘవరావు, అచ్చయ్య, కలకోట గ్రామ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అట్టహాసంగా శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ జెండాపండుగ వేడుకలు

***బోనకల్, ఆగస్టు 7, ప్రభాతవార్త :***

మండల కేంద్రంలోని స్దానిక గిరిజన తండాలో సేవాలాల్ జెండా పండుగను జెండా కమిటీ, సేవాలాల్ మహారాజ్ సమితి ఆద్వ ర్యంలో అట్టహాసంగా ఆదివారం నిర్వహించారు. ముందుగా గ్రామ దేవత, బంజారుల ఆరాద్య తల్లి అయిన శ్రీ మేరమ్మ యాడినికొలుస్తూ గిరిజన సాంప్రదాయ పద్దతులలో పూజా కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం గిరిజనుల ఆరాద్య దైవమైన సేవాలాల్ మహారాజ్‌ను దూపదీపనైవేద్య కార్యక్రమాలతో పూజాకార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్బంగా విలేకరుల ప్రకటనలో యువనేత బీపీ నాయక్ మాట్లాడుతూ... సేవాలాల్ మహారాజ్ జెండా పండుగ గరిఇజనుల ఐక్యతకు చిహ్నామని, గిరిజన సాంప్రదాయాల స్పూర్తిని కొనసాగిస్తూ బావితరాలకు గిరిజన ఆచారాలను, సాంప్రదాయలను, విలువలను అందజేయడమే ఈ పండుగ యొకనక ముఖనయ లక్ష్యమని ఈ సందర్బంగాప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని రైతులు, వ్యాపార్తులు కులవృత్తి వ్యాపారస్తులు కార్మికులు,కర్షకులు మిగతా రంగాల వారు వారి వారి రంగాలలో అభ్యున్నతి సాధించాలని మేరమ్మ యాడికి పూజలు నిర్వహించామన్నారు. ఈ కార్యక్రమంలో గిరిజన కుల పెద్దలు,గ్రామ సర్పంచ్ భూక్యా సైదానాయక్, మాజీ జడ్పీటీసీ బానోత్ కొండ, ప్రముఖ ఎన్‌ఆర్‌ఐ బీజేపీ యువనేత బీపీ నాయక్, బీజేపీ జిల్లా ఉపాద్యక్షుడు గుగులోత్ నాగేశ్వరరావు, మండల కాంగ్రెస్ నాయకులు భూక్యా బాలకృష్ణ, బానోత్ శ్రీను, ఠాగూర్,చందు, కుమార్‌సింగ్, కుల ప్రముఖులు భూక్యా కృష్ణ, బాదావత్ సైదులు తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ

***బోనకల్, ఆగస్టు 7, ప్రభాతవార్త :***

అనారోగ్యంతో బాధపడుతూ వివిధ ఆస్పత్రులలో చికిత్స పొందిన బ్రహ్మణపల్లి, కలకోట గ్రామాలకు చెందిన సభ్యులకు మధిర శాసన సభ్యులు సీఎల్పీ నాయకులు మల్లు భట్టి విక్రమార్క చొరవతో సీఎం సహాయ నిధి ద్వారా మంజూరైన రూ. 1,29,500లు చెక్కులను బాదజత కుటుంబ సభ్యులకు ఆదివారం మండల కాంగ్రెస్ అద్యక్షుడు గాలి దుర్గారావు, డీసీసీ కార్యదర్శిపైడిపల్లి కిషోర్‌కుమార్ ఆద్వర్యంలో 7మంది లబ్దిదారులకు చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమలో మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు కర్నాటి రామకోటేశ్వరరావు, మండల కాంగ్రెస్ కిసాన్‌సెల్ అద్యక్షుడు నల్లమోతు సత్యనారాయణ,ఎస్సీ సెల్ మండల



అద్యక్షుడు మారుపల్లి ప్రేమ్‌కుమార్, యువజన కాంగ్రెస్ మండల అద్యక్షుడు భూక్యా భద్రునాయక్, బ్రహ్మణపల్లి గ్రామ శాఖ అద్యక్షుడు గంగాభవాని, రాఘవరావు, అచ్చయ్య, కలకోట గ్రామ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# దళిత బంధు యూనిట్లను సద్వినియోగం చేసుకోవాలి

***చింతకాని,ఆగస్టు 7, ప్రభాతవార్త :***

దళిత బంధు లబ్దిదారులు యూనిట్లను సద్వినియోగం చేసుకొనిఆర్దికంగా అభివృద్ది చెందాలని జిల్లా పరిషత్ సీఈవో వింజం అప్పారావు ఆదివారం తెలిపారు. మండల పరిధిలోని తిరుమలపురం గ్రామంలో దళజత బంధు పథకంలో భాగంగా లబ్దిదారులు ఐతం మహాలక్ష్మి కిరాణం షాపును ఆయన ప్రారంభించారు. ఈ సందర్బంగా సీఈవో అప్పారావు మాట్లాడుతూ..... మండలంలో ఉన్న ప్రతి దళిత బందు లబ్దిదారులు యూనిట్లను త్వరితగతిన పూర్తి చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో తెల్లూరిశ్రీనివాసరావు,



సర్పంచ్ బండి రమాదేవి, పంచాయితీ కార్యదర్శి మరీదు రాధిక, గ్రామస్తులు బండి రామారావు, గోగుల నర్సింహారావు, బల్లి చిన్నవీరయ్య, రమేష్, రాజేష్, రామకృష్ణ, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.



# వైద్య శిబిరం విజయవంతం



***ఎర్రుపాలెం,ఆగస్టు 7, ప్రభాతవార్త :***

మండల పరిధిలోని మొలుగుమాడు గ్రామంలో ఆదివారం వెల్లంకి సత్యం జ్ఞాపకార్ధంగా నిర్వహించిన వైద్య శిబిరం విజయవంతమైంది. సంగారెడ్డికి చెందిన జ్యోతి నర్సింగ్ హోమ్ వైద్యులు వెల్లంకి కన్నజి ఆద్వర్యంలో ఈ ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. 250మందికి పైగారక్త పరీక్షలు నిర్వహించి, చిన్న పిల్లలు వ్యాధులకు బీపీ, షుగర్,గ్యాస్,ఆర్దోగైనిక్ మొదలైన వ్యాధులకు మందులు ఉచితంగా ఇవ్వటంజరిగింది. ఈ శిబిరంలో వైద్యులు మనోరమ (డీజీవో),మోదుగు వెంకటేశ్వర్లు (ఆర్దో), వెంకట్ కన్నాజీ (పీడీయాట్రిక్స్), వడ్లకుంట భాస్కర్‌రావు (ఎండి), మరియకుమార్ (ఎండి ప్రొపెసర్), వెల్లంకి భారతి (ఎండి లండన్), వెల్లంకి నాగమాధవి (ఎండి),మధిర కు చెందిననిహాల్ డయాగ్నోస్టిక్స్ సెంటర్ అరిగెల శ్రీనివాస్ సేవలు అందించారు.

# బీపీ షుగర్ క్యాంప్ విజయవంతం



***బోనకల్, ఆగస్టు 7, ప్రభాతవార్త :***

బీపీ, షుగర్ పేషెంట్లు ప్రత్యేక మెగా క్యాంపును సద్వినియోగించుకోవాలని ఎంపీవో ఏనుగు సురేష్‌బాబు, ఆర్‌ఎంపీడబ్ల్యుఏ టీఎస్ జిల్లా అద్యక్షులు బొమ్మినేని కొండలరావులు ఆదివారంకోరారు. బత్తినేనిచారిట్రబుల్ ట్రస్ట్ సౌజన్యంతో ,సీపీఐసీనియర్ నాయకఉలు తూము ప్రకాష్‌రావు జ్ఞాపకార్ధం మేఘశ్రీ హాస్పటల్ నందు నిర్వహించే బీపీ, షుగర్ ప్రత్యేక మెగా క్యాంపు బీపీ, షుగర్ పేషంట్లకు ఆదివారం విజయ వంతంగా ముగిసింది. ఈ ప్రత్యేక క్యాంప్‌లో రూ. 100కే నెలకు సరిపడ బీపీ, షుగర్ మందులు అందజేస్తున్న బత్తినేనిఛారిట్రబుల్ ట్రస్ట్ సేవలు అభినందనీయమన్నారు. ఈ ప్రత్యేక క్యాంపు మండల ప్రజలకు ఎంతగానో ఉపయోగకరమన్నారు. బీపీ,షుగర్ వ్యాధులతో బాధపడుతున్న వారు వైద్య కోసం ఖమ్మం ఇతరత్రా పట్టణాలకు వెళ్ళివైద్యం చేయించుకోవాల్సిన అవసరం ఉండదన్నారు. వీరికి సమయంతో పాటు నెలకు రూ. వెయ్యి నుండి 2వేలు వరకు ఖర్చు తప్పుతుందన్నారు. మండల ప్రజలు ఈ క్యాంప్‌ను బీపీ, షుగర్ పేషెంట్లు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నాయకులు పాసంగులపాటి కోటేశ్వరరావు, ౦ ఏనుగు సుమన్‌బాబు, క్యాంప్ నిర్వహకులు ఆకెన పవన్, సాధనపల్లి ఆమర్నాద్, సహాయకులు యంగల గిరి, భవాని పాల్గొన్నారు.

## ఎమ్మార్పీఎస్ పోరాట ఫలితమే ఆరోగ్యశ్రీ పథకం

***చింతకాని, ఆగస్టు 7, ప్రభాతవార్త :***

ఎమ్మార్పీఎస్ పోరాట ఫలితమే ఆరోగ్యశ్రీ పథకం అమలు చేయడం జరిగిందని ఎమ్మార్పీఎస్ జిల్లా ఇన్‌చార్జీ బచ్చలకూర వెంకటేశ్వర్లు తెలిపారు. రిలే నిరాహార దీక్షలో ఆదివారం ఇక్కడ పాల్గొన్నారు. తెలుగు రాష్ట్రాల్లో ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి ద్వారా అనేక గొప్ప మానవత పథకాలను సమాజానికి తేవడం జరిగిందన్నారు. ఎమ్మార్పీఎస్ వ్యవస్దాపకులు మందకృష్ణ మాదిగ ఆనాడు ఉద్యమించుకఉంటే ఎన్నో పథకాలు గాల్లో కలిసి ఉండేవే అని ఆయన అన్నారు. అనంతరం ఆరోగ్యశ్రీ దినోత్సవాన్ని మండలంలో ఘనంగా జరుపుకున్నారు. ఈ క్రమంలో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బొర్రా బిక్షపతి, కట్ట వెంకటేశ్వర్లు, చాట్ల రమేష్, గంధం జగ్జీవన్‌రావ్, చిర్ర ఉపేందర్, తుడుం వెంకటేశ్వర్లు, నరేష్, చాట్ల కోటేశ్వరరావు, సంజీవరావు పాల్గొన్నారు.




# హవ్వా... ఏంటీ ఈ దారుణం...

**- జాతీయ జెండాకు ఘోర అవమానం**

**- సర్పంచ్ వైఖరిపై మండిపడుతున్న జనం**

లక్ష్మీదేవిపల్లి, ఆగస్టు 7 - ప్రభాతవార్త:

జాతీయ జెండాను గుండెలకు హత్తుకోవాలి... మన దేశ సమైక్యతను చాటిచెప్పేది... మన జీవన శైలిని ఇతర దేశాలకు చాటి చెప్పేది... మనం సగర్వంగా తలెత్తుకొని





సెల్యూట్ చేసే జాతీయ జెండాకు ఘోర అవమానం జరిగింది... జాతీయజెండాను మొక్కకపోయినా, సెల్యూట్ చేయకపోయినా పర్వా లేదు కానీ... ఇలా దారుణంగా అవమానించేలా పనులు చేయకూడదని పలువురు ఆరోపిస్తున్నారు. జాతీయ సమైక్యతను ప్రతీ ఒక్కరిలో పెంపొందించేందుకు జిల్లా అధికారులు ఎంతో తాపత్రేయ పడుతున్నారు. స్వాతంత్ర వజ్రోత్సవ వేడుకల సమయంలో అందరూ జాతీయ జెండాని ఇంటిపై ఎగురవేసి జాతీయతను చాటాలని దేశం మొత్తం ఎదురుచూస్తుంది... ఈ సమయంలో ప్రజల చేత ఎన్నుకోబడిన మండలంలోని శేషగిరినగర్ సర్పంచ్ దగ్గరుండి మరీ తమ ఫంక్షన్ కోసం మేకను కోసి జెండా దిమ్మెకు ఉన్న పోల్‌కు మేకను వేలాడదీసి కోస్తున్నారు. దాని తోలు వలిచి ముక్కలుగా చేస్తున్న దృశ్యం చూస్తుంటే శేషగిరినగర్ సర్పంచ్‌కు జాతీయ జెండాపై ఏ మాత్రం గౌరవం ఉందో ఇట్టే అర్ధమవుతుంది. ఇటువంటి వారు ప్రజా ప్రతినిధులుగా ఉంటే జిల్లా ఉన్నతాధికారులు చూస్తూ ఊరుకోవాల్సిందేనా... అంటూ ముక్కున వేలేసుకుంటున్నారు.

## ఐలు జిల్లా కన్వీనింగ్ కమిటీ కన్వీనర్‌గా రమేష్‌కుమార్ మక్కడ్

కొత్తగూడెం లీగల్, ఆగస్టు 7 - ప్రభాతవార్త:



ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ (ఐలు) ఉమ్మడి జిల్లా కమిటీ సమావేశం ఆదివారం జిల్లా అధ్యక్షుడు జలసూత్రం శివరాంప్రసాద్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో ఉమ్మడి జిల్లా కమిటీని విభజించారు. జిల్లా నూతన కోర్టు ఏర్పాటు అయిన సందర్భంగా జిల్లా నూతన కన్వీనింగ్ కమిటీని ఏర్పాటు చేయడం జరిగింది. కన్వీనర్‌గా న్యాయవాది రమేష్‌కుమార్ మక్కడ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సభ్యులుగా జలసూత్రం శివరాంప్రసాద్, కిలారు పురుషోత్తం, గడిదేశి కాంతయ్య, రావిలాల రామారావు, మహ్మద్ సాధిక్‌పాషా, ఎంపీ ప్రసాద్, వసంత్, పాయం రవివర్మ, చైతన్య, బండారు అరుణ్‌చంద్, కిషన్, సుడిగాలి వెంకటనర్సయ్యలను ఎన్నుకున్నారు.

## జూనియర్ సివిల్ జడ్జి పరీక్ష పేపరు విడుదల

కొత్తగూడెం లీగల్, ఆగస్టు 7 - ప్రభాతవార్త:



జిల్లా కేంద్రంలోని కొత్తగూడెం క్లబ్‌లో ఆదివారం నిర్వహించిన జూనియర్ సివిల్ జడ్జి పరీక్ష పేపరును న్యాయమూర్తి ప్రభాకర్‌రావు విడుదల చేశారు. ఇటువంటి పరీక్షలు అభ్యర్థులకు ఎంతగానో ఉపయోగపడతాయని, భవిష్యత్తులో మెయిన్ పరీక్షలు ఉత్తీర్ణులు కావాలని ఆశించారు. కొత్తగూడెం పబ్లిక్ ప్రాసిక్యూటర్ పోసాని రాధాకృష్ణమూర్తి మాట్లాడుతూ... ఇటువంటి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బార్ ఉపాధ్యక్షుడు శరత్ శాహమీర్, బాగా మాధవరావు, కన్నెగంటి శ్రీధర్, ముకుంద రాజు, శెట్టపల్లి వెంకట రామారావు, నల్లమల ప్రతిభ, మారపాక రమేష్, పాండురంగా విటల్, పాకా రామకృష్ణ, ఉమ, నందా, గురుమూర్తిలు పాల్గొన్నారు.

## ఘనంగా దుర్గాదేవి విగ్రహ ప్రతిష్ట

లక్ష్మీదేవిపల్లి, ఆగస్టు 7 - ప్రభాతవార్త:



మండలంలోని పడిగగుంపు గ్రామంలో సింగరేని ఆద్వర్యంలో ఆదివారం దుర్గాదేవి అమ్మవారి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం శాస్త్రోక్తంగా వేద మంత్రోచ్చారణలతో జరిగింది. కొత్తగూడెం ఏరియాజీఎం నరసింహారావు, టీబీజీకేఎస్ ఏరియా ఉపాధ్యక్షుడు ఎండీ రజాక్‌లు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. అమ్మవారి దయవల్ల గ్రామస్తులంతా ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అధికారులు రమేష్, మధుకర్, సర్పంచ్ పడిగ ప్రశాంత్, వేదపండితులు గోపుకుమార్, కోళ్ల రమేష్, గణేష్, లింగమూర్తి, వసంతరావు, శంకర్, రమాదేవి, క్రాంతి, ఈశ్వర్, కవిరాజు, రెహమాన్‌లు పాల్గొన్నారు.

## సమాజ మార్పులో విద్యావంతుల పాత్రే కీలకం

కొత్తగూడెం టౌన్, ఆగస్టు 7 - ప్రభాతవార్త:



సమాజ మార్పులో విద్యావంతుల పాత్రే కీలకమని, బహుజన విద్యావంతుల వేదిక రాష్ట్ర చీఫ్ కన్వీనర్ కొలికపోగు రామకృష్ణ అన్నారు. ఆదివారం హెడ్డాఫీస్ ఎదురుగా ఉన్న సింగరేని ఎస్సీ,ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. నేడు అన్ని వర్గాల ప్రజలు అనుభవిస్తున్న అనేక హక్కులు పూలే, అంబేద్కరన లాంటి ఎందరో మహనీయులు తమ విజ్ఞానాన్ని, తమ జీవిత సర్వస్వం త్యాగం చేసి సాధించారని, వారి త్యాగాల ఫలాలను అనుభవిస్తున్న సామాజిక వర్గాలు నేడు ఆ మహనీయుల బాటలో వారి ఆశయాల సాధన మార్గంలో పయనించే విధంగా చైతన్యం చేసేందుకు బహుజన విద్యావంతుల వేదిక సన్నద్ధం కావాలన్నారు. ఈసమావేశంలో రిటైర్డ్ ఎంపీడీవో అలవాల గౌర రాజు, ఉమ్మడి జిల్లా సలహాదారు మేకతొట్టి పుల్లయ్య, ఇరుకు బాబురావు, మారపాక రమేష్, సిద్దెల రవి, అలవాల రవి, కేవీ రమణ, ముద్దా పిచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల అపూర్వ కలయిక

చుంచుపల్లి, ఆగస్టు 7 - ప్రభాతవార్త:

పూర్వ విద్యార్థుల అపూర్వ కలయిక, మధు జ్ఞాపకాలతో ఆనందపరవశం నిండింది. ఆదివారం రుద్రంపూర్ జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో 1993-94 విద్యా సంవత్సరంలో పదో తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థులు రుద్రంపూర్ ఉన్నత పాఠశాలలో ఒకేచోటకు చేరారు. పాఠశాల వేదికగా ఆనాడు చదివిన పూర్వ విద్యార్థులంతా కలిసి సందడి చేసుకున్నారు. ఆత్మీయతను పంచుకున్నారు. ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకుంటూ బాగోగులు తెలుసుకున్నారు. చదువుకున్న రోజుల్లో జ్ఞాపకాలు నెమరువేసుకుంటూ ఆనందంగా గడిపారు. అందరూ కలిసి విందు భోజనాలు ఆరగించారు. గ్రూప్ ఫోటోలు దిగి కొంగొత్త జ్ఞాపకాలు పదిలం చేసుకున్నారు. ఆ సమయంలో చదువుచెప్పిన పీఈటీ సురేష్, సైన్స్ బోధించిన రమాదేవి ఉపాధ్యాయులను సన్మానించుకున్నారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు చిట్టి సంపత్ కుమార్, రామకృష్ణ, భాస్కర్, రాజారాం, సుభాని, శ్రీను, హేమలత, సంధ్యారాణి, విజయలక్ష్మి, సరస్వతి, స్వరూప, స్వర్ణలత ఉన్నారు.



## తరగతులు నిర్వహించాలని విద్యార్థుల ఆందోళన

సుజాతనగర్, ఆగస్టు 7 - ప్రభాతవార్త:



మండలంలోని గరీబ్‌పేట పంచాయతీలో ఉన్న ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో గత రెండు నెలలుగా గణితం టీచర్ లేకపోవడంతో తమకు తరగతులు నిర్వహించడం లేదంటూ 9, 10 తరగతుల విద్యార్థులు ఆందోళన చేపట్టారు. ఉన్న టీచర్ కూడా రిటైర్డ్ కావడంతో సైన్స్ టీచర్ గణితం చెప్తుంటే తమకేమీ అర్థం కావడం లేదని విద్యార్థులు ఆరోపిస్తూ కలెక్టరేట్‌కు కాలినడకన బయల్దేరారు. దీంతో ఎస్ఎంసీ చైర్మన్ లింగమల్లు, గంగుల తిరుపతిలు విద్యార్థులకు నచ్చజెప్పి సముదాయించారు. తమ పాఠశాలకు పూర్తిగా టీచర్లు రావాలని, ఎవరొచ్చినా డిప్యుటేషన్‌పై వచ్చి మళ్లీ వెళ్లిపోతు న్నారని, తమకు తరగతులు నిర్వహించడం లేదని, తమ పిల్లలను ఇంకా సర్కార్ బడులకు ఎలా పంపించాలంటూ తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## నేరడను ఆదర్శవంతంగా తీర్చిదిద్దాలి

**అందుకు యువత ముందుకు రావాలి**

**చీర్ల పంపిణీలో పులిపాటి ఫౌండేషన్ అధ్యక్షులు వెంకయ్య**

చింతకాని ప్రభాతవార్త:



నేరడ గ్రామాన్ని మండలం లోనే ఆదర్శవంత గ్రామంగా తీర్చిదిద్దాలని పులిపాటి ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు పులిపాటి వెంకయ్య అన్నారు. ఆదివారం గ్రామంలో నిరుపేద కుటుంబాలకు కులమతాలకతీతంగా చీరలు, లుంగీలు, కండువాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తాను పుట్టి పేరిగిన గ్రామాన్ని ఆదర్శవంతంగా చూడటమే తన లక్ష్యమని అన్నారు. యువత తలుచుకుంటే ఎదైనా సాధ్యపడుతుందని ప్రతి ఒక్కరికీ దృడమైన సంకల్పం ఉంటే దేనినైనా సాధించవచ్చని అన్నారు.గ్రామాభివృద్ధికి తాను ఎక్కడున్నా ఎప్పుడైన తన వంతు సహాయసాకారాలు అందిస్తానని అన్నారు. గ్రామపెద్దలు మేడ నర్సయ్య, ఆలిస్యం నాగేశ్వర్‌రావు, మంకెన నాగేశ్వర్‌రావు,పెద్ద వెంకయ్య, చిన్నవెంకయ్య, పులిపాటి ఫౌండేష్ సభ్యులు పులిపాటి కమలమ్మ, వీరభద్రం, లక్ష్మయ్య, లక్ష్మీపతి, నాగరాజు, శేషగిరి, తదితరులు పాల్గొన్నారు.



# ఆలస్యమైతే ఇంటికే...

<u>కొత్తగూడెం క్రైం, ఆగస్టు 7 - ప్రభాతవార్త:</u>

పోలీస్‌శాఖలో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేసేందుకు ప్రభుత్వం గతంలో నోటిపికేషన్‌ను విడుదల చేసింది. ఈ నేపద్యంలో ఆదివారం నాడు ఎస్సై ప్రిలిమినరీ రాత పరీక్షను నిర్వహించింది. జిల్లాలో మొత్తం 21 కేంద్రాలను ఏర్పాటు చేయగా అభ్యర్థులకు ఇబ్బందులు కలగకుండా ఉండేందుకు అన్ని ఏర్పాట్లు చేశారు. నిమిషం నిబంధన అమలు చేయడంతో ఆలస్యంగా వచ్చిన అభ్యర్థులు ఇంటిదారి పట్టాల్సి వచ్చింది. వరంగల్ నుంచి వచ్చిన అభ్యర్థి ఆలస్యం కావడంతో పరీక్షా కేంద్రంలోకి పోలీసులు అనుమతించలేదు. అదే విధంగా వీఎంబంజర గ్రామానికి చెందిన అభ్యర్థి కృష్ణ కూడా పరీక్షా కేంద్రానికి ఆలస్యంగా రావడంతో పోలీసులు గేటు వద్దనే ఉంచి వెనక్కి పంపించేశారు.







## అమ్మవారిని దర్శించుకున్న భక్తులు

<u>పాల్వంచ, ఆగస్టు 7 - ప్రభాతవార్త:</u>



అమ్మవారిని దర్శించుకొని మొక్కులు చెల్లించుకుంటున్న భక్తులు

మండలంలోని కేశవాపురం - జగన్నాథపురం గ్రామంలో వెలిసిన కనకదుర్గ దేవస్థానం శ్రీశ్రీశ్రీ పెద్దమ్మతల్లి అమ్మవారిని భక్తులు ఆదివారం దర్శించుకున్నారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయ ప్రాంగణం అంతా భక్తులతో కిటకిటలాడింది. తమను చల్లంగా చూడాలని వేడుకుంటూ బోనాలు సమర్పించారు. అన్నప్రాశనలు, వాహన పూజలు, తలనీలాలు, అమ్మవారికి ఒడిబియ్యం, చీరెలు, కనుములు తదితర వాటిని చెల్లించుకొని అమ్మవారిని దర్శించుకొని తీర్థప్రసా దాలను స్వీకరించారు. ఆలయ ఈవో సులోచన, ధర్మకర్తల మండలి సభ్యు లు సందుపట్ల శ్రీనివాస్‌రెడ్డి, మాలోత్ సువాలి, భక్తులకు అవసరమైన ఏర్పాట్లు చేశారు.

## ఆలయ నిర్మాణానికి రూ.20 వేలు అందజేసిన ఎడవల్లి

<u>చుంచుపల్లి, ఆగస్టు 7 - ప్రభాతవార్త:</u>



మండలంలోని ధన్‌బాద్ పంచాయతీలో ఉన్న పంచముఖ ఆంజనేయ స్వామి నూతన ఆలయ నిర్మాణం కోసం టీపీసీసీ మెంబర్ ఎడవల్లి కృష్ణ రూ.20 వేలు విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా ఆదివారం నాడు స్వామివారిని దర్శించుకొని పూజలు చేశారు. మండల అధ్యక్షుడు ఆంతోటి పాల్, మాజీ కౌన్సిలర్ గిన్నారపు రాజేష్, కొప్పుల రమేష్, సునీల్, కుమారస్వామి, రాములు, ఒదయ్య, సారయ్య, సురేష్, రాజేశ్వరరావు, బాచి, రాజయ్య, శంకర్, ప్రభాకర్, లక్ష్మీ నారాయణలు పాల్గొన్నారు.

## వివాహ వేడుకలో పాల్గొన్న మాలమహానాడు

<u>కొత్తగూడెం టౌన్, ఆగస్టు 7 - ప్రభాతవార్త:</u>

జిల్లాకేంద్రంలోని బస్టాండ్ సెంటర్‌లో ఉన్న పీఆర్ ఫంక్షన్ హాల్‌లో ఆదివారం నక్కెడపు వారి పెళ్లి వేడుక జరిగింది. ఈ వివాహ వేడుకలో మాలమమానాడు జిల్లా అధ్యక్షుడు కూరపాటి రవీందర్ పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో దళిత సంఘాల నాయకులు కనుకుంట్ల శ్రీనివాస్, కృష్ణ పీకే, పోస్టాఫీస్ కిరణ్, మహేష్, చింటూ పాల్గొన్నారు.



## కలెక్టరేట్‌లో 7వ జాతీయ చేనేత దినోత్సవం

<u>కొత్తగూడెం, ఆగస్టు 7 - ప్రభాతవార్త:</u>



చేనేత కార్మికులను గౌరవించడానికి, దేశం యొక్క సామాజిక అభివృద్ధిలో చేనేత పరిశ్రమ ప్రాముఖ్యత గురించి అవగాహన కల్పించడానికి జాతీయ చేనేత దినోత్సవాన్ని నిర్వహించడం జరుగుతుందని అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు అన్నారు. జాతీయ చేనేత దినోత్సవాన్ని కలెక్టరేట్‌లో ఆదివారం నిర్వహించారు. ప్రతీ సంవత్సరం ఆగస్టు 7వ తేదీన చేనేత దినోత్సవం నిర్వహిస్తూ చేనేత వల్ల కలిగే ప్రయోజనాల గురించి అవగాహన కల్పిస్తున్నట్లు చెప్పారు. ప్రతీ ఒక్కరూ చేనేత ఉత్పత్తులు కొనుగోలు చేసేలా ప్రోత్సహించాలని చెప్పారు. ఈ జాతీయ చేనేత రోజున కార్మికులకు మద్దతు ఇవ్వాలన్నారు. భారతీయ చేనేత వస్త్రాలు కళానైపుణ్యానికి సాంస్కృతిక, వారసత్వసంపదకు ప్రతీకలని అన్నారు. ఈ సందర్భంగా పద్మశాలీ సంఘం నాయకులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో డీపీఆర్‌వో శ్రీనివాసరావు, తహసీల్దార్ రామకృష్ణ, పద్మశాలీ సంఘం నాయకులు కుడిక్యాల సమ్మయ్య, బిర్రు నరసింహారావు, మిర్యాల అప్పారావు, మురహరి, రాజేష్, కస్తూరి, సుధాకర్, పతంగి రామకృష్ణలు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబానికి బియ్యం పంపిణీ

<u>చంద్రుగొండ, ఆగస్టు 7 - ప్రభాతవార్త:</u>



బియ్యం అందజేస్తున్న ఆరిటబుల్ ట్రస్టు సభ్యులు

తెలంగాణ యువజన సంఘం చారిటబుల్ ట్రస్టు రాష్ట్ర అధ్యక్షుడు శివరాత్రి అయిలమల్లు ఆధ్వర్యంలో మండలంలోని బాలికుంట గ్రామంలో ఇటీవల చనిపోయిన వారి కుటుంబాలకు ఆదివారం బియ్యం అందించారు. గ్రామానికి చెందిన నంద్యాల సారయ్య మృతి చెందడంతో ఆయన కుటుంబానికి 50 కేజీల బియ్యంతో పాటు ఆర్థికసాయం కూడా అందించారు. ఈ కార్యక్రమంలో దుర్గాప్రసాద్, కనకరాజు, కాబోలు రాజంబాబు, సీహెచ్ సురేష్, గండికోట దేవేందర్, దండుగుల శ్రీను, కుంచపు కాశీ, ఆలకుంట పుల్లయ్య, పల్లపు సత్యం, గుంజు వెంకటేశ్వరరావు, ఆలకుంట నాగరాజు, నాగసాయిలు పాల్గొన్నారు.

## కలెక్టరేట్‌లో నేడు గ్రీవెన్స్‌డే

<u>కొత్తగూడెం, ఆగస్టు 7 - ప్రభాతవార్త:</u>

ఆగస్టు 8వ తేదీ సోమవారం నాడు కలెక్టరేట్‌లో గ్రీవెన్స్‌డేను నిర్వహిస్తున్నట్లు డీఆర్‌వో అశోక్ చక్రవర్తి ఒక ప్రకటనలో తెలిపారు. అన్ని శాఖల అధికారులు సకాలంలో హాజరుకావాలని చెప్పారు. ఉదయం 10.30 గంటలకు ప్రారంభం కానున్న ఈ ప్రజావాణి కార్యక్రమానికి అన్ని శాఖల అధికారులు సకాలంలో హాజరుకావాలని చెప్పారు. ప్రజలు వారి సమస్యలను లిఖిత పూర్వకంగా అందజేయాలని చెప్పారు.

## పోరాటాల ఫలితమే జిల్లాకు మెడికల్ కళాశాల మంజూరు

### పిడిఎస్‌యు రాష్ట్ర అధ్యక్షులు ఎస్.నాగేశ్వరరావు

<u>ఖమ్మంవిద్యావిభాగం ఆగస్టు 7 ప్రభాతవార్త</u>



సుదీర్ఘ విద్యార్థి ఉద్యమాల ఫలితంగా తెలంగాణ ముఖ్యమంత్రి ఎట్టకే లకు ఖమ్మంజిల్లాకు ప్రభుత్వ మెడికల్ కళాశాలను ప్రకటి ంచారని వి.డి.ఎస్.యు. తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఎస్.నాగేశ్వరరావు అన్నారు. ఆదివారం స్థానిక రామనర్సయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగిన పిడిఎస్‌యు ఖమ్మంజిల్లా కమిటీ సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగిస్తూ మెడికల్ కళాశాల ప్రకటనకు మాత్రమే పరిమితం కాకుండా సత్వరమే మెడికల్ కళాశాలకు సొంత భవనం నిర్మించాలని కోరారు. అట్లాగే ఖమ్మం జిల్లా ప్రజలు ఆత్మగౌరవం అంశం ఐన ప్రభుత్వ యూనివర్సిటీని ఖమ్మంలో, మైనింగ్ యూనివర్సిటీని ఉమ్మడి ఖమ్మంజిల్లాలో ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఖమ్మం జిల్లాకు యూనివర్సిటీ, మెడికల్ కళాశాల కావాలి అని రెండు దశాబ్దాలుగా పిడిఎస్‌యు పోరాడితే మెడికల్ కాలేజీ సాధించామని, అలాగే ప్రభుత్వ యూనివర్సిటీల సాధనకై ఐక్య విద్యార్థి ప్రజా పోరాటాలను చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పి.డి.ఎస్.యు. ఖమ్మంజిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఆజాద్, వెంకటేష్, జిల్లా నాయకులు దీపికా, లక్ష్మణ్, మురళీకృష్ణ, సతీష్, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

## అమ్మవారికి బోనమెత్తిన భక్తజనం

<u>ఖమ్మంకల్చరల్ ప్రభాతవార్త ఆగస్టు 7</u>

శ్రావణమాసం రెండవ ఆదివారం ఖమ్మంనగర మహిళా లోకం మొత్తం ముత్యాలమ్మ, మైసమ్మలకు బోనమెత్తారు. శ్రావణమాసం అత్యంత పవిత్రమాసంగా భావించే భక్తులు తమ కోర్కెలను తీర్చాలని పాడిపంటలు, సమృద్ధిగా పండాలని పిల్లాపాపలు ఆరోగ్యంగా ఉండాలని ఆకాంక్షిస్తూ అమ్మవార్లకు మొక్కులు తీర్చుకోవటం ఆనవాయితీ. అందులో భాగంగానే రెండో ఆదివారం కూడా ఖమ్మంనగరంలోని పలు ప్రాంతాల్లో ముత్యాలమ్మకు బోనాలు సమర్పించారు. ఇందిరానగర్‌లో ఉన్న ముత్యాలమ్మ, మైసమ్మ అమ్మవార్లకు బోనాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ఇలా అనేక ప్రాంతాల్లో భక్తులు పెద్దఎత్తున తరలివచ్చి బోనాలు సమర్పించారు.

## పతాకావిష్కరణ కోసం జెండాపోల్ ఏర్పాటు

<u>కొత్తగూడెం సింగరేణి, ఆగస్టు 7 - ప్రభాతవార్త:</u>

విశ్వమాత మథర్ థెరిస్సా సేవా సంస్థ రుద్రంపూర్ ఆధ్వర్యంలో సింగరేణి సహకారంతో రుద్రంపూర్ మార్కెట్ సెంటర్‌లో 50 అడుగుల జెండా పోల్‌ను ప్రతిష్టించనున్నారు. 75 సంవత్సరాల వసంతోత్సవాన్ని పురస్కరించుకొని ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని సేవా సంస్థ అధ్యక్షుడు గూడెల్లి యాకయ్య తెలిపారు. ఈ సందర్భంగా జరుగుతున్న పనులను దగ్గరుండి పరిశీలించారు. ఇందుకు సహకరించిన ఏరియా జీఎం నరసింహారావు, ఏజీఎం సివిల్ సూర్యనారాయణ, డీవైజీఎంలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.



# వైభవంగా ప్రతిష్టామహోత్సవాలు

**- చూసి తరించిన భక్తజనం**

**- జనసంద్రంగా మారిన**

**చంద్రుగొండ గ్రామం**







*చంద్రుగొండ, ఆగస్టు 7 - (ప్రభాతవార్త):* అత్యంత భక్తి శ్రద్ధలతో వైభవోపేతంగా ప్రతిష్టా మహోత్సవ కార్యక్రమాలు ఆదివారం కన్నుల పండువగా జరిగాయి. వేల సంఖ్యలో భక్తజనం తరలి రావడంతో దారులన్ని కిక్కిరిసాయి. ఆలయ ప్రాంగణం మొత్తం భక్తులతో నిండిపోయింది. ఎటు చూసినా భక్తజన సందోహమే కనిపిస్తోంది. మండల కేంద్రమైన చంద్రుగొండ గ్రామంలో ఒకే ముహుర్తానికి పురోహితులు వేద మంత్రాల నడుమ ప్రతిష్టాపన కార్యక్రమాలు జరిపించారు. పురోహితులు విప్పర్ల వెంకట రామకృష్ణమూర్తి, పొన్నపల్లి గణపతి శాస్త్రీ, విజయవాడ వేణుగోపాలశర్మ, మరికొందరు పురోహితులు సహకారంతో ఉదయం 9.36 గంటలకు రెండు బుధస్తంభాలతో పాటు మహాలక్ష్మీ దేవాలయ ప్రతిష్ట, శిరిడీ సాయిబాబా విగ్రహ ప్రతిష్ట, పలుదేవతా విగ్రహ ప్రతిష్ట లను అన్నింటినీ ఒకే ముహు ర్తాన నిర్వహించారు. గోవింద నామ స్మరణంతో మండల కేంద్రం మారుమోగింది. ఎలాంటి అపశృతి జరగకుండా కమిటీ సభ్యులు ఎక్కడికక్కడ భక్తులకు మొక్కులు చెల్లించుకునేలా అందుకు తగిన ఏర్పాట్లు చేశారు. ఆంజనేయ గుడి, మహాలక్ష్మీ, షిరిడీ సాయిబాబా మూడు ఆలయాలు ఒకే చోట ఉండటంతో దాదాపు పది వేలకు పైగా మంది భక్తులు ఈ పూజల్లో పాల్గొన్నారు. అశ్వారావుపేట ఎమ్మెల్యే మెచ్చ నాగేశ్వరరావు, మాజీ ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లు పాల్గొని స్వామివారు, అమ్మవార్లను దర్శించుకున్నారు. అనంతరం జరిగిన అన్నదానంలో పాల్గొన్నారు. ఈసందర్భంగా మహిళలు బోనమెత్తారు. అన్నదాన కార్యక్రమానికి వాటర్ బాటిళ్ల అందజేసిన కేసీపీ సిమెంట్ యాజమాన్యాన్ని చంద్రుగొండ కేసీపీ సిమెంట్ డీలర్ కుక్కడపు హరిబాబు, అన్నపురెడ్డిపల్లి మండల డీలర్ జె.శ్రీనివాసరావులకు అభినందనలు తెలిపారు. కార్యక్రమం అంతా విజయవంతంగా చేయడానికి సహకరించిన కమిటీ అధ్యక్షుడు పవన్‌కుమార్, పెద్దిని వేణు, ముత్తారెడ్డితో పాటు కమిటీ సభ్యులను, ఈ కార్యక్రమానికి సహకరించిన పురోహితులకు అభినందనలు తెలిపారు.

## కళాత్మక డిజైనర్‌కు సన్మానం

*దుమ్ముగూడెం ప్రభాతవార్త :*



కళాంజలిఫ్యాషన్ డిజైనర్స్ దుమ్ముగూడెం మండల కేంద్రమైన లక్ష్మీనగరం గ్రామంలో డిజిటల్ ఫోటో స్టూడియో నిర్వహిస్తూ తన కళాత్మకతో ఫోటోగ్రఫీ డిజైనర్‌గా రాణిస్తున్న పూదోట కృష్ణవేణిని భద్రాచలం పట్టణానికి చెందిన కళాంజలి ఫ్యాషన్ డిజైనర్స్ నిర్వహకురాలు కర్ర సరళరెడ్డి స్నేహితుల దినోత్సా హన్ని పురస్కరించుకని ఆదివారం శాలువాతో సన్మానించారు. చిన్న బండిరేవు గ్రామంలో జరిగిన ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ.. ముఖ్యంగా మహిళలు తమ పనితో పాటు ప్రస్తుతం నిర్వహిస్తున్న ఫ్యాషన్ డిజైన్,ఫోటో ఆల్బమ్ డిజైన్ చేయడం అంత ఆషామాషీ కాదన్నారు. ఎంతో పట్టుదల సహనం, సమయం, ఓర్పు చేస్తున్న పనిని అందంగా తీర్చి దిద్ది చూపరుల మన్ననలనుపొందాలనే చేసే పని తపన అనుభూతే వేరన్నారు. తాము నిర్వహిస్తున్న పనుల్లో సైతం నైపుణ్యాలను పెంపొందించుకుంటూ ఎంతో మందికి ఉపాధి కల్పించడం జరుగుతుందన్నారు. స్నేహితుల దినోత్సవం సందర్భంగా మా కలయిక ఎంతో ఆనందాన్ని ఇచ్చిందన్నారు. మునుముందు కూడా తాము చేస్తున్న వృత్తిలో నైపుణ్యాలను పెంపొందిచుకునే మహిళలుగా సమాజానికి ఆదర్శంగా ఉంటూ పదిమందికి మార్గదర్శకులుగా ఉందామంటూ ఒకరికి ఒకరు స్నేహితుల దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుతున్నారు.

## వర్క్‌బుక్స్ అమలు తీరును పరిశీలించి నివేదికను పంపాలి -డి.డి రమాదేవి

*భద్రాచలం, ప్రభాతవార్త :*



పిఎంఆర్సి మానిటరింగ్ విభాగంలో నూతనంగా నియమించబడిన సబ్జెక్ట్ నిబంధనలతో పాఠశాల పర్యవేక్షణపై డిప్యూటీ డైరెక్టర్ రమాదేవి ప్రత్యేక సమావేశం నిర్వహించారు. శనివారం రాత్రి తన చాంబర్లో ఆశ్రమ పాఠశాల పర్యవేక్షణ సమయంలో తరగతి గదిలో ఉపాధ్యాయుల బోధన, విద్యార్థుల విద్యాసామర్థ్యాల సాధన, విద్యార్థుల హాజరు, పచ్చదనం పరిశుభ్రత, ఆశ్రమ విద్యార్థులకు సరఫరా చేయబడిన సాధన వర్క్ బుక్స్ అమలు తీరును పరిశీలించి అట్టి నివేదికలను వారం తనకు అందించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఏసీఎంఓ రమణయ్య, ఏటీడీఓ నరసింహారావు, బావ సింగ్, పిఎంఆర్‌సి రిసోర్స్ పర్సన్స్, పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిత్యావసరాలు పంపిణీ



*భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :* భద్రాచలం ఎమ్మెల్యే పొదెం వీరయ్య ఆదేశాల మేరకు సుభాష్‌నగర్ కాలనీకి చెందిన వరద బాధిత కుటుంబాలకు పట్టణ కాంగ్రెస్ మరియు యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో సుభాష్‌నగర్ కాలనీ కాంగ్రెస్ పార్టీ నాయకులు కావూరి గోపి అధ్యక్షతన ఆదివారం నిత్యావసర సరుకుల కిట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు సరేళ్ళ నరేష్, డివిజన్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు చింతిరేల సుధీర్, సరేళ్ళ వెంకటేష్, రామ్‌ప్రసాద్, కురాకుల సాయికిషోర్, అన్వేష్ పాల్గొన్నారు.

## తాలిపేరు గేట్లు ఎత్తివేత

**-1 లక్షా 28 వేల క్యూసెక్కుల నీరు విడుదల**

*చర్ల, ప్రభాతవార్త ::*



తాలిపేరు మధ్య తరహా ప్రాజెక్ట్‌కు ఎగువనున్న చత్తీస్‌గఢ్ అటవీప్రాంతంలో గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు ప్రాజెక్ట్‌లోకి వరదతాకిడి పెరిగింది. దీంతో ఇరిగేషన్ అధికారులు ఇరవై అయిదు గేట్లను పూర్తిగా ఎత్తి 1 లక్షా 28 వేల క్యూసెక్కుల కరదనీటిని దిగువనున్న గోదావరిలోకి విడుదల చేస్తున్నారు. ప్రస్తుత ఇన్ ఫ్లో 1 లక్షా 19 వేల క్యూసెక్కుల వస్తుంది. ఎగువ నుండి ఎంత వరద వస్తుందో అంతే మొత్తాన్ని దిగువకు విడుదల చేస్తున్నారు. ప్రస్తుతం జలాశయం నీటి మట్టం 72.80 మీటర్లగా నమోదైఉంది. ఇన్ ఫ్లో పెరిగితే అదనపు గేట్లను ఎత్తి నీటిని దిగువకు విడుదల చేస్తామని తాలిపేరు డిఇ తిరుపతి తెలిపారు.

## కూలీల కొరత.. ఖర్చుల మోత

**మండలంలో జోరందుకున్న నాట్లు**

**వరినట్లుకు దొరకని కూలీలు**

**ఎకరానికి 6 వేలకు పైగా వ్యయం**

**యంత్రాల వైపు ఆసక్తి**

**చూపుతున్న రైతులు**



*కరకగూడెం,ప్రభాతవార్త:* ఈ ఏడాది వానలు సమృద్ధిగా పడడంతో చెరువులు నిండాయి.పంటలకు సరిపడా నీరు ఉండడంతో మండలంలో రైతాంగం పెద్ద ఎత్తున సాగుకు సిద్ధమైంది.అన్ని ప్రాంతాల్లో వరినాట్లు జోరందుకోవడంతో కూలీలకు డిమాండ్ ఏర్పడింది.నాటు వేసేందుకు కూలీలు దొరక్క ఇబ్బందులు పడుతున్నారు.గతంలో ఎకర పొలంలో నాటు వేసేందుకు రూ.5 వేలలోపు అవుతుండేది ఈ ఏడాది కూలీల కొరతతో ఎకరానికి రూ 6 వేల నుంచి 7 వేల వరకు ఖర్చు చేయాల్సి వస్తుంది.నాటు వేసేందుకు మహిళలకు రూ 350.పురుషుడికి 500 ఇస్తున్నారు గ్రామాల్లో మహిళలు జట్టుగా ఏర్పడి ఎకరానికి రూ.5500 నుంచి 6 వేల వరకు తీసుకుంటున్నారు.దూరమైతే ఆటో ఖర్చులను రైతులే భరించాల్సి వస్తుంది.

**ముదురుతున్న నార్లు**

కూలీల కొరతతో రైతులు పోసుకున్న వరినార్లు ముదిరిపోతున్నాయి.20 రోజుల నుంచి 40 రోజులలోపు వరినాట్లు వేసుకోవాల్సి ఉండగా కూలీలు దొరక్క నాటుకు ఆలస్యమవుతోంది. నారు పోసుకొని రెండు నెలలు దాటుతున్న దొరకని పరిస్థితి ముదిరిన నాటు వేస్తే దిగుబడిపై ప్రభావం పడే ప్రమాదం ఉండడంతో వ్యయం ఎక్కువైనా తప్పని సరి పరిస్థితుల్లో నాటు వేసేందుకు అదనంగా చెల్లించి కూలీలను తీసుకొనివచ్చి నాటు వేయించుకుంటున్నారు.ఆయా ప్రాంతాల్లో రైతులు రవాణా ఖర్చులు భరించి ఇతర ప్రాంతాల నుంచి కూలీలను తీసుక వెళ్లి నాట్లు వేయించు కుంటున్నారు.

**అందరూ ఒకేసారి నాట్లు వేయడంతోనే ఇబ్బంది**

**వ్యవసాయ అధికారి వినయ్**

. మండలంలో ఈ ఏడాది వానాకాలంతో 16 వేల ఎకరాల్లో వరి సాగు అవుతుందని అంచనా ఇప్పటి వరకు సుమారు 10 వేల ఎకరాల్లో నాట్లు పూర్తి అయ్యాయి.అందరూ ఒకేసారి నాట్లు వెయ్యడంతో కూలీల కొరత ఏర్పడుతోంది రైతులు వరి సాగే కాకుండా మార్కెట్లో డిమాండ్ ఉన్న పంటలను సాగు చేసుకోవాలని వెద జల్లే పద్ధతి రైతులకు అవగాహన కల్పిస్తున్నాం రైతులు ఆందోళన చెందొద్దు ఆలస్యమైనా వరినాట్లు వేసుకోవచ్చు వ్యవసాయ అధికారి జి వినయ్

**కూలిలతో..వేయించా**

**ముంజాల సాయిబాబా**

ఈ ఏడాది 50 ఎకరాల్లో వరిసాగు చేస్తున్నాను నాటు వేసేందుకు కూలీల కోసం ఎంతతిరిగినా దొరకడం లేదు ఇతర ప్రాంతాల నుంచి ఆటోలో తీసుకొస్తున్నందుకు వారితో ఎకరాకు రూ.6 వేలు ఖర్చు అయ్యింది నాటు వేసే మిషన్లు అందుబాటులో ఉంటే బాగుంటుంది.




## వర్షాల వల్ల దెబ్బతిన్న రోడ్లకు మరమ్మతులు

రఘునాథపాలెం ఆగస్టు 7 ప్రభాతవార్త



అధిక వర్షాల వల్ల తెగిపోయి దెబ్బతిన్న రోడ్లకు తక్షణమే మరమ్మతులు చేపట్టి నిర్మాణం పూర్తిచేయాలని సిపిఐ(ఎం.ఎల్)ప్రజాపంథా కమిటీ డిమాండ్ చేసింది. ఆదివారం ఈ మేరకు సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని రాష్ట్ర రవాణా శాఖా మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ దృష్టికి అనేక పర్యాయాలు తీసుకెళ్లిన ఎక్కడ సమస్య అక్కడే ఉందని డివిజన్ నాయకులు కేలోత్ లక్ష్మణ్ పేర్కొన్నారు. పంగిడి నుండి బూడిదంపాడు వరకు వెళ్లే రోడ్డు వర్షాల వల్ల రాంక్యాతండా వరకు మూడు కిలోమీటర్ల వరకు తెగిపోయిందని పేర్కొన్నారు. స్వయంగా తెగిపోయిన రోడ్డు ప్రాంతాన్ని పరిశీలించిన బృందం నాయకులు మాట్లాడుతూ ఈ రహదారి దెబ్బతిన్నందు వల్ల పంగిడి, ఈర్లపూడి, రాంక్యాతండా చుట్టుపక్కల గ్రామాలు, తండాలకు చెందిన ప్రజలకు ఇబ్బందులు కలుగుతున్నాయని తెలిపారు. ఈ రోడ్డును తక్షణమే తారురోడ్డుగా నిర్మాణం చేపట్టి ప్రజల రాకపోకలకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా చూడాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు కేలోత్ పాపారావు, జాటోత్ ప్రేమ్‌సింగ్, భూక్యా రమేష్, శివలాల్, రాము, గుగులోతు శ్రీను, శివ, అజ్మీరా శంకర్, అజ్మీరా చెన్ను తదితరులు పాల్గొన్నారు.

## పూర్తయిన ఎస్.ఐ. రాత పరీక్షలు

### 30 కేంద్రాల్లో 7వేల 358 మంది హాజరు

### పరీక్షా కేంద్రాలను సందర్శించిన కమిషనర్ విష్ణు యస్.వారియర్

ఖమ్మంక్రైం ఆగస్టు 7 ప్రభాతవార్త

ఇటీవల తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా 554 ఎస్.ఐ పోస్టులను భర్తీకై విడుదల చేసిన ప్రకటన ప్రకారం ఖమ్మంలో 7,932 కేటాయించగా, 7,358 మంది రాత పరీక్షలకు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆదివారం 30 పరీక్షా కేంద్రాల్లో రాతపరీక్షలు నిర్వహించారు. పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలుపరిచారు. ఎటువంటి అక్రమాలకు తావివ్వకుండా నిర్వహించిన ఈ పరీక్షల్లో ఖమ్మంలో 7,358 మంది అభ్యర్థులు 30 కేంద్రాల్లో హాజరయ్యారు. ఆదివారం నగరంలోని కవితా డిగ్రీ కాలేజ్, మ్యాక్స్ కాలేజ్, ఎస్.ఆర్.బి.జిఎన్.ఆర్. కాలేజిలలో పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా పలు పరీక్షా కేంద్రాల్లో కమిషనర్ విష్ణు యస్.వారియర్ సందర్శించి అక్కడ బందోబస్తు ఏర్పాట్లను పరీక్ష నిర్వహణను సమీక్షించారు. జిల్లా వ్యాప్తంగా ఖమ్మం జిల్లాలో 7,932 మంది కేటాయించగా 7,358 మంది హాజరయ్యారు. అదేవిధంగా 5,303 మంది కేటాయించగా 4,704 మంది పరీక్షకు హాజరయ్యారు.

## ఘనంగా మొహరం వేడుక

కార్పొరేషన్ ఆగస్టు 7 ప్రభాతవార్త

ఖమ్మం నగరంలోని 40వ డివిజన్ తుమ్మలగడ్డ నందు ఆదివారం మొహరం పండుగ సందర్భంగా మహమ్మద్ జిలాని ఏర్పాటు చేసిన అలీఅక్బర్ పీర్ల సావిడిని ఖమ్మం నగర మేయర్ పునుకొల్లు నీరజ సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వారితో పాటు అన్నదాన కార్యక్రమాన్ని ఖమ్మం సుడా ఛైర్మన్ బచ్చు విజయ్‌కుమార్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో 40వ డివిజన్ టీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు దాదే సతీష్, డివిజన్ నాయకులు, అధ్యక్ష, కార్యదర్శులు, నాయకులు యాసీన్, రోషన్, సాజిద్, సురేష్, గోపి తదితరులు పాల్గొన్నారు.

## స్మార్ట్‌కిడ్జ్‌లో ఘనంగా ఫ్రెండ్‌షిప్‌డే వేడుక

ఖమ్మం విద్యావిభాగం ప్రభాతవార్త ఆగస్టు 7



ఖమ్మం నగరంలోని స్మార్ట్‌కిడ్జ్ పాఠశాలలో స్నేహితుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు తమ తోటి విద్యార్థులకు స్వీట్లు తినిపించి ఫ్రెండ్‌షిప్ బ్యాండ్‌లను కట్టారు. భారతదేశంలో జరుపుకొనే స్నేహితుల దినోత్సవాన్ని పురస్కరించుకొని జరిగిన ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు స్నేహితుల దినోత్సవం యొక్క విలువను స్నేహం యొక్క విలువను చిరుప్రాయం నుండే విద్యార్థులకు తెలియజేయాల్సిన అవసరం ఉందని, మంచి స్నేహం, మంచి స్నేహితులతో కలిసిమెలిసి ఉండాలని విద్యార్థులకు తెలియపరిచారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ చింతనిప్పు కృష్ణచైతన్య మాట్లాడుతూ కులం, మతం ప్రాంతం అనే విభేధాలు లేకుండా స్నేహ బంధాలు కొనసాగాలని, స్నేహబంధం అనేది పరస్పర సహాయ సహకారాలు అందించుకునే విధంగా ఒకరి కష్టాలు ఒకరు పంచుకునే విధంగా ఆప్యాయత అనురాగాలతో ముందుకు సాగాలని, స్నేహం అన్నిటికన్నా గొప్పదైనదని, చిరకాలం వరకు కేవలం మంచి మిత్రులు మిగులుతారని అందుకే స్నేహానికి అంత గౌరవం ఉందని, స్నేహం యొక్క గొప్పతనాన్ని వివరిస్తూ, పాఠశాలలో ప్రపంచ స్నేహితుల దినోత్సవాన్ని నిర్వహించటం జరిగింది. విద్యార్థులు మంచి స్నేహబంధాలతో చక్కని వాతావరణంలో తమ చదువులను కొనసాగించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ చింతనిప్పు సుకన్య, ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## జిల్లాలో యాదవులు సంఘటితంగా ముందుకెళ్లాలి

### మొదటివిడత రావాల్సిన గొర్రెలను పంపిణీ చేయాలి

### మృతిచెందిన జీవాలకు బీమా సదుపాయం

### మంత్రి కలెక్టర్ దృష్టికి సమస్యల వినతి

### జిల్లా అధ్యక్షుడు వెంకటనర్సయ్య యాదవ్



స్తంభాద్రి ఆగస్టు 7 ప్రభాతవార్త

అఖిలభారత యాదవ సంఘం మహాసభ జిల్లా కార్యవర్గ సమావేశం ఆదివారం ఖమ్మంలో నిర్వహించారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన జిల్లా యాదవ సంఘం అధ్యక్షులు చిలకల వెంకటనర్సయ్య మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా గ్రామ, మండల, నియోజకవర్గ, పట్టణాల్లో నివశిస్తున్న యాదవులు సంఘటితంగా ముందుకు వెళ్లాలని పిలుపునిచ్చారు. జిల్లాలోని గొర్రెల, మేకల పెంపకం దార్లకు జరుగుతున్న అన్యాయంపై సుదీర్ఘంగా చర్చలో పాల్గొన్న వక్తలు ప్రసంగిస్తూ మొదటి విడతలో 624 మందికి గొర్రెలను పంపిణీ చేయవల్సి ఉండగా పార్టీ వెంటనే అందించాలని కోరారు. ఈ విషయమై రవాణాశాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్, జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్ దృష్టికి తీసుకెళ్లి సమస్యలను పరిష్కరించాలని, ఈ మేరకు వినతిపత్రం ఇవ్వాలని మహాసభ నిర్ణయించింది. సంఘం బలోపేతానికి మండల కమిటీలు ఏర్పాటు చేసి పటిష్టతకు కృషి చేయాలని అఖిలభారత యువ యాదవ మహాసభ జిల్లా అధ్యక్షులు చిత్తారు సింహాద్రి యాదవ్ సూచించారు. మృతిచెందిన జీవాలకు బీమా సదుపాయాలు కల్పించాలని డిమాండ్ చేశారు. కొత్తగా పంపిణీ చేయనున్న గొర్రెలకు డి.డి.లకు సంబంధించిన వాటిపై యజమానులకు అవగాహన కల్పించాలని కోరారు. రాబోవు రోజుల్లో సంఘం నిర్వహించే కార్యక్రమాలను బలోపేతం చేయాలని వివరించారు. యాదవ సంఘం పటిష్టత, విద్య, ఉద్యోగ, వ్యాపార అన్ని రంగాల్లో రాణించాలని ఈ మేరకు మంత్రి సహకారం తీసుకుంటామన్నారు. రాజకీయాల్లో యాదవ సంఘాలకు తగిన గుర్తింపు కేటాయించి అన్ని రాజకీయ పార్టీలు రాజకీయాలకు అతీతంగా సంఘంలో పాల్గొంటూ సంఘాన్ని విస్తృత పరచాలని కోరారు. ఈ మహాసభలో నాయకులు పొదిల సతీష్ యాదవ్, దుబాకుల శ్రీనుయాదవ్, శివరామ్ ప్రసాద్ యాదవ్, సత్తివెంకన్న యాదవ్, దొడ్డి కొమరయ్య యాదవ్, రాగం కోటేశ్వరరావు యాదవ్, ప్రభాకర్ యాదవ్, వెంకటరమణ యాదవ్, మారతి నాగరాజు యాదవ్, కోటేశ్వరరావు యాదవ్, వాగదాని కోటేశ్వరరావు యాదవ్, మొండెం శ్రీను యాదవ్, మల్లేష్ యాదవ్, అప్పారావు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## పద్మశాలీ సేవా సంఘం ఆధ్వర్యంలో ఘనంగా చేనేత దినోత్సవం

కార్పొరేషన్ ఆగస్టు 7 ప్రభాతవార్త

జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా ఖమ్మం జిల్లా, నగర పద్మశాలీ సేవా సంఘం ఆధ్వర్యంలో స్థానిక రైస్‌మిల్లర్స్ అసోసియేషన్ బిల్డింగ్‌లో ఆదివారం చేనేత దినోత్సవాన్ని ఘనంగా జరుపుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి పద్మశాలీ సంఘం జిల్లా అధ్యక్షులు కమర్తపు మురళి, గౌరవ అధ్యక్షులు బొమ్మ రాజేశ్వరరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు కమర్తపు మురళి మాట్లాడుతూ ఆగస్టు 7న జాతీయ చేనేత దినోత్సవంగా ప్రకటించటం చాలా ఆనందించదగ్గ విషయం, హర్షించదగ్గ విషయమని అన్నారు. అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం చేనేత కార్మికులకు చేనేత బీమా ప్రకటించటం హర్షించదగ్గ విషయమని తెలియజేశారు. ఈ పథకం ద్వారా దాదాపు తెలంగాణ రాష్ట్రంలో 80వేల మంది పద్మశాలీ కులస్తులకు లబ్ధి చేకూరుతుందని తెలిపారు. ఈ పథకాన్ని పద్మశాలీ కులస్తులందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ పథకాన్ని ప్రవేశపెట్టిన రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్‌కు, చేనేత శాఖ మంత్రి కేటీఆర్‌కి, రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్‌ఖు ధన్యవాదాలు తెలియజేస్తూ కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అసెంబ్లీ నియోజకవర్గ అధ్యక్షులు పెండెం జనార్ధన్, జిల్లా యూత్ అధ్యక్షులు బండారు శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి చందా వీరభద్రం, ఉద్యోగ విభాగం అధ్యక్షులు రచ్చ శ్రీనివాస్, రిటైర్డ్ ఉద్యోగ అధ్యక్ష, కార్యదర్శులు దుస్స సత్యనారాయణ, పిల్లలమర్రి కొండలరావు, తదితరులు పాల్గొన్నారు.

## ముత్యాలమ్మ గుడి దగ్గర భక్తులకు తీర్థప్రసాదాల వితరణ

### 24వ డివిజన్ కార్పొరేటర్ కమర్తపు మురళి

కార్పొరేషన్ ఆగస్టు 7 ప్రభాతవార్త



24వ డివిజన్ ముత్యాలమ్మతల్లి బోనాల పండుగ సందర్భంగా అమ్మవారికి బోనాలు సమర్పించి దర్శించుకున్న భక్తులకు తీర్థప్రసాదాలను ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా స్థానిక కార్పొరేటర్ కమర్తపు మురళి పాల్గొని వితరణ చేశారు. తమ మొక్కులు చెల్లించడానికి వచ్చిన భక్తులకు శ్రావణ మాసం, బోనాల పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బి.సి. సెల్ అధ్యక్షులు భీమనపల్లి ఉపేందర్, షేక్ తాజుద్దీన్, టీఆర్ఎస్ పార్టీ నాయకులు, డివిజన్ అధ్యక్షులు షేక రెహమాన్, డివిజన సెక్రటరీ గోలి రామారావు, వైస్ ప్రెసిడెంట్ వీరన్న, డివిజన నాయకులు కోటి, చందు, అస్లామ్, శ్రీనివాస్, మహిళా నాయకురాలు గంజి నాగలక్ష్మి, డివిజన్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.




# వజ్రోత్సవ వేడుకలు విజయవంతంగా నిర్వహించాలి

**- ఈ నెల 8 నుంచి 22 వరకు వజ్రోత్సవాలు**

**- మండలస్థాయి అధికారులు, ఐసీడీఎస్ సిబ్బందితో మణుగూరు తహశీల్దార్ కే.నాగరాజు**



*మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు07:* ఈ నెల 8వ తేదీ నుంచి 22వరకు స్వతంత్ర్య భారత వజ్రోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలని, ఇందులో గ్రామస్థాయి నుంచి మండలస్థాయి వరకు అన్నిశాఖల అధికారులు భాగస్వాములై విజయవంతం చేయాలని మణుగూరు తహశీల్దార్ కే.నాగరాజు అన్నారు. ఆయన ఆదివారం మణుగూరు తహశీల్దార్ కార్యాలయంలో మండలస్థాయి అధికారులతో టెలీకాన్ఫిరెన్స్, ఐసీడీఎస్ సిబ్బందితో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75ఏళ్లు పూర్తవుతున్న శుభసందర్భంగా స్వాతంత్ర్య సమరయోధులు, మహనీయుల త్యాగాలు, పోరాట ఫలాలు నేటితరానికి అర్థమయ్యేలా దేశభక్తిని తెలియజేసేలా మండలవ్యాప్తంగా అనేక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. గడప గడపనా, వాడవాడలా జాతీయపతాకాన్ని ఎగురవేయాలని, క్రీడలు, వకృత్వ, వ్యాసరచన పోటీలతో పాటు కవిసమ్మేళనాలు, జాతీయభావాలను రగిలించే సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఇందులో భాగంగా ఈ నెల 8నుంచి 22వ తేదీ వరకు మండలస్థాయిలో వివిధ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ నెల 8న వజ్రోత్సవాలు ప్రారంభోత్సవం, 9న ఇంటింటికీ జాతీయపతాకాల పంపిణీ, 10న గ్రామ గ్రామాన మొక్కలు నాటడం, ఫ్రీడంపార్క్ ఏర్పాటు, 11న ఫ్రీడం టూకే రన్, 12న విద్యార్థులచే మీడియావారికి రాకీలు కట్టడం, స్వాతంత్ర్య సమరయోధుల జీవతచరిత్రలు, స్ఫూర్తి గాథలు ప్రచారం, 13న వజ్రోత్సవ ర్యాలీ, 14న ప్రత్యేక సాంస్కృతిక కార్యక్రమాలు, 15న స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు, 16న సామూహిక జాతీయ గీతాలాపన, 17న రక్తదాన శిబిరాలు, 18న ఫ్రీడంకప్ పేరుతో క్రీడల నిర్వహణ, 19న దవాఖానాలు, వృద్ధాశ్రమాలు, అనాధాశ్రమాల్లో పండ్లు పంపిణీ, 20న ముగ్గులపోటీలు, 21న పాఠశాలలు, కళాశాలలో విద్యార్థులతో ప్రత్యేక సమావేశాలు, 22న వజ్రోత్సవం ముగింపు వేడుకలు నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలిపారు. మణుగూరు సీఐ ముత్యం రమేష్, ఎంపీడీవో వీరబాబు, ఐసీడీఎస్ సీడీపీవో జయలక్ష్మి, ఆర్ఐ లీలావతి పాల్గొన్నారు.

## మండల దివ్యాంగుల సేవాసంఘం అధ్యక్షులుగా షేక్ ఇమామ్

*మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు07:*



మణుగూరు మండల దివ్యాంగుల సంఘం అధ్యక్షులుగా షేక్ ఇమామ్‌ను ఎన్నుకున్నారు. ఆదివారం స్థానిక ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో జరిగిన సమావేశంలో నూతన కమిటీని ఎన్నుకున్నారు. నూతన అధ్యక్షులుగా షేక్ ఇమామ్, సెక్రటరీగా సాంబ, ఉపాధ్యక్షులుగా అంజి, కోశాధికారిగా ఉమామధురాణిలను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు షేక్ ఇమామ్ మాట్లాడుతూ.. దివ్యాంగులు ఐకమత్యంగా ఉండాలని, సమస్యలను సంఘం ద్వారా ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషిచేస్తానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో స్వరూప, లక్ష్మీస్వర్ణ, రాము, రమేష్, జ్యోతి, విజయలక్ష్మి పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ మధుసూదనాచారిని కలిసిన పీవీచారి

*మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు07:*



మాజీ స్పీకర్, శాసనమండలి సభ్యులు మధుసూదనాచారిని ఆదివారం హైదరాబాద్‌లో మణుగూరుకు చెందిన ప్రముఖ కాంట్రాక్టర్ పీవీచారి కలిసి పుష్పగుచ్ఛ అందజేశారు. ఏజెన్సీ ప్రాంతంలో బీసీల సమస్యలను మధుసూదనాచారి దృష్టికి తీసుకెళ్లినట్లు అన్ని విషయాలు సీఎం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేలా కృషిచేస్తానని హామీనిచ్చినట్లు ఆయన తెలిపారు.

## విస్తృతంగా పోలీసుల తనిఖీలు

*మణుగూరుక్రైం, ప్రభాతవార్త, ఆగస్టు07:*

మండలంలో మణుగూరు పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో ఆదివారం విస్తృతంగా వాహన తనికీలు నిర్వహించారు. మండలంలోని ప్రధాన కూడళ్లలో వచ్చి వెళ్లే వాహనాలను నిలిపివేసి తనిఖీ చేశారు. అన్ని దృవపత్రాలను పరిశీలించారు. అదేవిధంగా అనుమానితుల వివరాలను సేకరించి పంపారు. ఈ తనిఖీల్లో మణుగూరు ఎస్ఐ రాజ్‌కుమార్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.




## శ్రీపోషమ్మతల్లి ఆలయంలో ప్రత్యేక పూజలు

*మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు07:*



మణుగూరు ఏరియా పీవీకాలనీలో గల శ్రీపోషమ్మతల్లి ఆలయంలో ఏరియా జీఎం జక్కం రమేష్ దంపతులు ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రావణమాసాన్ని పురస్కరించుకొని ఆలయంలో పోషమ్మతల్లిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. సింగరేణీయులు, వారి కుటుంబసభ్యులు సంతోషంగా ఆయురారోగ్యాలతో ఉండాలని అమ్మవారిని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో టీబీజీకేఎస్ బ్రాంచి ఉపాధ్యక్షులు వి.ప్రభాకర్‌రావు, డి.వీరభద్రయ్య, కాపా శివాజీ, వర్మ, గౌతమరెడ్డి, లక్కి, ఎంవీ.శ్రీనివాస్, సత్యనారాయణ, కోటయ్య, కొమరయ్య, ఆలయకమిటీ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ రీజన్ చైర్ పర్సన్‌గా రమేష్‌బాబు ప్రమాణ స్వీకారం

*మణుగూరు రూరల్,ఆగస్టు 07 ప్రభాతవార్త*

డిస్టిక్ 320 ఇన్‌స్టాలేషన్ క్యాబినేట్ ప్రోగ్రాం లక్ష్మి గార్డెన్స్ నల్గొండలో ఆదివారం జరిగింది. ప్రస్తుతం మణుగూరు లయన్స్ క్లబ్ జోన్ చైర్ పర్సన్ ఉత్తమ సేవలు అందిస్తున్న గంటా రమేష్‌బాబును క్యాబినేట్ మీటింగ్‌లో రీజన్ చైర్ పర్సన్‌గా ప్రకటించడంతో పాటు ఎంజీఎఫ్ పిన్,షీల్డ్‌ను డిస్టిక్ గవర్నర్ ఎంజెఎఫ్ అమృతపల్లి కోటేశ్వరరావు,పిఎంజెఎఫ్ రూమ్మల్ల సునీల్ కుమార్ పాస్ట్ ఇంటర్నేషనల్ డైరెక్టర్ చేతుల మీదుగా గంటా రమేష్‌బాబు అందుకున్నారు. ఈ ప్రమాణ స్వీకార మహోత్సవంలో డిస్టిక్ పిడీజిలు, బీసిలు,జడ్సిలు,పిఎస్టిలు పాల్గొన్నారు.




# గోదావరి వరదల ప్రభావంతో మందగించిన వరినాట్లు

*అశ్వాపురం,ఆగస్టు07,ప్రభాతవార్త.* మండలపరిధిలోని అతిపెద్ద సాగునీటివనరైన కాకతీయుల కాలంనాటి తుమ్మలచెరువు ఆయకట్టు కింద జులై ఆఖరివారం నుండి ఆగస్టు చివరిదాకా ముమ్మరంగా కొనసాగాల్సిన వరినాట్లు ఈ ఏడాది గోదావరి వరదల కారణంగా మందగించాయి. ఆగష్టు, సెప్టెంబర్ మాసాలలో వచ్చే గోదావరి వరదలు, కనీవినీ ఎరుగని రీతిలో ఈ సంవత్సరం జులై మాసంలోనే గోదావరి ఉగ్రరూపం దాల్చడంతో,గోదావరి పరీవాహక, లోతట్టు ప్రాంతాల ప్రజలను వున్నఫలంగా పోలీసులు,రెవెన్యూ అధికారులు సురక్షిత ప్రాంతాలకు తరలించారు.వరదలకు పత్తిచేలు, వరినార్లు మురిగిపోయాయి.రైతులు రెండోసారి వరినార్లు పోయడంతో నాట్లకు ఆలస్యం జరుగుతోంది.తుమ్మలచెరువు ఆయకట్టు కింద ఆనందాపురం,సీతారామపురం,బీజీకొత్తూరు,మొండికుంట,మల్లెలమడుగు,రామచంద్రాపురం,నెల్లిపాక,నెల్లిపాకబంజర గ్రామాల రైతులు సుమారు 10వేల ఎకరాలలో వరిసాగు చేస్తారు.ప్రస్తుతం ఎగువప్రాంతాలలోనే వరినాట్లు కొనసాగుతున్నాయి. నార్లు ఎదగక ఈ ఏడాది వరినాట్లు ఇంకా నెలకుపైగా కొనసాగుతాయని రైతులు తెలియజేస్తున్నారు.

**మొదటి తుఫానుకే నిండిన తుమ్మలచెరువు**

ప్రభుత్వం ధాన్యం కొనుగోలు చేయబోమని



చెప్పడంతో,రబీలో ఆయకట్టు కింద రైతులు వరి సాగు చేయకపోవడంతో చెరువులో నీళ్ళు 17అడుగుల వరకు వున్నాయి.జులైలో వచ్చిన మొదటి తుఫానుకే చెరువు పూర్తిస్థాయి నీటిమట్టం 24అడుగులు నిండి ఇప్పటికీ అలుగు పారుతోంది.

# జంట గ్రామాలలో బోనాల ఉత్సవాలు

*అశ్వాపురం,ఆగస్టు07,ప్రభాతవార్త.* మండలంలో జంటగ్రామాలుగా గుర్తింపుపొందిన మల్లెలమడుగు,మొండికుంట గ్రామాలలో శ్రావణమాసం సందర్భంగా మహిళలు బోనాల ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు.ఆనవాయితీ ప్రకారం గ్రామదేవతలకు ముందుగా కంసాలి,వడ్రంగి కుటుంబాలు పూజలు చేసి,నూతన వస్త్రాలను అలంకరింపజేస్తారు.సాయంత్రంవేళలో మహిళలు బోనాలతో డప్పుచప్పుళ్ళ మధ్య ఊరేగింపుగా బొడ్రాయి,ముత్యాలమ్మ వద్దకు చేరుకొని మూడు ప్రదక్షిణలు చేసి బోనాలు,నూతనవస్త్రాలు సమర్పించి తమ మొక్కులు చెల్లించుకుంటారు.ఈ ఏడాదికి మహిళలు గుమికూడే తొలిపండుగ కావడంతో ఎంతో భక్తిశ్రద్దలతో బోనాల ఉత్సవాలను నిర్వహించారు.



## స్వాతంత్ర్య వజ్రోత్సవాలు ఘనంగా నిర్వహించాలి



ఇల్లెందు, ప్రభాతవార్త :

స్వాతంత్ర్య భారత వజ్రోత్సవాలను ఈనెల 8 నుంచి 22 వరకు ఇల్లెందు పట్టణంలో నిర్వహించేందుకు మున్సిపల్ కౌన్సిలర్లతో ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ ఆదివారం తన క్యాంపు కార్యాలయం నుంచి టెలి కాన్ఫరెన్స్ ద్వారా దిశా నిర్ధేశం చేశారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు స్వాతంత్ర్య భారత వజ్రోత్సవాలను అత్యంత ఘనంగా పట్టణంలో నిర్వహించేందుకు 8 నుంచి 22 వరకు ప్రతి ఒక్క కౌన్సిలర్ పాల్గొనాలని సూచించారు. ప్రతీ కార్యక్రమం దేశభక్తిని పెంపొందించేలా వినూత్న రీతిలో ఉండాలని ఆమె ఆదేశించారు. టెలి కాన్ఫరెన్స్‌లో ఇల్లెందు మున్సిపల్ ఛైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు, వైస్ ఛైర్మన్ సయ్యద్ జానీ పాషా, కమీషనర్ అంకుషావలి పాల్గొన్నారు.

## బదిలీలు పదోన్నతులు వెంటనే చేపట్టాలి



నర్సంపేట, ఆగస్టు 7, ప్రభాతవార్త

బదిలీలు, పదోన్నతులు వెంటనే చేపట్టాలని తెలంగాణ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టియుటీఎఫ్) 12వ వార్షికోత్సవం సందర్భంగా డివిజన్ కేంద్రంలో మండల అధ్యక్షుడు యం.వి.కృష్ణారావుచే పతాకావిష్కరణ కార్యక్రమం చేశారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన టియుటిఎఫ్ రాష్ట్ర మహిళా విభాగం కన్వీనర్ శ్రీమతి కొండవీటి శౌరి అసంతీన మాట్లాడుతూ 317 జీవోలో నష్టం కల్గిన ఉపాధ్యాయులకు న్యాయం చేయాలని, అక్రమంగా చేసిన బదిలీలు వెంటనే రద్దు చేయాలని సత్వరమే పదోన్నతులు, సాధారాణ బదిలీలు చేపట్టాలని ప్రభుత్వంను డిమాండ్ చేశారు. గత 12వ సంవత్సరాలుగా టీయుటిఎఫ్ నాడు తెలంగాణరాష్ట్రం కోసం నేడు తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం అలుపెరగని పోరాటటం చేస్తున్నదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టియుటిఎఫ్ బాధ్యులు, సందినేని వెంకటేశ్వరావు. పడాల కళ్యాణ్‌ఖుమార్, ఇంద్రారెడ్డి యాకయ్య, ఉమాదేవి, కవిత పాల్గొన్నారు.

## అమరవీరుల త్యాగాలను మరువలేము



దుగ్గొండి, ఆగస్టు 7, ప్రభాతవార్త

అమరవీరుల త్యాగాలను ఎప్పుడు మరిచిపోమని ఎంసిపిఐయు రాష్ట్ర కమిటీ సభ్యులు కుసుంబ బాబురావు అన్నారు. మండలంలోని రేబల్లె గ్రామంలో ఆదివారం గటికె వీరస్వామి(31)వ వర్ధంతి సమావేశం జరిగింది. ముందుగా చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు. గ్రామ పురవీదుల గుండా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బూర్జువ భూస్వాముల కోసం నిరంతరం పోరాటాలు చేశారన్నారు. మద్దికాయల ఓంకార్ ఆశయ సాధన కోసం నిరంతరం పాటుపడాలన్నారు.

## మందపల్లిలో ఘనంగా పోచమ్మ బోనాలు

దుగ్గొండి, ఆగస్టు 7, ప్రభాతవార్త

మండలంలోని మందపల్లి గ్రామంలో పోచమ్మ భోనాలు ఘనంగా నిర్వహించారు.ఆదివారం గ్రామంలో పిల్లా పాపలు చల్లంగా ఉండాలని వర్షాలు బాగా కురిసి చెరువులు సమృద్ధిగా నిండి రైతుల పంటలు బాగాపండాలని ఉదయమే ఇళ్లను శుభ్రం చేసుకొని గ్రామ దేవతకు పూజలు చేసి పాలాభిషేకం, జలాభిషేకం చేసి మహిళలు తలపైన భోనం ఎత్తుకొని డప్పుచప్పుళ్లతో బయల్దేరి గ్రామ ఊరు చివరన మహిళలు పోచమ్మ తల్లికి మొక్కులు అప్పచెప్పి తమ కోరికలు నెరవేరాలని ఆ దేవున్ని వేడుకున్నారు.

## సీజనల్ వ్యాధుల నివారణకు అందరూ కృషిచేయాలి



ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:

సీజనల్ వ్యాధుల నివారణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని వార్డు కౌన్సిలర్ కడకంచి పద్మ పేర్కొన్నారు. ఆదివారం సీజనల్ వ్యాధుల నివారణలో బాగంగా వార్డులోని ప్రతి ఇంటికి తిరుగుతూ నిల్వఉన్న నీటిని, దోమలకు ఆవాసాలుగా ఉండే వస్తువులను గుర్తించి వాటిని తొలగించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దోమలకు ఆవాసాలైన పాత కూలర్లు, కుండలు, నీటిగుంతలను, పాతటైర్లను ఇతరత్రా సామాగ్రిని తొలగించాలని తెలిపారు. ఇప్పటికే కొంత మంది జ్వరాలతో ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ తమ బాధ్యతగా దోమలకు ఆవాసాలైన వాటిని గుర్తించి తొలగించాలన్నారు.

## కమ్యూనికేషన్ సెల్‌కు స్మార్ట్ ఫోన్ అందజేత



ఇల్లెందు, ప్రభాతవార్త :

సింగరేణి కూమ్యూనికేషన్ విభాగాలను బలోపేతం చేయడంలో భాగంగా సింగరేణి వ్యాప్తంగా అన్ని ఏరియాల కమ్యూనికేషన్ సెల్ కార్యాలయాలకు స్మార్ట్ ఫోన్లు ఇవ్వడానికి సింగరేణి యాజమాన్యం నిర్ణయించింది. అందులో భాగంగా ఇల్లెందు ఏరియాకు వచ్చిన సెల్ ఫోన్‌ను జనలర్ మేనేజర్ ఎం.షాలేమురాజు చేతుల మీదుగా కమ్యూనికేషన్ కోఆర్డినేటర్ సత్యనారాయణ పాసికి ఆదివారం అందించారు. ఈ సందర్భంగా జీఎం మాట్లడుతూ సింగరేణి నిర్వహించే వివిధ రకాల కార్యక్రమాల ఫోటోలు, వీడిలోలు, ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియాకు సకాలంలో అందజేయడం, సోషల్ మీడియాలో ప్రచారం నిమిత్తం ఈ స్మార్ట్ ఫోన్ ఉపయోగించాలని యాజమాన్యం ఇచ్చిందని జీఎం తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఇల్లెందు ఏరియా కమ్యూనికేషన్ సెల్ పూర్తి సామర్థ్యంతో పనిచేయాలని సూచించారు. కార్యక్రమంలో డీజీఎం పర్సనల్ జీవీ మోహన్‌రావు, డీజీఎం ఫైనాన్స్, ఎకౌంట్స్ బి.వెంకటరామచంద్ర, కమ్యూనికేషన్ సెల్ సమన్వయ అధికారి కె.సాయిస్వరూప్, సీనియర్ పర్సనల్ ఆఫీసర్ జి.శ్రీహరి, గుర్తింపు సంఘం ఉపాధ్యక్షుడు ఎస్.రంగనాథ్‌లు పాల్గొన్నారు.

## 9న ఇల్లెందులోని స్టుట్ ఇంక్లైన్ గనిలో మొహర్రం సంస్మరణ సభ

ఇల్లెందు, ప్రభాతవార్త :



సింగరేణి ఇల్లెందు 24 ఏరియాలో మొహర్రం నాడు స్టుట్ ఇంక్లైన్ గని ప్రమాదంలో మరణించిన అధికారులు, కార్మికుల జ్ఞాపకార్థం మొహర్రం నాడు 24 ఏరియాలో గల స్మృతివనం సమాదుల వద్ద ఈనెల 9న పది గంటలకు సంస్మరణ సభ నిర్వహించనున్నట్లు జీఎం ఎం.షాలేమురాజు ఆదివారం ఏర్పాటు చేసిన సమావేశంలో వెల్లడించారు. 12.03.1938లో జరిగిన ప్రమాదంలో విషవాయువు పీల్చడం వలన జీఎం అధికారితో సహా 37 మంది పురుషులు, ఆరుగురులు మహిళా కార్మికులు మరణించారని తెలిపారు. వారి జ్ఞాపకార్థం ప్రతి మొహర్రం నాడు మరణించిన గని ప్రదేశంలో సంస్మరణ సభ నిర్వహించి శ్రద్ధాంజలి ఘటిస్తున్నామని తెలిపారు. అధికారులు, ఉద్యోగులు, పట్టణ ప్రజలు అధిక సంఖ్యలో సంస్మరణ సభలో పాల్గొనాలని జీఎం కోరారు.

# ఇల్లెందు వార్త



## అమ్మకు బోనాల సమర్పణ





ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:

శ్రావణ మాసంలో ముత్యాలమ్మకు బోనాలు సమర్పిస్తే కోరిన కోర్కెలు తీరుతాయని అనాధిగా వస్తున్న ఆచారాన్ని ప్రజలు నేటికీ కొనసాగిస్తున్నారు. శ్రావణ మాసం మొదటి ఆదివారం కావడంతో సత్యనారాయణపురం, నిర్వాసిత కాలనీలో ముత్యాలమ్మవారికి సత్యనారాయణపురం, ఆర్‌అండ్‌ఆర్ కాలనీవాసులు బోనాలను సమర్పించేందుకు భారీగా తరలివచ్చారు. నమ్మికొలిచిన వారికి అమ్మలు కొంగుబంగారమైతారని నమ్మకంతోనే తమ కష్టాలను తీరుస్తారని ప్రతి యేటా బోనాలతో సమర్పించారు. బాజా బజంత్రీలతో ఎంతో అట్టహాసంగా తెలంగాణ సాంప్రదాయం ఉట్టిపడేలా అందరూ బోనమెత్తి అమ్మకు నైవేద్యం సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఇల్లెందు వ్యవసాయమార్కెట్ ఛైర్మన్, మున్సిపల్ ఛైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వర్‌రావుభక్తులతో కలసి ఊరెగింపులో పాల్గొన్నారు. అనంతరం జరిగిన పూజా కార్యక్రమాల్లో వారు పాల్గొని పూజలను నిర్వహించారు.

## విద్యారంగ సమస్యలపై ఏఐఎస్ఎఫ్ పోరాటాలు



ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:

విద్యారంగ సమస్యలపై ఏఐఎస్ఎఫ్ అలుపెరగని పోరాటాలను నిర్వహిస్తూ వస్తుందని ఏఐఎస్ఎఫ్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ హరీశ్‌గౌడ్ అన్నారు. ఆదివారం పట్టణంలోని పీఎంహెచ్ బాయ్స్ హాస్టల్ నందు ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర మూడో మహాసభల పోస్టర్లను ఆవిష్కరించారు. దేశ స్వాతంత్ర్యం కోసం తెలంగాణ రాష్ట్రం సాధన కోసం సంఘం క్రియాశీలకంగా పనిచేసిందన్నారు. ఏఐఎస్ఎఫ్‌కు నాయకత్వం వహించిన ఎంతో మంది దేశ ప్రధానులుగా, రాష్ట్రపతిగా గౌరవ పదవులన సైతం చేపట్టారన్నారు. విద్యారంగ సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి నాటి నుంచి నేటి వరకు అలుపెరగని పోరాటాలను నిర్వహిస్తున్న సంఘం ఏఐఎస్ఎఫ్ అని అన్నారు. కొత్తగూడెం వేదికగా సంఘం మూడో రాష్ట్ర సభలను నిర్వహించడం ఎంతో సంతోషకరమని ప్రతి ఒక్కరూ ఈ మహాసభలను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కర్లపూడి సుందర్ పాల్, నవీన్, టిల్లు, రాకేశ్, ప్రశాకర్ పాల్గొన్నారు.

## వీరయ్య మృతికి నాయకుల నివాళులు

ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:



సింగరేణి రిటైర్డ్ ఉద్యోగి కాంగ్రెస్ అభిమాని అనుబత్తుల వీరయ్య మృతికి కాంగ్రెస్ నాయకులు నివాళులు అర్పించారు. శనివారం రాత్రి హఠాణ్మరనానికి గురైన వీరయ్య మృతి పట్ల కాంగ్రెస్ నాయకులు తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. ఐఎన్‌టీయూసీ నాయకుడిగా కాంగ్రెస్ వీరాభిమానిగా పార్టీకి ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా వీరయ్య మృతదేహంపై ఇల్లెందు పట్టణ అధ్యక్షులు దొడ్డ డానియేల్, నియోజకవర్గ నాయకులు డా.రవికుమార్ కాంగ్రెస్ జెండాను కప్పి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు జీవి భద్రం, పట్టణ ప్రధాన కార్యదర్శి జాఫర్, బీసీ నాయకులు శంకర్, ఐఎన్‌టీయూసీ నాయకులు వెంకటనారాయణ, ఎండి.ఇబ్రహీం, తదితరులు పాల్గొన్నారు.

# స్వతంత్ర్య వజ్రోత్సవాలకు సర్వ సిద్ధం

## సమాయత్తమైన అధికార యంత్రాంగం

*అశ్వారావుపేట టౌన్, ఆగస్టు 7 ప్రభాతవార్త:*

75 ఏళ్ళ స్వతంత్ర్య భారత సంబురాలను అత్యంత ఘనంగా జరుపుకునేందుకు జిల్లా యంత్రాంగం సమాయత్తమైంది. దేశ వ్యాప్తంగా జరిగే ఈ సంబరాల్లో నేటి నుండి ఈనెల 22 వరకూ నిర్వహించాల్సిన కార్యక్రమాల కార్యాచరణను అధికారులు శనివారం విడుదల చేశారు. ఇందులో భాగంగానే జిల్లా వ్యాప్తంగా నిర్వహించాల్సిన కార్యక్రమాలపై శనివారం సాయంత్రం ప్రత్యేక టెలీకాన్ఫరెన్స్ ద్వారా అన్నిశాఖల ముఖ్య అధికారులు దిశా నిర్దేశం చేశారు. ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం గౌరవ ముఖ్యమంత్రి చేతుల మీదుగా ఈ కార్యక్రమం నేడు ప్రారంభిస్తుండగా ఈ కార్యక్రమానికి ఇప్పటికే ఎంపిపిలు, జెడ్పీటిసిలు రాష్ట్రరాజధానికి చేరుకున్నారు. 9వ తేదీన అనగా మంగళవారం జాతీయ పతాకాలను మండల కేంద్రాలకు పంపిణీ చేయడం అక్కడ నుండి నేరుగా ప్రతీ పంచాయతీకి, పంచాయతీలోని ప్రతీ నివాసానికి వీటిని చేర్చే విధంగా షెడ్యూల్ ఖరారు చేశారు. వీటితో పాటు జాతీయ పతాక ఆవిష్కరణ నియమ నిబంధనలపై ప్రత్యేక అవగాహన కూడా కల్పించనున్నారు. 10వ తేదీన వనమహోత్సవ కార్యక్రమ నిర్వహణ దానితో పాటు ఫ్రీడమ్ పార్క్‌లను ఏర్పాటు చేయడం ఖరారు చేశారు.




11వ తేదీన ఫ్రీడమ్‌రన్ అన్ని మండల కేంద్రాల్లో సంబంధిత పోలీస్‌శాఖను సమన్వయ పరచుకుంటూ సమాజ సహకార సమన్వయంతో దీని ఏర్పాటుకు కార్యాచరణ రూపొందించారు. 12వ తేదీన రక్షాబంధన్ కార్యక్రమన్ని పురష్కరించుకొని జాతీయ సమైఖ్యత రక్షాబంధన్ కార్యక్రమాన్ని నిర్వహించడం. 13వ తేదీన పాఠశాల విద్యార్థులు, స్కౌట్ గైడ్, ఎన్‌సిసి, ఎన్ఎస్ఎస్ ద్వారా ర్యాలీ నిర్వహించడం, భారీ సమూహకంగా ఏర్పాటై త్రివర్ణ బెలూన్‌లను గాలిలో వదలడం, 14వ తేదీన జానపద కళాకారులచే ప్రదర్శనలు ఏర్పాటు చేయడంతో పాటు స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఎప్పటిలా కాకుండా విభిన్నంగా జరుపుకునేందుకు కార్యాచరణ చేయడం. 16న సామూహిక జాతీయ గీతాలాపన చేయడం, కవి సమ్మేలనం నిర్వహించడం, 17వ తేదీన రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేయడం, 18వ తేదీన ఫ్రీడమ్ కప్ పేరిట ఉద్యోగులకు, స్వచ్ఛంద సేవా సంస్థలకు క్రీడలు నిర్వహించడం, 19న వైద్యశాలలు, అనాధాశ్రమాలు, వృద్ధాశ్రమాలలో స్వీట్లు, పండ్లు పంపిణీ చేయడం, 20వ తేదీన మహిళలు, స్వయం సహాయక సంఘాల ఆధ్వర్యంలో వజ్రోత్సవ వేడుకలను పురష్కరించుకొని రంగోలి నిర్వహణ చేపట్టడంతో పాటు 21వ తేదీన అన్ని స్థాయిలలో ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేసుకోవడం నిర్వహించిన కార్యక్రమాలపై సమీక్ష చేసుకోవడం అనంతరం 22వ తేదీన ఈ ముగింపు వేడుకలు లాల్‌బహదూర్ స్టేడియం హైద్రాబాద్‌లో జరిగే విధంగా కార్యాచరణ రూపొందించి అన్నిశాఖలకు ఇట్టి ప్రణాళికను జారీ చేశారు. ఈ వజ్రోత్సవ వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించేందుకు ప్రతీ ప్రభుత్వ కార్యాలయాన్ని త్రివర్ణకాంతులతో ప్రకాశింప చేసే విధంగా అలంకరించాలని, మండల కూడలి, పంచాయతీ కూడలిల వద్ద ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని సంబంధిత శాఖ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అత్యంత ప్రణాళిక బద్ధంగా అందరి అధికారుల సమన్వయ సహకారాలతో ఈ వేడుకలను విజయవంతం చేసేందుకు గౌరవ కలెక్టర్ అనుదీప్ ప్రత్యేక చొరవ తీసుకొని సన్నాహక కార్యక్రమాలు ప్రారంభించారు. ఎలాంటి అవాంచనీయ సంఘటనలు త్రివర్ణపతాక ఆవిష్కరణ విషయంలో తప్పిదాలు జరగకుండా ఉండేందుకు పోలీస్‌శాఖకు ప్రత్యేక ఆదేశాలు జారీ చేశారు.

# వైభవోపేతంగా సామూహిక కైలాసగిరి నోములు

*దమ్మపేట, ఆగస్టు 7 ప్రభాతవార్త:*

మండల కేంద్రం దమ్మపేటలో గల శ్రీ రుక్మిణి సత్యభామ సమేత శ్రీశ్రీశ్రీ సంతాన వేణుగోపాల స్వామి దేవస్థానం ఆధ్వర్యంలో ఆదివారం సామూహిక కైలాసగిరి నోములు వైభవోపేతంగా జరిగాయి. శ్రావణమాసం పురష్కరించుకొని ఆలయ ప్రాంగణంలో కామవరపు విజయమారుతీశర్మ ఆధ్వర్యంలో శాస్త్రోక్తంగా కైలాసగిరి నోములు నిర్వహించారు. ఈ



కార్యక్రమంలో పలువురు భక్తులు పాల్గొని నోములను భక్తిప్రపక్తులతో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న భక్తులకు అన్నసంతర్పణ కార్యక్రమంను కామవరపు



పురుషోత్తమ శాస్త్రి ఆశీస్సులతో కామవరపు లలితచే నిర్వహించారు. పలువురు నోముల్లో పాల్గొని స్వామివారికి పూజలు చేసి తీర్థప్రసాదాలను స్వీకరించారు.

# పేటలో రెపరెపలాడుతున్న మువ్వన్నెల జెండా

## వజ్రోత్సవ వేడుకలు ముస్తాబౌతున్న కార్యాలయాలు

*అశ్వారావుపేట రూరల్, ప్రభాతవార్త:*

మండల కేంద్రమైన అశ్వారావుపేటలో స్వాతంత్ర్య వజ్రోత్సవ ద్విసప్తాహ కార్యక్రమాలకు పలు కార్యాలయాలు ముస్తాబు కాగా జాతీయ జెండాలు రెపరెప లాడుతున్నాయి. ఈ క్రమంలో ఆదివారం స్థానిక మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపిపి జల్లిపల్లి శ్రీరామమూర్తి మాట్లాడుతూ ద్విసప్తాహ కార్యక్రమానికి ఎంపిడిఓ కార్యాలయం అంగరంగ వైభవంగా ముస్తాబు చేయడం జరుగుతుందని



అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ ఆదేశాల మేరకు ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరావు పిలుపు మేరకు వజ్రోత్సవాలను ఘనంగా నిర్వహించడం జరుగుతుందని ఎంపిపి తెలిపారు. ఈ క్రమంలో ఈనెల 9 నుండి జాతీయ జెండాలను ప్రతీ ఇంటింటికి పంపిణీ చేసే కార్యక్రమం మొదలవుతుందని అన్నారు. వీటిని రాష్ట్ర ప్రభుత్వం ఉచితంగా పంపిణీ చేస్తుందని తెలిపారు. మన ప్రభుత్వం ఉచితంగా ఇస్తుంటే బిజెపి ప్రభుత్వం రూ.25లు పెట్టి జెండాను కొనుక్కోమనడం చాలా దారుణమని అన్నారు. మండల వ్యాప్తంగా ద్విసప్తావ వేడుకలను ఘనంగా నిర్వహించాలని ఆయన కోరారు.

## వజ్రోత్సవ వేడుకలకు సిద్ధం కండి

*అన్నపురెడ్డిపల్లి, ఆగష్టు 07, ప్రభాతవార్త*

భారత దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించి 75 సంవత్సరాలు పూర్తవుతున్న నేపద్యంలో తెలంగాణా ప్రభుత్వం పిలుపు మేరకు 15 రోజుల పాటు వజ్రోత్సవ వేడుకలను నిర్వహించేందుకు మండలంలోని అధికారులు, ప్రజాప్రతినిధులుసిద్ధం కావాలని యం.పి.డి.ఓ రేవతి పిలుపునిచ్చారు. ఆదివారం మండల కేంద్రంలోని రైతువేదిక నందు ఈ 15 రోజులపాటు చేయాల్సిన పనులు, విధివిదానాలపై అధికారులు, ప్రజాప్రతినిధులతో సమీక్షా, సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి ఒక్కరిలో దేశభక్తి భావన, స్వాతంత్ర్య స్పూర్తిని మేల్కొలిపే విధంగా నిర్వహించే ఈ వజ్రోత్సవ వేడుకలలో మండలంలోని పాఠశాలల విద్యార్థులు మొదలుకొని యువతీ, యువకులు, ప్రజలు పాలుపంచుకునేలా చూడాలని, 9 వ తారీఖు నుండి మండలంలోని పంచాయతీల పరిధిలో ఇంటింటికీ జాతీయ జెండాలను పంపిణీచేసి ప్రతి ఇంటిపై మువ్వన్నెల జెండా రెపరెపలాడేలా చూడాలన్నారు. ఈ సమావేశంలో తహశీల్దార్ భద్రకాళి, మండల విద్యాశాఖాధికారి సత్తెనపల్లి సత్యనారాయణ, యం.పి.ఓ షబ్నా, సర్పంచ్‌లు, యం.పి.టి.సిలు, ప ంచాయతీ కార్యదర్శులు, పోలీస్, ఐ.కే.పి, ఐ.సి.డి.యస్, ఆరోగ్యశాఖా సిబ్బంది పాల్గొన్నారు.




## అధికారులు సంసిద్ధంగా ఉండాలి:తహశీల్దార్



*అశ్వారావుపేట టౌన్, ఆగస్టు 7 ప్రభాతవార్త:*

నేటి నుంచి ప్రారంభం కానున్న స్వతంత్ర్య భారత వజ్రోత్సవ వేడుకలను విజయవంతం చేసేందుకు అధికారులంతా సంసిద్ధంగా ఉండాలని తహశీల్దార్ చల్లా ప్రసాద్ ఆదేశించారు. ఆదివారం స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో మండల స్థాయి అధికారులతో ప్రత్యేక సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం విడుదల చేసిన షెడ్యూల్ ప్రకారం ప్రతీ కార్యక్రమాన్ని సమర్ధవంతంగా నిర్వహించాలని, ఇందుకు ప్రజాప్రతినిధులు, స్వచ్ఛంద సేవా సంస్థలు, మహిళా సంఘాలు పూర్తిస్థాయి సహకారం అందించాలని కోరారు. జాతీయ జెండాల పంపిణీ విషయంలో ఐసిడిఎస్, ఇందిరాక్రాంతి పథకం, ఆశా కార్యకర్తలు సమన్వయ సహకారంతో పనిచేయాలని తెలిపారు. వనమహోత్సవ కార్యక్రమాన్ని, సామూహిక జాతీయ గీతాలాపన కార్యక్రమాన్ని, రంగోలి కార్యక్రమాన్ని, ఫ్రీడమ్ రన్‌ను అత్యంత కీలంగా భావించాలన్నారు. దేశభక్తిని పెంపొందించేలా ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ విద్యాధర్‌రావు, ఎఫ్ఆర్ఓ అబ్దుల్‌రెహ్మాన్, ఎఓ నవీన్, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ విజయలక్ష్మి, పోలీస్, ఎక్సైజ్, విద్య, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## దమ్మపేటలో ఫ్రెండ్‌షిప్‌డే వేడుకలు

*దమ్మపేట, ఆగస్టు 7 ప్రభాతవార్త:*



స్నేహమేరా జీవితం. స్నేహమేరా శాశ్వతం. ప్రపంచంలో నిజమైన అదృష్టవంతుడు మంచి స్నేహితుడు ఉండడమే. స్నేహం మనుషుల మధ్యే పురాణాలలో శ్రీ కృష్ణుడు కుచేలుడులతో పాటు అన్నిజీవరాసుల మధ్య ఉంటుంది. కులం, మతం అంతస్థుల తేడా లేకుండా ఏర్పడేదే నిజమైన స్నేహం. అటువంటి స్నేహితుల మధ్య జరుపుకునే స్నేహితుల దినోత్సవాన్ని దమ్మపేట మండలంలో పలువురు ఘనంగా జరుపుకున్నారు. దమ్మపేట వైస్ ఎంపిపి దారా మల్లిఖార్జునరావు పలువురు ఫ్రెండ్‌షిప్ బ్యాండ్‌లను కట్టి స్నేహితుల దినోత్సవ



# ప్రమాదకరంగా మారిన గృహాల సముదాయం

**-ఇనపరాడ్లు తేలిన గృహాలు**

**-భయం గుప్పిట్లో గిరిజన కుటుంబాలు**

కారేపల్లి, ఆగష్టు 7, ప్రభాతవార్త

ఇటీవల కురుస్తున్న బారీ వర్షాల కారణంతో గుట్టకింద గుంపులో పలు గిరిజన కుటుంబాలు భయం గుప్పిట్లో నివసిస్తున్నారు. ప్రతి రోజు భారీ వర్షం కురవటంతోపాటు ఇంటి పై కప్పులు రాలి పడిపోవడం ఇబ్బందికరంగా మారింది. దినదిన గండం నూరేళ్ల ఆయుష్షులాగా గిరిజన కుటుంబాలు బిక్కుబిక్కుమంటూ కూలిపోయే ఇళ్లలో బతుకు జీవనం కొనసాగిస్తున్నారు. గిరిజనుల సంక్షేమం కోసం కోట్లాది రూపాయలు వ్యయం చేస్తున్నామని తెలుపుతున్న అధికారులు ఈ గిరిజన గ్రామాన్ని పట్టించుకోకపోవడం గమనార్హం. వర్షాకాలం వచి ్చందంటే మోకాళ్లలోతు నీళ్లలో ఉండాల్సి న పరిస్థితి, ఒకవైపు పైకప్పు కూలిపోవడానికి సిద్ధంగా ఉండటంతో పాటు ఇనుపరాడ్డు తేలి దర్శనం ఇస్తున్నాయి. రెక్కాడితేగాని డొక్కాడని గిరిజన కుటుంబాలు కూలటానికి సిద్దంగా ఉన్న ఇళ్లల్లోనే నివసిస్తూ ఎపుడు ఏ ప్రమాదం జరుగుతుందో అర్దంకాని విషయం. తాము నివసిస్తున్న ఇంటికైకప్పు పడిపోతుందని తెలిసిన భయం ఒకవైపు, తమ కుటుంబ సభ్యులు రక్షించుకునే క్రమంలో ఆ ఇంటి పరిసరాల్లోనే రేకులు వేసుకుని ఆవాసం ఉంటున్న దుసి ్తతి. దీనికి సంబందించిన వివరాలు ఇలా ఉన్నాయి...సింగరేణి మండలం గుట్టకింద



గుంపు గ్రామంలో 50కి పైగా కుటుంబాలు కూలిపోయే ఇళ్లలోనే నివసిస్తున్న పరిస్తితి, ఆ గిరిజన కుటుంబాలు వర్షాకాలం తడుస్తూ, చలికాలం గజగజ వణుకుతూ తమ జీవనాన్ని కొనసాగిస్తున్న తీరుకు నిదర్శనం. గత 20 ఏళ్ల క్రితం జరిగిన అగ్నిప్రమాదంలో సర్వం కోల్పోయిన ఆదివాసీ గిరిజన కుటుంబాలకు అప్పటి ప్రభుత్వం గిరిజనులు తలదాచుకోవటానికి ఇళ్లు మంజూరు చేసింది. నాణ్యతా ప్రమాణాలు లోపభూయిష్టంగా ఉండటంతో సరైన ప్రణాళికలతో ఇళ్ల నిర్మాణాలు చేపట్టకపోవడం వల్ల నేడు ఆ ఇళ్లు శిధిలావస్తకు చేరుకున్నాయి. ఇంటిపై కప్పు కుంగిపోవడంతో పాటు ఇనపరాడ్లు తేలిపోయిన ఈసం రామకోటమ్మ 'ప్రభాతవార్త'తో మాట్లాడుతూ తమ కుటుంబంలో 7గురు సభ్యులం ఉన్నామని వరా ్షకాలం వస్తే వరద నీటితో పూర్తిగా వరదనీటితో నిండిపోతుందన్నారు. తమ ఇంటిలో వంట గది, పక్క గదులకు కూడా ఇంటి పై కప్పు పడిపోయి ఇనపరాడ్లు వంగిపోయాయన్నారు. ఈ విషయమై పలుమార్లు అధికారులకు విన్నవించుకున్నా పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేసారు. ఇకపోతే ఆదివాసీ కుటుంబానికి చెందిన ఈసం వెంకటలక్ష్మి మాట్లాడుతూ తమ ఇంట్లో పూర్తిగా నివసించలేని దుస్తితి నెలకొనడంతో ఇంటిముందు రేకులు వేసుకుని చుట్టూ తడికలు కట్టి కాలం వెళ్లబుచ్చుతున్నామని పేర్కొన్నారు. అయితే రాష్ట్ర ప్రబుత్వం గుట్టకిందగుంపు గ్రామాన్నిపంచాయతీగా మార్చారు. దీనికి తోడు ఆ గ్రామంలో అంతర రహదారుల పరిసి ్తతి అద్వాన్నంగా ఉంది. గిరిజన కుటుంబాలు పడుతున్న ఇబ్బందులను తెలుసుకున ్న దాత పర్సా పట్టాభిరామారావు, వారికి ఇళ్ల కోసం స్తలం దానం చేయడానికి సిద్దంగా ఉన్నారు. ఉమ ్మడి పంచాయతీలో గత కొన్ని సంవత్స రాలుగా ప్రజాప్రతినిదులు, అధికారులకు వినతిపత్రాలు ఇచ్చినా ఎలాంటి ప్రయోజనం లేదని ప్రస్తుత గ్రామ సర్పంచ్ ఎట్టి రజనీరామారావు తెలిపారు. ఇటీవలే ఎంఎల్ఏ, ఇతర ప్రజాప్రతినిధులకు తమ ఇళ్ల బాధ గురించి విన్నవించుకున్నామన్నారు.ఆ గిరిజనకుటుంబాలు గిరిజన మహిళా సర్పంచ్ హయాంలోనైనా డబుల్ బెడ్రూం ఇళ్లు మంజూరు కాకపోతా యాయని వెయ్యి కళ్లతో ఎదురుచూస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు, స్పందించి ఆ గిరిజన కుటుంబాలకు ఇళ్లు మంజూరు చేసేలా చర్యలు తీసుకుంటారని సర్పంచ్ ఆశాభావం వ్యక్తం చేసారు.

# 13న సంయుక్త కిసాన్ మోర్చా నిరసన

కారేపల్లి, ఆగష్టు 7, ప్రభాతవార్త

కేంద్రంలో నరేంద్రమోడి ప్రభుత్వం ప్రజావ్యతిరేక విధానాలను అనుసరిస్తుందని నిరసన తెలుపుతూ కారేపల్లిలో ఈనెల 13న సంయుక్త కిసాన్‌మోర్చా ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు రైతుసంఘాలు తెలిపాయి. కారేపల్లిలో గల సిపిఎం కార్యాలయంలో ఆదివారం రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో నేతలు మాట్లాడుతూ 2006లో సాదించిన అటవీ హక్కుల చట్టాన్ని 2022 వనసంరక్షణ అటవీ చట్టం పేరుతో సవరించాలని చూస్తుందన్నారు దీంతో పోడు సాగుదారులు నష్టపోయే ప్రమాదం ఉందని చెప్పారు. నల్లచట్టాలకు వ్యతిరేకంగా సంవత్స రం పైగా రైతాంగ ఉద్యమాన్ని కేంద్రం నీరుగారుస్తూ విద్యుత్ సవరణ బిల్లును తీసుకొస్తుందని విమర్శించారు ఈ నెల 13న నిర్వహించే నిరసనలో రైతులు, కార్మికులు, పోడు సాగుదారులు పాల్గొని జయప్రదం చేయాలని



కోరారు ఈ కార్యక్రమంలో సంయుక్తకిసాన్‌మోర్చా నాయకులు కొండబోయిననాగేశ్వరరావు, కె నరేంద్ర, తలారి దేవప్రకాష్, వై ప్రకాష్, తలారి చంద్రప్రకాష్,రావుల నాగయ్య, రాకేష్, భద్రయ్య,రాజు పాల్గొన్నారు.

# మానవత్వంతో సహాయం చేస్తూ సంతృప్తిగా జీవించాలి

**పత్తిపాటి ప్రతీకకకు రూ.22,200లు ఆర్థిక సహాయం అందజేత**

వైరా,ఆగస్ట్07,ప్రభాతవార్త:

జీవితం ఎవరికి శాశ్వతం కాదని, ఎవరి ప్రాణానికి గ్యారెంటీ లేదని, రేపు అనేదాన్ని చేస్తామన్న నమ్మకం లేదని, మానవత్వంతో అవసరమైన వారికి సహాయం చేస్తూ ఉన్నంతకాలం సంతృప్తిగా, సంతోషంగా జీవించడానికి ప్రయత్నం చేయాలని ఐద్వా వైరా పట్టణ కార్యదర్శి గుడిమెట్ల రజిత అన్నారు. ఆదివారం విజయవాడ రెయిన్‌బో చిల్డ్రన్ హాస్పిటల్‌లో లివర్ ఇన్ఫెక్షన్‌కు చికిత్స పొందుతున్న వైరా మున్సిపాలిటీ బ్రాహ్మణపల్లికి చెందిన పత్తిపాటి గోపి, తనూజ దంపతుల కూతురు పత్తిపాటి ప్రతీక(3) ను గుడిమెట్ల రజిత పరామర్శించారు. ప్రతీక ఆరోగ్య పరిస్థితిని డాక్టర్లను అడిగి తెలుసుకున్నారు. మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్లకు విజ్ఞప్తి చేశారు. పాపకు త్వరగానే కోలుకుంటుందని, అధైర్యపడవద్దని తల్లిదండ్రులకు ధైర్యం చెప్పారు. అనంతరం వైరా ఏసిపి ఎంఏ.రెహమాన్‌తో పాటు మరికొందరు ధాతల నుండి సేకరించిన రూ.22,200లను ప్రతీక వైద్యఖర్చుల నిమిత్తం తల్లిదండ్రులకు అందించారు. ఈ సందర్భంగా ప్రతీక తల్లిదండ్రులు పత్తిపాటి గోపి, తనూజ మాట్లాడుతూ వైరా ఏసిపి



ఎంఏ.రెహమాన్, ఐద్వా వైరా పట్టణ కార్యదర్శి గుడిమెట్ల రజిత, సహాయం చేసిన వారందరికీ ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

## పూర్వ విద్యార్థుల అపూర్వ కలయిక

వైరా,ఆగస్ట్07,ప్రభాతవార్త:

వైరాలోని ప్రగతి విద్యాలయంలో 1993-94 సంవత్సరంలో పదో తరగతి చదివిన పూర్వ విద్యార్థులు ఫ్రెండ్‌షిప్ డే సందర్భంగా ఆదివారం వైరాలో గెట్ టు గెదర్‌ను నిర్వహించారు. ఆంధ్రా, తెలం గాణ నుంచే కాకుండా అమెరికా, అబుదాబిలో ఉంటున్న ఫ్రెండ్స్ అందరూ కలుసుకొని సరదాగా వారి గత స్మృతులను స్మరించుకుంటూ ఆనందంగా గడిపారు. ప్రగతి విద్యాలయ పూర్వ విద్యార్థులు ఒకరినొకరు ఆలింగనం చేసుకొని వారి పూర్వ జ్ఞాపకాలను గుర్తు చేసుకొని అం దంగా ఫ్రెండ్‌షిప్ డేను ఘనంగా కొని యాడారు. పరిచయాలతో పాటు కు టుంబ విషయాలను తెలుసుకొని ఆనం దంగా గడిపారు.






## గ్రామాలలో ఆదివారం బోనాల సందడి



కారేపల్లి, ఆగష్టు 7, ప్రభాతవార్త

మండల పరిదిలోని పలు గ్రామాలలో ఆదివారం గ్రామదేవతలకు శ్రావణమాస బోనాలు అత్యంత భక్తిశ్రద్దలతో సమర్పించారు. తొడితలగూడెంలో మహిళలు ముత్యాలమ్మ బోనాల ఊరేగింపుతో తరలివచ్చి నైవేద్యం సమర్పించారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ బానోతు కుమార్, ఎంపిటిసి పెదబోయిన ఉమాశంకర్, మహిళలు పాల్గొన్నారు.

***లింగంబంజరలో..***

శ్రావణమాసం పురస్కరించుకుని లింగంబంజరలో బోనాల వేడుకను ఘనంగా నిర్వహించారు. మహిళలు బోనాలను ఊరేగింపుగా గ్రామదేవతలకు మొక్కులు చెల్లించి బోనాలను సమర్పించారు. కులాలకు అతీతంగా బోనాల వేడుకను అన్ని వర్గాల ప్రజలు ఊరేగింపుగా రావడం ఐక్యతగా చిహ్నంగా చాటుకుంటారు.

## పొంగులేటి ఇంట పెళ్లి సందడికి గడియారాల కానుక



కారేపల్లి, ఆగష్టు 7, ప్రభాతవార్త

మాజీ ఎంపి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కూతురు వివాహం సందర్భంగా పొంగులేటి అబిమానులు మండల పరిదిలోని గుట్టకింద గుంపు, తులస్యాతండా, అప్పాయిగూడెం, బీక్యాతండాలలో పిఎస్ఆర్ యంగ్ యూత్ ఆధ్వర్యంలో ఇంటింటికి తిరిగి ఆహ్వానపత్రికతో పాటు గడియా రాలను అందజేసారు. గుట్టకింద గుంపు పంచాయతీలో సర్పంచ్ ఎట్టి రజినీ రామారావుల ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వహించారు. బీక్యా తండా, తులస్యాతండాలలో సపావట్ నాగుల్ నాయక్, లక్కునాయక, శ్రీను, రమేష లతో పాటు పిఎస్ఆర్ యంగ్‌యూత పంపిణీ చేశారు.

## అంతర రహదారుల్లో సిసి ఏర్పాట్లు చేయాలి

కారేపల్లి, ఆగష్టు 7, ప్రభాతవార్త




మాదారం గిరిజన కాలనీలో అంతర్ రహదారులకు సిసి రోడ్లుఏర్పాటు చేయాలని ప్రజాపంథా) డిమాండ్ చేసింది. ఆవుల అశోక్ ఆధ్వర్యంలో ఆదివారం గిరిజన కాలనీలో పర్యటించారు గృహాలకు వెళ్లే రహదారి మార్గం బురదమయంగా మారటంతో పడుతున్న ఇబ్బందులను నిరసిస్తూ రహదారిపై నాట్లు వేసి తమ నిరసనను తెలిపారు దశాబ్దాల క్రితం తీసిన పాత బావికి రక్షణ గోడ లేక ప్రమాదాలు కలిగే అవకాశం ఉందని డివిజన్ కార్యదర్శి ఆవుల అశోక్ తెలుపుతూ సిసి రోడ్లు ఏర్పాటుచేయాలని కోరారు అదేవిధంగా అంగన్‌వాడీ భవనం చుట్టూ ప్రహారీ లేకపోవడంతో చిన్న పిల్లలకు ఇబ్బందికరంగా మారిందన్నారు ఈ కార్యక్రమంలో కార్యదర్శి ఎన్‌వి రాకేష్, వేములపల్లి వీరన్న, బోగి భద్రయ్య, శ్రీను, వెంకన్న, పల్లా రాజు, ముక్తి నాగేశ్వరరావు, లక్ష్మీనారాయణ పాల్గొన్నారు

# మెగా ఉచిత వైద్యశిబిరాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే సండ్ర

**ఎమ్మెల్యే సండ్ర సహా డాక్టర్లను సన్మానించిన స్కూల్ యాజమాన్యం- నిర్వాహకులను అభినందించిన ఎమ్మెల్యే సండ్ర**





*కల్లూరు, ఆగస్టు 07, ప్రభాతవార్త*

కల్లూరు లిటిల్ ఫ్లవర్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ ఆధ్వర్యంలో ఆదివారం ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆర్‌సిఎం చర్చ్ ఫాదర్ విజయ్‌భాస్కర్, ఓసిడి, స్కూల్ మేనేజర్ ఫాదర్ లూర్దు రాజు ఓసిడి, ఫాదర్ దేవదానం ఓసిడి, ప్రిన్సిపల్ సిస్టర్ సిబిల్, స్కూల్ సిబ్బంది, డాక్టర్లు, మెడికల్ క్యాంప్ సిబ్బంది తదితరులు ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్యని దుశ్శాలువాలతో సత్కరించారు. ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేసిన శాన్వీ స్పెషాలిటి హాస్పటల్ డాక్టర్ వి. శివరామకృష్ణ, డాక్టర్ డి.శశాంకలను అభినందిస్తూ శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సండ్ర మాట్లాడుతూ వైద్య వృత్తి ఎంతో పవిత్రమైందని, మనిషి కోల్పోయిన ఆరోగ్యాన్ని తిరిగి ప్రసాదించే మరో దైవం వైద్యుడు అని అన్నారు. నిరుపేదలైన ప్రజల సౌకర్యార్థం, సేవా దృక్పదంతో పరీక్ష ఫీజు లేకుండా, టెస్ట్‌లు, మందులు సహా అన్ని ఉచితంగా అందిస్తూ అదనపు వైద్య సలహాలు ఇచ్చే విధంగా ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయడం అభినందనీయం అని, స్థానిక ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగంపరచుకోవాలని కోరారు. ఈ కారక్రమంలో ఆర్‌సిఎం చర్చ్ ఫాదర్ విజయ్‌భాస్కర్, ఓసిడి, స్కూల్ మేనేజర్ ఫాదర్ లూర్దు రాజు ఓసిడి, ఫాదర్ దేవదానం ఓసిడి, ప్రిన్సిపల్ సిస్టర్ సిబిల్, స్కూల్ సిబ్బంది, డాక్టర్లు, మెడికల్ క్యాంప్ సిబ్బంది, ఉచిత మందులు పంపిణీ బృంద సభ్యులు నరేష్, గాంధి, ప్రసాద్, సైదా, సీతారాంతో పాటు టీఆర్ఎస్ నాయకులు, రైతు సమన్వయ సమితి ప్రతినిధులు డాక్టర్ లక్కినేని రఘు, పసుమర్తి చందర్‌రావు, ఎఎంసి వైస్ చైర్మన్ కాటంనేని వెంకటేశ్వరరావు, డిసిసిబి డైరెక్టర్ బోబోలు లక్ష్మణరావు, టీఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షుడు పెడకంటి రామకృష్ణ, మండల ప్రధాన కార్యదర్శి కొరకొప్పు ప్రసాద్, ఎఎంసి డైరెక్టర్ కట్టా ఆర్లప్ప, సోషల్ మీడియా ప్రతినిధులు సిహెచ్. కిరణ్, ఇర్ఫాన్, నాయకులు బీరవల్లి పురుషోత్తం, ఎండి. అయూబ్, నాయకులు బొగ్గుల రామిరెడ్డి, అవులూరి నాగిరెడ్డి, చల్లగుళ్ళ వెంకటేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

## చెన్నూరులో దేవాలయ ప్రతిష్ఠా మహోత్సవం



*కల్లూరు, ఆగస్టు 07, ప్రభాతవార్త*

మండల పరిధిలోని చెన్నూరు గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీశ్రీశ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయ ప్రతిష్ఠా మహోత్సవంలో ఆదివారం సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సండ్రకి వేద పండితులు పూర్ణకుంభంతో ఎదురేగి స్వాగతం పలికి, దుశ్శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు పాలెపు రామారావు, స్థానిక ప్రముఖులు, దాతలు, టీఆర్ఎస్ ముఖ్య నాయకులు, భక్తులు, గ్రామస్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయగా భారీ సంఖ్యలో భక్తులు తరలివచ్చి అన్నప్రసాదాన్ని స్వీకరించారు.

## రెండు తెలుగు రాష్ట్రాల స్థాయిలో మరీదు వేణుకు ప్రథమ బహుమతి



*పెనుబల్లి, ఆగస్టు 7, ప్రభాతవార్త*

మండల పరిధిలోని వంగా ముత్యాల బంజర్‌కు చెందిన అధ్యాపకులు వేణు మరీదుకు విజయవాడ శ్రీ కోపూరి శ్రీనివాస్ స్మారక కథల పోటీలో రెండు తెలుగు రాష్ట్రాల స్థాయిలో ప్రథమ బహుమతి లభించింది. వేణు మరీదు వ్రాసిన "ఒక రిప్‌తో సరి" అనే కథకు ఈ బహుమతి లభించింది. ఈ సందర్భంగా విజయవాడలోని ఠాగూర్ స్మారక గ్రంథాలయంలో జరిగిన సాహిత్య పురస్కార సభలో వేణు మరీదును సన్మానించి రూ. 1,500/-ల నగదు బహుమతిని అందజేశారు. ఈ కార్యక్రమంలో రమ్యభారతి పత్రిక ఎడిటల్ చలపాక ప్రకాష్, సాహితీవేత్తలు సోమేపల్లి వెంకట సుబ్బయ్య, గుమ్మా సాంబశివరావు, కాపూరి సత్యవతి, కృష్ణా జిల్లా గ్రంథలయ సంస్థ చైర్మన్ కె. జమల పూర్ణమ్మ, ఇతర విజేతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మరీదు వేణును సహా అధ్యాపకులు, మిత్ర బృందం అభినందించారు.

## నేటి నుంచి వజ్రోత్సవ కార్యక్రమాలు

**ప్రతి ఇంటిపై జాతీయ జెండాలను ఎగురవేయాలి**



*సత్తుపల్లి, ఆగస్టు 7, ప్రభాతవార్త:*

కేసీఆర్ పిలుపు మేరకు నేటి నుంచి 21వ తేదీ వరకు వజ్రోత్సవ కార్యక్రమాలు ఘనంగా నిర్వహించాలని ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య పిలుపునిచ్చారు. మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్ అధ్యక్షతన ఆదివారం అధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. దేశ భక్తి జాతీయ స్ఫూర్తి పెంపొందేలా స్వాతంత్ర్య సమయోధుల త్యాగాలను మరియు వారి చరిత్రను భారత వజ్రోత్సవ దీసత్వహా వేడుకలను ప్రభుత్వ ఆదేశాల మేరకు ఘనంగా నిర్వహించాలని ఆయన అధికారులను, పార్టీ ప్రజా ప్రతినిధులను కోరారు. గ్రామీణ పట్టణ ప్రాంతాలలోని ప్రతి ఇంటిపై జాతీయ జెండాలను ఎగురవేయాలని, ప్రతి ఇంటింకీ జాతీయ జెండాను ఉచితంగా అందజేయాలని ఎమ్మెల్యే సండ్ర అధికారులకు సూచించారు. ఈ నెల 8 నుంచి 21వ తేదీ వరకు వజ్రోత్సవ కార్యక్రమాలను ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రారంభిస్తారని ఈ సందర్భంగా ఎమ్మెల్యే సండ్ర తెలిపారు. 9వ తేదీ నుంచి జిల్లాలో ఆయా శాఖలకు కేటాయించిన కార్యక్రమాలను అధికారుల సమన్వయంతో విజయవంతంగా నిర్వహించాలని సండ్ర కోరారు. ఈ కార్యక్రమంలో కల్లూరు ఆర్డీఓ సీహెచ్. సూర్యనారాయణ, ఏసీపీ ఎన్. వెంకటేష్, టౌన్ , రూరల్ సీఐలు టి. కరుణాకర్, సీహెచ్. అనూక్, మున్సిపల్ కమిషనర్ కె. సుజాత , జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కొత్తూరు ఉమా మహేశ్వరరావు, ఆత్మ కమిటీ చైర్మన్ ఎస్. హరికృష్ణారెడ్డి, జేవీఆర్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ పానెం రామచంద్రరావు, ప్రైవేటు విద్యా సంస్థల ప్రముఖులు పసుపులేటి నాగేశ్వరరావు, కూసంపూడి మధుసుధనర్‌రావు, లింగారెడ్డి, నాయుడు వెంకటేశ్వరరావు, కౌన్సిలర్స్ మట్టా ప్రసాద్, షేక్. చాంద్‌పాషా, వీరపేని రాధిక బాబి, మండల టీఆర్ఎస్ యూత్ అధ్యక్షులు వల్లభనేని పవణ్, టీఆర్ఎస్ పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు ఎస్‌కె. రఫి, అంకం రాజు, అధికారులు, అనధికారులు పాల్గొన్నారు.

## ఘనంగా మున్సిపల్ చైర్మన్ జన్మదిన వేడుకలు

*సత్తుపల్లి, ఆగస్టు 7, ప్రభాతవార్త:*



సత్తుపల్లి మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్ జన్మదిన వేడుకలను ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆదివారం టీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు, అభిమానులు ఘనంగా జరుపుకున్నారు. మున్సిపల్ కౌన్సిలర్స్ గ్రాండ్ మౌలాలీ, షేక్. చాంద్ పాషా, మట్టా ప్రసాద్, వీరపనేని రాధిక బాబి , టీఆర్ఎస్ యూత్ అధ్యక్షులు వల్లభనేని పవణ్,, ప్రముఖ వ్యాపార వేత్త చింతలపాటి సత్యనారాయణల ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి మిఠాయిలు పంచారు.

ఇలాంటి పుట్టిన రోజు వేడుకలను మహేస్ ప్రతి ఏటా ఘనంగా జరుపుకోవాలని ఆకాక్షించారు.

# సత్తుపల్లి వార్త



## ఎంఆర్‌పిఎస్ ఉద్యమ ఫలితమే ఆరోగ్యశ్రీ పథకం



*తల్లాడ, ఆగష్టు 7, ప్రభాతవార్త*

2004 సంవత్సరంలో మంద కృష్ణ మాదిగ నేత్వత్వంలో ఎంఆర్‌పిఎస్ చేసిన ఉద్యమ ఫలితమే ఆరోగ్య శ్రీ పథకం అని ఎంఎస్‌పి మండల ఇంచార్జి కోట బలరాం మాదిగ అన్నారు. ఆగష్టు 7న ఆరోగ్యశ్రీ దినోత్సవాన్ని ఆదివారం మల్లారంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైరా మండలం రెబ్బవరంకు చెందిన ఎస్‌కె నసీమా గుండెజబ్బు సంఘటన, గుండె జబ్బుల పిల్లల పోరాటానికి దారితీసి మంద కృష్ణ మాదిగ పోరాట ఫలింగా ఆరోగ్యశ్రీ సాధించుకోవడం జరిగిందని చెప్పారు. ఈ రోజు ప్రతి ఇంట్లో కులమతాలకు అతీతంగా ఉచిత వైద్యం అందుతుందంటే అది గుండె జబ్బుల పిల్లల పోరాట ఫలితమేనని అన్నారు. ప్రతి సంవత్సరం ఆగష్టు 7న ఆరోగ్యశ్రీ సాధన దినోత్సవం ఘనంగా నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అద్దంకి వెంకటేశ్వర్లు, ఉబ్బనబోయిన కొండ ముదిరాజ్, ఇసనేపల్లి లక్ష్మణ్, గొడ్ల వెంకటరత్నం, కృష్ణార్జున, మేడి భద్రాద్రి, మేడి కాంతయ్య, మేడి పెద్దబ్బాయి, సీతారాములు, రమేష, పుల్లయ్య, బసవయ్య, కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

## స్నేహితుల కుటుంబానికి పూర్వ విద్యార్థుల ఆర్థిక సాయం



*తల్లాడ, ఆగష్టు 7, ప్రభాతవార్త*

తల్లాడ మండల పరిదిలోని మల్లవరంకి చెందిన ఆటో డ్రైవర్ సురేష్ ఇటీవల గుండెపోటుతో మరణించారు. అదేవిదంగా వెంగన్నపేటకు చెందిన ఆదూరి పురుషోత్తం మృతి చెందారు. 1992,1993 సంవత్సరానికి చెందిన పదో తరగతి పూర్వ విద్యార్దులు తమ వంతు సహాయంగా తమ మిత్రుల కుటుంబాలకు స్నేహితుల దినోత్సవం సందర్భంగా ఆదివారం తమ మిత్రులతో కలసి స్నేహితుల కుటుంబానికి 75వే ఆర్దిక సహాయాన్ని , నిత్యావసర వస్తువులను వారి కుటుంబసభ్యులకు అందజేసారు ఈ కార్యక్రమంలో కళ్యాణి మెడికల్ నరసింహారావు, డాక్టర్ సురేష, పి ప్రసాద్, రాయల సురేష్, సిహెచ్ నరసింహారావు, సర్వేశ్వరరావు, ఎం శ్రీను,రెడ్డి, ఉషారాణి, కళ్యాణి తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిష్ఠా మహోత్సవంలో డాక్టర్ మట్టా

*కల్లూరు, ఆగస్టు 07, ప్రభాతవార్త*



కల్లూరు మండలం చెన్నూరు గ్రామంలో ఆదివారం నిర్వహించిన శ్రీశ్రీశ్రీ సీతారాముల విగ్రహ ప్రతిష్ఠా మహోత్సవ కార్యక్ర మంలో ఖమ్మం జిల్లా టీఆర్ఎస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్‌కుమార్ ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కల్లూరు మండల నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.

## రెండోసారీ 'దండి'ని వరించిన సహాయకార్యదర్శి పదవి

ఖమ్మంరూరల్ ఆగస్టు 7 ప్రభాతవార్త



జిల్లా సిపిఐ సహాయ కార్యదర్శిగా దండి సురేష్‌ను రెండోసారి వరించింది. ఖమ్మం జిల్లా సిపిఐ మహాసభలో వైరాలో ఆదివారం ముగిసిన సందర్భంగా జిల్లా నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఈ ఎన్నికలో ఇప్పటి వరకు జిల్లా సహాయకార్యదర్శిగా పనిచేసిన సురేష్‌ను మరోదఫా ఏకగ్రీవంగా సహాయ కార్యదర్శిగా ఎన్నుకోవడం జరిగింది. ఖమ్మంరూరల్ మండలం ఏదులాపురం గ్రామానికి చెందిన దండి సురేష్ పార్టీ అభివృద్ధికి నిరంతరం పాటుపడుతూ అంచెలంచెలుగా ఎదుగుతూ వచ్చారు. పార్టీ జిల్లా నిర్మాణాత్మక కార్యకలాపాల్లో చురుగ్గా పాల్గొంటున్న ఆయన ఆవశ్యకతను దృష్టిలో పెట్టుకొని పార్టీకి మరింత సేవ చేయాలనే లక్ష్యంతో సురేష్‌ను ఈ పదవిలో నియమించారు. తిరిగి రెండోసారి ఎన్నిక కావటం పట్ల మండల పార్టీ నాయకత్వం నాయకులు, కార్యకర్తలు, పార్టీ అనుబంధ సంఘాల బాధ్యులు హర్షం వ్యక్తం చేశారు.

## హోమ్‌గార్డు పై తాగుబోతు యువకుల దాడి

నేలకొండపల్లి, ఆగస్టు 7 ప్రభాతవార్త:

నేలకొండపల్లిలోని ఒక మద్యం దుకాణం వద్ద ఆదివారం కొందరు యువకులు మద్యం మత్తులో హల్‌చల్ చేసారు. తప్పతాగిన ఆయువకులు ఘర్షణ పడుతున్న సమాచారం తెలుసుకుని సంఘటనా స్థలంకు వెళ్ళిన హోమ్‌గార్డు శ్రీను పై సదరు యువకులు దాడి చేసి గాయపర్చారు. ఈ విషయం తెలుసుకున్న స్థానిక ఎస్సై జి.స్రవంతి దాడికి కారణమైన తాగుబోతు యువకులను అదుపులోకి తీసుకుని విచారణ జరపుతున్నారు. స్థానికులు తెలిపిన వివరాలు ఈ విధంగా ఉన్నాయి. గ్రామంలోని ఒక ఫంక్షన్‌కు వచ్చిన దాదాపు పదిహేను మంది యువకులు ఇక్కడి మద్యం దుకాణంలో ఫుల్లుగా మద్యం సేవించేందుకు వచ్చారు. అక్కడ సదరు యువకులు తప్పతాగిన మైకంలో వేరొకరితో ఘర్షణ పడ్డారు. అప్పుడే అటుగా వచ్చిన అధికార టిఆర్ఎస్ ప్రముఖుడు ఈ సంఘటనను సెల్‌ఫోన్‌లో చిత్రీకరిస్తుండగా సదరు యువకులు బెదిరించి సెల్‌ఫోన్‌ను లాక్కుని అందులో చిత్రీకరణ చేసిన వీడియోను బలవంతంగా డిలీట్ చేసారు. దీంతో సదరు ప్రముఖుడు స్థానిక పోలీస్‌స్టేషన్‌కు సమాచారం ఇచ్చారు. దీంతో సంఘటనా స్థలంకు చేరుకున్న హోమ్‌గార్డు శ్రీను పై సదరు యువకులు దాడి చేసారు. ఈ విషయం తెలుసుకున్న ఎస్సై జి.స్రవంతి తన పోలీసు సిబ్బందితో తరలి వచ్చి యువకులను అదుపులోకి తీసుకుని పోలీసు స్టేషన్‌కు తరలించి విచారణ జరుపుతున్నారు.

### దేవాలయ పరిసరాలలో పశువులను కట్టేసి

# అపరిశుభ్రపరుస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలి

### ఊటుకూరు గ్రామస్తులు డిమాండ్

కామేపల్లి, ఆగస్టు 7 ప్రభాతవార్త:





కామేపల్లి మండలం ఊటుకూరు గ్రామంలో రామలింగేశ్వరస్వామి దేవాలయం చుట్టూ పశువులను కట్టేసి అపరిశుభ్రపరుస్తున్న వారిపై తగు చర్యలు తీసుకోవాలని భక్తులు, రైతులు, యువజనులు, గ్రామస్తులు ఆదివారం డిమాండ్ చేశారు. ఆలయ పరిసరాల్లో గేదెలను యద్దేచ్ఛగా కట్టివేయడం వలన నిత్యం కురుస్తున్న వర్షాలతో అపరిశుభ్రంగా ఉండి దుర్గంధంను వెదజల్లుతూ ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. అపరిశుభ్ర వాతావరణం వల్ల అనారోగ్యానికి గురయ్యే అవకాశాలు కూడా లేకపోలేదని వాపోయారు. ఈ విషయమై ఫ్రైడే-డ్రైడే కార్యక్రమాల పర్యవేక్షణకు గ్రామానికి విచ్చేసిన అడిషనల్ కలెక్టర్ స్నేహలత మొగిలి, ఎంపీడీవో షేక్ సిలార్ సాహెబ్, ఎంపీవో జీవిఎస్, సర్పంచ్ కొడెం సులోచన, పంచాయితీ కార్యదర్శి రవి విన్న వించిన ఫలితం లేకపోయిందని వాపోయారు. ఇప్పటికైనా ఈ విషయంను మండల స్థాయి అధికా రులు, ప్రజా ప్రతినిధులు సునిశితంగా పరిశీలించి తక్షణమే దేవాలయ పరిసరాలతో పాటు గ్రామంలోని రహదారులపై పశువులను కట్టివేయకుండా తగిన చర్యలు తీసుకోవాలని, నిబంధనలకు విరుద్దంగా వ్యవహరిస్తూ అధికారు లు ,ప్రజా ప్రతినిధుల ఆదేశాలను బేఖాతరు చేస్తున్న వారిపై కూడా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేని యెడల ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ విషయమై బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కోరుతూ పోలీస్ స్టేషన్‌లో కూడా ఫిర్యాదు చేయనున్నట్లు గ్రామస్తులు తెలిపారు.

## కామేపల్లిలో భక్తి శ్రద్దలతో పీర్ల ఊరేగింపు



కామేపల్లి, ఆగస్టు 7 ప్రభాతవార్త:

మండల కేంద్రమైన కామేపల్లిలో గిరిజనులు భక్తి శ్రద్దలతో మేళతాళాలు, డప్పు వాయిద్యాలతో నృత్యాలు చేస్తూ గ్రామ పురవీధుల్లో పీర్లను ఆదివారం ఊరేగించారు. మొహరం వేడుకలను పురస్కరించుకొని సాంప్రదాయబద్దంగా పీర్లను ఊరేగించారు. ఈ సందర్భంగా పీర్లకు పూజలు నిర్వహించారు. మొక్కులు కూడా చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో అజ్మీరా అఖిల్, భీమా, అజ్మీర కుమార్, భూక్యా హేమ్లానాయక్, హుస్సేన్, కిషన్, రమణ, ఉదయ్, నాగేశ్వరరావు, మధార్, పీక్లా తదితరులు పాల్గొన్నారు.

## వీరబాబు కుటుంబాన్ని పరామర్శించిన మల్లిబాబు

కామేపల్లి, ఆగస్టు 7 ప్రభాతవార్త:

కామేపల్లి మండలం సాతానిగూడెంలో సత్తి వీరబాబు కుటుంబాన్ని ఉమ్మడి ఖమ్మం జిల్లా గొర్రెల పెంపకం దారుల సహకార యూనియన్ అధ్యక్షులు మేకల మల్లిబాబు యాదవ్ పరామర్శించారు. ఇటీవల అనారోగ్యంతో గొర్రెల పెంపకం దారుల సంఘం అధ్యక్షులు సత్తి వీరబాబు తమ్ముడు సత్తి నాగరాజు మృతి చెందారు. ఆదివారం నిర్వహించిన దశదిన కార్యక్రమంలో పాల్గొని బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. నాగరాజు చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లుర్పించారు. చిన్న వయస్సులోనే నాగరాజు మృతి చెందటం బాధకరమన్నారు. ఆయన మృతి తీరని లోటు అని ఆవేదన వ్యక్తం చేశారు. వారి కుటుంబానికి ఎల్లప్పుడూ తన వంతు సహాయ సహకారాలు ఉంటాయని మనోధైర్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో ధారావత్ హరిచంద్రనాయక్, వీరబాబు, సర్పంచ్, మేకల సాయి, గ్రామస్తులు, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

### అనంతరామయ్య కుటుంబాన్ని పరామర్శించిన సిపిఎం నేతలు

నేలకొండపల్లి, ఆగస్టు 7 ప్రభాతవార్త:



ఇటీవల మృతి చెందిన నాచేపల్లి పిఎసిఎస్ మాజీ అధ్యక్షుడు ముత్తినేని అనంతరామయ్య మృతిని పురస్కరించుకుని ఆదివారం నేలకొండపల్లి నందు మృతుడు అనంతరామయ్య కుమా రుడు ముత్తినేని వీరయ్యను సిపిఎం రాష్ట్ర, జిల్లా, మండల నాయకులు పరామర్శించారు. అంతకు ముందు మృతుడు ముత్తినేని అనంతరామయ్య చిత్రపటంకు వారు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర నాయకుడు పోతినేని సుదర్శన్‌రావు, సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, సిపిఎం పాలేరు డివిజన్ ఇంచార్జ్ బండి రమేష్, నేలకొండపల్లి మండల సిపిఎం కార్యదర్శి కేవి రామిరెడ్డి, నాయకులు ఏటుకూరి రామారావు, పగిడికత్తుల నాగేశ్వరరావు పాల్గొన్నారు.



## వధూవరులను ఆశీర్వదించిన వద్దిరాజు

నేలకొండపల్లి, ఆగస్టు 7 ప్రభాతవార్త:

చెరువుమాధారం గ్రామంకు చెందిన జొన్నాబట్ల ప్రసాద్‌శాస్త్రి, సువర్ణలక్ష్మి దంపతుల కుమారుడు వెంకటరాజేష్‌శాస్త్రి, వెంకటసాయిశ్రీసౌమ్యల వివాహంను పురస్కరించుకుని ఆదివారం చెరువుమాధారం గ్రామం నందు ఏర్పాటు చేసిన రిసెప్షన్ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు




## కాంగ్రేస్ పాదయాత్రను జయప్రదం చేయండి



నేలకొండపల్లి, ఆగస్టు 7 ప్రభాతవార్త:

భారతదేశంకు స్వాతంత్ర్యం వచ్చి 75ఏళ్ళు అవుతున్న సందర్భంగా ఏఐసిసి పిలుపు మేరకు కాంగ్రేస్ పార్టీ ఆధ్వర్యంలో ఈ నెల 9వ తేదీన కూసుమంచి శివాలయం నుంచి 15వ తేదీన పెనుబల్లి మండలం వరకు జరుగనున్న పాదయాత్రను విజయవంతం చేయాలని కాంగ్రేస్ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు బొడ్డు బొందయ్య పిలుపు నిచ్చారు. ఆదివారం నేలకొండపల్లి లోని మండల కాంగ్రేస్ పార్టీ కార్యాలయం నందు జరిగిన కాంగ్రేస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో బొడ్డు బొందయ్య మాట్లాడుతూ 75 ఏళ్ళ స్వాతంత్ర్య భారతదేశంలో కాంగ్రేస్ పార్టీ త్యాగాల చరిత్రను మరుగున పరిచే విధంగా కేంద్ర బిజేపి ప్రభుత్వం చేస్తున్న తప్పుడు ప్రచారాలను కాంగ్రేస్ శ్రేణులు తిప్పికొట్టాలని ఆయన చెప్పారు. స్వాతంత్ర్య సంగ్రామ స్ఫూర్తిని ప్రజలలో కల్గించేందుకు ఈ పాదయాత్ర చేపడుతున్నట్లు ఆయన చెప్పారు. ఈ పాదయాత్రలో సిఎల్‌పి లీడర్ మల్లు భట్టివిక్రమార్క, టిపిసిసి ఉపాధ్యక్షుడు సంభాని చంద్రశేఖర్, డిసిసి అధ్యక్షుడు పువ్వాళ్ళ దుర్గాప్రసాదు, జిల్లా కాంగ్రేస్ నాయకుడు రాయల నాగేశ్వరరావు పాల్గొంటారని ఆయన చెప్పారు. ఈ పాదయాత్రలో కాంగ్రేస్, యువజన కాంగ్రేస్, అనుభంద సంఘాల నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రేస్ నాయకులు మామిడి వెంకన్న, దోసపాటి చంద్రశేఖర్, హుస్సేన్, గుడిబోయిన వెంకటేశ్వర్లు, ముక్కాల రామకృష్ణ, జిల్లపల్లి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీ కార్మికుడికి రూ.15,600 వేతనం ఇవ్వాలి



నేలకొండపల్లి, ఆగస్టు 7 ప్రభాతవార్త:

గ్రామ పంచాయతీలలో పని చేసే కార్మికులకు జీవో 60 ప్రకారం రూ.15వేల 6వందలు చొప్పున వేతనం ఇవ్వాలని సిఐటియు జిల్లా నాయకుడు పగిడికత్తుల నాగేశ్వరరావు డిమాండ్ చేసారు. ఆదివారం మండల పంచాయతీ కార్మికుల జనరల్‌బాడీ సమావేశం అధ్యక్షుడు లెక్క రామారావు అధ్యక్షతన జరిగింది. నాగేశ్వరరావు మాట్లాడుతూ పంచాయతీలలో మల్టీపర్పస్ వర్కర్ విధానాన్ని రద్దు చేయాలని, కార్పోబిల్ కలక్టర్ల పోస్టులను భర్తీ చేయాలని, పదకొండవ పిఆర్‌సిని అమలు చేయాలని, 2002 జీవో ప్రకారం జనాభా ప్రాతిపదికన ప్రతి 500 మందికి ఒక కార్మికుడిని నియమించాలని ఆయన చెప్పారు. గ్రామ పంచాయతీలలో డ్రైవర్‌గా ఉన్న వాళ్ళకి డ్రైవింగ్ లైసెన్స్‌లు, ఐడి కార్డులు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేసారు. ఈ కార క్రమంలో గ్రామ పంచాయతీ కార్మికుల సంఘం నాయకులు అనిత, ఆంజనేయులు, వీరయ్య, చంద్రకాంత్, భూక్య వెంకటేశ్వర్లు, నర్సింహరావు పాల్గొన్నారు.

## మంద కృష్ణమాదిగ పోరాట ఫలితమే ఆరోగ్యశ్రీ

నేలకొండపల్లి, ఆగస్టు 7 ప్రభాతవార్త:

ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణమాదిగ పోరాట ఉద్యమ ఫలితంగానే ఆరోగ్యశ్రీ పథకం అమలు జరిగిందని ఎమ్మెస్పీ పాలేరు డివిజన్ కోకన్వీనర్ పగిడికత్తుల ఈదయ్య వెల్లడించారు. ఆదివారం నేలకొండపల్లి నందు ఎమ్మెస్పీ, ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఆరోగ్యశ్రీ సాధన దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి అందరికి పంచారు. ఈ కార్యక్రమంలో పలువురు ఎమ్మెస్పీ, ఎమ్మార్పీఎస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

# నవభారత నిర్మాణం కాంగ్రెస్‌దే

**ఈనెల 9 నుండి 15 వరకు అన్ని జిల్లాల్లో పాదయాత్రలు**

**ఖమ్మంలో పాలేరు నుండి సత్తుపల్లి వరకు యాత్ర**

**రూట్‌మ్యాప్‌ను విడుదల చేసిన సీఎల్పీ నేత భట్టి**



ప్రభాతవార్త ప్రత్యేకప్రతినిధి, ఖమ్మం

నవ భారత నిర్మాణానికి పునాదులు వేసింది కాంగ్రెస్ పార్టీనే అని సీఎల్పీ నేత భట్టి విక్రమార్క అన్నారు. 75వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో అన్ని జిల్లాల్లో పాదయాత్రలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఆదివారం ఖమ్మంలోని క్యాంపు కార్యాలయంలో ఆయన ఈనెల 9వ తేదీ నుండి చేపట్టనున్న పాదయాత్ర రూట్‌మ్యాప్‌ను విడుదల చేశారు. పాలేరు నుంచి సత్తుపల్లి నియోజకవర్గం వరకు 75 కిలోమీటర్లు పాదయాత్ర చేయనున్నట్లు తెలిపారు. నవ భారత నిర్మాణాన్ని కండ్లముందే బిజేపీ ధ్వంసం చేస్తుందని మండిపడ్డారు. బిజేపీ చేస్తున్న అకృత్యాలను దేశానికి స్వాతంత్ర్యం తీసుకొచ్చిన కాంగ్రెస్ చూస్తూ ఊరుకోదన్నారు. దేశ భవిష్యత్తును, ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగాన్ని కాపాడుకునేందుకు కాంగ్రెస్ పార్టీ పాటుపడుతుందన్నారు. కాంగ్రెస్‌తో పాటు ఆనాడు జరిగిన స్వాతంత్ర్య సంగ్రామంలో స్వాతంత్ర్య లక్ష్యాలను ప్రజలకు చేరవేయడంలో ప్రముఖ పాత్ర పోషించిన పత్రికలు నేడు అదే విధంగా ముఖ్యభూమిక పోషించాలని కోరారు. ప్రతి జిల్లాలో నిర్వహించే పాదయాత్రలో ఆనాటి స్వాతంత్ర్య సంగ్రామ ఘట్టాలను చాటి చెప్తూనే నేడు దేశ వినాశనానికి బిజేపీ అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరించి స్వాతంత్ర్య సంగ్రామ స్ఫూర్తిని ప్రజల్లో రగిలిస్తామన్నారు.

**...పాలేరు నుండి పాదయాత్ర...**

75వ స్వాతంత్ర్య ఉత్సవాల సందర్భంగా ఖమ్మం జిల్లాలోని పాలేరు, ఖమ్మం, వైరా, సత్తుపల్లి నియోజకవర్గాల్లో ఈనెల 9 నుండి 15 వరకు పాదయాత్ర నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 9న పాలేరు నుంచి ప్రారంభమయ్యే పాదయాత్రకు తాను హాజరవుతున్నట్లు ప్రకటించారు. 15న సత్తుపల్లి నియోజకవర్గంలో పాదయాత్ర ముగుస్తుందని తెలిపారు. 7 రోజుల పాటు జరిగే పాదయాత్రకు డిసీసీ ఆధ్వర్యంలో విస్తృతంగా ఏర్పాట్లు జరుగుతున్నాయని వివరించారు. పాదయాత్ర సందర్భంగా ఆనాటి స్వాతంత్ర్య సంగ్రామంలో పాల్గొన్నటువంటి స్వాతంత్ర్య సమర యోధులకు సన్మానం చేయనున్నట్లు చెప్పారు. డీసీసీ అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గాప్రసాద్, నాయకులు రాయల నాగేశ్వరరావు, వీరభద్రం పాల్గొన్నారు.

# ప్రశాంతంగా ముగిసిన ఎస్సై ప్రిలిమినరీ పరీక్ష

**- 8152 మందికి గాను 7383 మంది హాజరు**

**- పరీక్షా కేంద్రాలను సందర్శించిన జిల్లా ఎస్పీ**

కొత్తగూడెం క్రైం, ఆగస్టు 7 - ప్రభాతవార్త:



జిల్లాలో ఆదివారం నిర్వహించిన ఎస్సై ప్రిలిమినరీ రాత పరీక్ష ప్రశాంతంగా ముగిసింది. అభ్యర్థులు గంట ముందుగానే పరీక్షా కేంద్రాలకు చేరుకున్నారు. రాత్రి నుంచి వర్షం కురుస్తుండటంతో వర్షంలో సైతం అభ్యర్థులు పరీక్షా కేంద్రాల వద్ద బారులు తీరారు. అన్ని పరీక్షా కేంద్రాల్లో సిబ్బంది అభ్యర్థులను క్షుణ్ణంగా పరిశీలన చేసిన తరువాతనే పరీక్షా కేంద్రంలోకి అనుమతించారు. జిల్లా వ్యాప్తంగా 21 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. మొత్తం 8152 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరుకావాల్సి ఉండగా 7383 మంది అభ్యర్థులు పరీక్ష రాశారు. 769 మంది గైర్హాజరయ్యారు. జిల్లా కేంద్రంలోని పరీక్షా కేంద్రాలను జిల్లా ఎస్పీ వినీత్ తనిఖీ చేశారు. పటిష్టమైన బందోబస్తుతో హైదరాబాద్‌కు సమాధాన పత్రాలను తరలించారు.

### ఆదాయం ఉన్నా

# అభివృద్ధిమమ !

**- గుంతలమయంగా మారిన రోడ్డు**

**- పట్టించుకోని అధికారులు**

మణుగూరు క్రైమ్,ఆగస్టు 07 ప్రభాతవార్త



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండల కేంద్రం మున్సిపాలిటీకి వేళ్లే ప్రధాన రహదారి వర్షం పడితే చాలు అద్వానంగా మారి నడిచేందుకు సైతం వీలు లేకుండా గుంతల మయంగా రోడ్డుపై బురద నీరు నిలవడంతో పట్టణ ప్రజలు, వ్యాపారస్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.



కాంట్రాక్టర్ పైపులైన్ల కోసం రోడ్లను అడ్డంగా తవ్వారని ఎంత మొరపెట్టుకున్న మున్సిపాలిటీ అధికారులు కాంట్రాక్టర్‌కే వత్తాసు పలికడంతో రోడ్డు కుంగి పోయి అద్వానంగా మారిదని స్థానిక ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు. నిత్యం ఆ బురద నీటిలోనే నడిచే ఆశావర్కర్లు,వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారని రోడ్డు లోతైనా గుంతలతో ప్రమాద గంటికలు మోగిస్తున్న కూడా అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గత కొన్ని సంవత్సరాలుగా మున్సిపాలిటీ అధికారులకు ఎన్ని సార్లు విన్నవించుకున్న మెమోరాండం ఇచ్చిన పట్టించుకోవడం లేదని వారు ఆరోపించారు. మున్సిపాలిటీ అధికారులు గుంతలమయంగా మారిన ఆ రహదారికి రాకుండా మరో మార్గంలో మున్సిపల్ కార్యాలయానికి వెళుతున్నారని వారు ఆరోపించారు. మణుగూరు మున్సిపాలిటీకి అభివృద్ధి పథంలో నడుస్తోందని రూ. 50కోట్ల నిధులు మంజూరు అయ్యాయని ప్రజా ప్రతినిధులు, అధికారులు చెపుతున్నారని ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు,అధికారులు స్పందించి వచ్చిన నిధులతో మణుగూరు మున్సిపాలిటీ మటన్ మార్కెట్ ఏరియా రోడ్డుపై దృష్టి సారించి మరమ్మతులు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

# దళిత విద్యార్థికి డాక్టరేట్

**-తెలంగాణ గవర్నర్, సుప్రీంకోర్టు సీజే చేతులమీదుగా డాక్టరేట్ పట్టా అందుకున్న గడ్డం ఆదాం**

**-హర్షం వ్యక్తం చేసిన గ్రామస్తులు, పలువురు స్నేహితులు**

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

దుమ్ముగూడెం మండలంలోని ఏజెన్సీలో నిరుపేద కుటుంబంలో జన్మించిన ఓ దళిత విద్యార్థి ఉస్మానియా యూనివర్సిటీలో తెలంగాణ రాష్ట్ర గవర్నర్ తమిళసైసౌందరరాజన్, సుప్రీంకోర్టు ఛీఫ్ జస్టిస్ డా.ఎన్.వీ.రమణ, ఉస్మానియా విశ్వవిద్యాలయ వైస్‌చాన్స్‌ల ప్రొఫెసర్ డి.రవీందర్ సమక్షంలో పీహెచ్‌డీ డాక్టరేట్ పట్టాను అందుకోవడం ఈ ప్రాంతానికి గర్వకారణంగా నిలిచింది. ఈ నెల 5వ తేదీన ఉస్మానియా యూనివర్సిటీ హైద్రాబాద్‌లో జరిగిన 82వ స్నాతకోత్సవంలో గడ్డం ఆదాం డాక్టరేట్ పట్టాను అందుకున్నాడు. వివరాలు ఇలా ఉన్నాయి .. దుమ్ముగూడెం మండలంలోని ఎం.కాశీనగరం గ్రామానికి చెందిన గడ్డం రామారావు, సమ్మక్కల కుమారుడు గడ్డం ఆదాం



అనే దళిత విద్యార్థి ప్రతిష్టాత్మక ఉస్మానియా విశ్వవిద్యాలయం నుండి డాక్టరేట్ పట్టాను అందుకున్నాడు. ఎం.కాశీనగరం గ్రామంలో నిరుపేద దళిత కుటుంబానికి చెందిన గడ్డం ఆదాం స్వగ్రామం ఎం.కాశీనగరంలో ప్రాథమిక విద్యను అభ్యసించాడు. దుమ్ముగూడెం గ్రామంలో 10వ తరగతి చదువుకొని ఉత్తీర్ణుడై చర్లలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్‌మీడియట్ పాసై డిగ్రీ చదువును భద్రాచలంలో పూర్తి చేశాడు. ఓయూ క్యాంపస్ హైద్రాబాద్‌లో బీఈడీని పూర్తి చేసి వరంగల్ కాకతీయ విశ్వవిద్యాలయంలో ఎం.ఏ పొలిటికల్ సైన్స్‌ను పూర్తి చేసి యూనివర్సిటీ స్థాయిలో రెండవ ర్యాంకును సాధించాడు. వరంగల్ కాకతీయ విశ్వవిద్యాలయంలో ప్రొఫెసర్ కే.రఘురాం పర్యవేక్షణలో ఎంఫిల్ చేసి జాతీయ స్థాయిలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌ల పోస్టుల కొరకు నిర్వహించే పరీక్షల్లో అర్హత సాధించాడు. అనంతరం ఉస్మానియా యూనివర్సిటీలో పిహెచ్‌డీ కోర్సును ప్రొఫెసర్ ఏ.వీ.సతీష్‌చంద్ర పర్యవేక్షణలో తెలంగాణ రాష్ట్రంలోని షెడ్యూల్డ్ కులాల ప్రజాప్రతినిధుల రాజకీయ నాయకత్వపు పర్యవసనాలు, స్థితిగతులు అనే అంశంలో డాక్టరేట్ కోర్సును పూర్తి చేశాడు. పీహెచ్‌డీ పరిశోధనలో భాగంగా జాతీయ అంతర్జాతీయ స్థాయి సెమినార్‌లో పాల్గొని 26 పరిశోధన పత్రాలను సమర్పించి 12 శిక్షణా తరగతుల్లో పాల్గొన్నాడు. జాతీయ అంతర్జాతీయ స్థాయిలో ఇతను సమర్పించిన పరిశోధన పత్రాలు 9 అంశాలను ప్రచురించాయి. దేశవ్యాప్తంగా పరిశోధక విద్యార్థులకు యూనివర్సిటీ స్థాయిలో ఇచ్చే ప్రతిష్టాత్మక రాజీవ్‌గాంధీ నేషనల్ ఫెలోషిప్‌కు ఎంపికయ్యాడు. ఓయూలో విద్యాభ్యాసం చేస్తూనే తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ ఉద్యమ నేపథ్యంలో ఉస్మానియా యూనివర్సిటీ నుండి ఓయూ జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడిగా అనేక పోరాటాలు, ఉద్యమాలు చేసి రాష్ట్ర సాధనలో కీలక భూమి పోషించాడు. నిరుపేద కుటుంబానికి చెందిన గడ్డం ఆదాం అంచెలంచెలుగా విజయాలను సాధించుకుంటూ డాక్టరేట్ పట్టాను ప్రముఖుల చేతి నుండి అందుకోవడం పట్ల తన ఆనందాన్ని ప్రభాతవార్తకు తెలిపాడు. తాను ఈ డాక్టరేట్ పట్టా సాధించుటకు సహకరించిన తల్లిదండ్రులకు, కుటుంబసభ్యులకు, ఆత్మీయ మిత్రులకు, గురువులకు కృతజ్ఞతలు తెలిపాడు. డాక్టరేట్ పట్టాను పొందిన ఆదాంను ఆ గ్రామస్తులతో పాటు దుమ్ముగూడెం మండల ప్రజలు అభినందనలు తెలిపారు.

# నేటి నుండి 22 వరకు స్వతంత్ర భారత వజ్రోత్సవ వేడుకలు

**షెడ్యూల్ విడుదల చేసిన కలెక్టర్**

భద్రాచలం ఆగస్టు 7 ప్రభాతవార్త

75 స్వతంత్ర భారత వజ్రోత్సవ వేడుకలను షెడ్యూల్ ప్రకారం ఆగస్టు 8 నుండి 22తేదీ వరకు వేడుకలు ముగిసేంత వరకు అధికారులు ప్రతిఒక్కరు పాల్గొని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఆదివారం భద్రాచలం గ్రామపంచాయతీ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం భద్రాచలంలో జరగబోయే స్వతంత్ర భారత వజ్రోత్సవ వేడుకలకు సంబంధించి మండల స్థాయి అధికారుల సమన్వ సమీక్షా సమావేశం నిర్వహించారు. సమావేశంలో కలెక్టర్ షెడ్యూల్ ప్రకారం స్వతంత్ర భారత వజ్రోత్సవ వేడుకలు తేదీల వారీగా విడుదల చేసిన విధంగా ఆగస్టు 8న స్వతంత్ర భారత వజ్రోత్సవ ద్విసప్తాహం ప్రారంభోత్సవం, 9న ఇంటింటికి జాతీయ పతాకాల పంపిణీ, 10న వజ్రోత్సవ వన మహోత్సవంలో భాగంగా గ్రామ గ్రామాన మొక్కలు నాటడం, ఫ్రీడం పార్కుల ఏర్పాటు. 11న ఫ్రీడం రన్ నిర్వహణ, ఆగస్టు 12న రాఖీ పండుగ సందర్భంగా వివిధ ప్రత్యేక వజ్రోత్సవ కార్యక్రమాలు, 13న విద్యార్థులు, యువకులు, మహిళలు వివిధ సామాజిక వర్గాల భాగస్వామ్యంతో ర్యాలీలు. 14న సాయంత్రం సాంస్కృతిక సారధి కళాకారులచే ప్రత్యేక సాంస్కృతిక, జానపద కార్యక్రమాలు, బాణాసంచాతో వెలుగులు విరజిమ్మడం జరుపుతారు. ఆగస్టు 15 స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు, ఆగస్టు 16న ఏకకాలంలో ఎక్కడివారక్కడ తెలంగాణ వ్యాప్తంగా సామూహిక జాతీయ గీతాలాపన, సాయంత్రం కవి సమ్మేళనాలు, ముషాయిరాలు నిర్వహిస్తారు. 17న రక్తదాన శిబిరాల నిర్వహణ, 19న ఆసుపత్రులు, వృద్ధాశ్రమాలు, అనాథ శరణాలయాలు, జైళ్లలో ఖైదీలకు పండ్లు పంపిణీ జరుపనున్నారు. ఆగస్టు 20న ముగ్గుల పోటీ, 21న అసెంబ్లీ ప్రత్యేక సమావేశం, ఆగస్టు 22న ఎల్బీ స్టేడియంలో వజ్రోత్సవ ముగింపు వేడుకలు జరుగుతాయని పేర్కొన్నారు.

